ఆదివారం మీ ఇంటి పాఠకులకు
నవచలనచిత్రవారపత్రిక
సినిమా రంజని

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు గురువారం 28-1-88 సంపుటం : 74 సంచిక : 297 పుటలు : 8 వెల : 90 పైసలు

అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్

గవర్నర్‌పై మంత్రులధ్వజం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి వ్యవహరిస్తున్న తీరు పట్ల ఇద్దరు రాష్ట్ర మంత్రులు అభ్యంతరం చెబుతూ, రిపబ్లిక్‌దినోత్సవ సందర్భంగా ఆమె చేసిన ప్రసంగం పట్ల తీవ్ర అసంతృప్తి తెలిపారు.

రాష్ట్రానికి రాజ్యాంగ అధినేత అయిన గవర్నర్ రాజకీయ ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వ ఏజెంటుగా వ్యవహరిస్తున్నారని అటవీ శాఖామంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఆరోపించారు.

తెలుగుదేశం ప్రభుత్వం పట్ల గవర్నర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని పర్యాటక, దేవాదాయ తరగతుల సంక్షేమశాఖల మంత్రి శ్రీ అల్లాడి రాజ్‌కుమార్ ఆరోపించారు.

గవర్నర్‌ను రాష్ట్రపతి తిరిగి వెనక్కు పిలిపించే ప్రతిపాదనను తాను ముఖ్యమంత్రితో చర్చించి, అనంతరం మంత్రివర్గంలో నిర్ణయం తీసుకొంటామని శ్రీ ముద్దుకృష్ణమనాయుడు చెప్పగా, రెడ్‌క్రాస్ పేరిట వసూలుచేసిన నిధులు చేపట్టిన కార్యక్రమాలు, ఆయన ఖర్చు వివరాలపై శ్వేతపత్రం విడుదలచేసి ప్రజలలోని అనుమానాలు రూపుమాపాలని శ్రీ రాజ్‌కుమార్ బుధవారం విజయవాడలో చేస్తేదిగా జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో డిమాండ్ చేశారు.

కేంద్రప్రభుత్వ సహాయం లేకుండా ఏరాష్ట్రం అభివృద్ధి చెందదని గవర్నర్ రిపబ్లిక్‌దినోత్సవ సందర్భంగా చేసిన ప్రసంగంలో చెప్పడం దురదృష్టకరమని శ్రీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. రాష్ట్రానికి రాజ్యాంగ అధినేత అయిన గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రసంగంలో ప్రస్తావించకుండా, కేవలం కేంద్రప్రభుత్వ పథకాలనే చెప్పడం ఏమి న్యాయమని ఆయన అడిగారు.

రెండు రూపాయల కిలో బియ్యం పథకం గూర్చి గతంలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు వెంగళరావు, శివశంకర్ ప్రస్తావించినప్పుడు వివాదం ఏర్పడితే రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చిందని అ అంశాన్ని తిరిగి అమె ప్రస్తావించడంలో అంతరార్థం ఏమిటని ఆయన అడిగారు.

రాష్ట్రానికి కేంద్రం వెయ్యి కోట్ల రూపాయలు ఇచ్చారని ఆమె గొప్పగా చెప్పారని, రాజ్యాంగబద్ధంగా రాష్ట్రానికి రావలసిన వాటా కేంద్రంఇచ్చిందే తప్ప దిద్దంగా ఇవ్వలేదని శ్రీ నాయుడు ఆవేశంగా అన్నారు.

కేంద్రంతో సఖ్యతగా ఉండకపోతే రాష్ట్ర అభివృద్ధి ఏమీ జరగదని ప్రజలను బెదరగొట్టే ధ్వని వచ్చేలా గవర్నర్ ప్రసంగించారనిఆయన అన్నారు.

విశాఖపట్టణంలో కేంద్రం రోజుకు 4 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆమె చెప్పారని ఎక్కడ ఖర్చు చేస్తున్నారని ఆయన అడుగుతూ ఉక్కు, కర్మాగార నిరాశ్రయులు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని కేంద్రం చెప్పి, ఇంత వరకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు.

అసలు గవర్నర్ వ్యవస్థ వద్దని తమ పార్టీ బెజవాడలో తీర్మానం చేశారని ఆయన గుర్తు చేశారు.

ప్రధాన మంత్రి సతీమణి శ్రీమతి సోనియాగాంధి తె. దే. పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్రను ఏదో అన్నారని చెప్పిన రోజు గవర్నర్ ఆరమయంలో అక్కడ లేకపోయినా ఏ విధంగా ఖండించారని శ్రీ నాయుడు ప్రశ్నించారు. గవర్నర్ పక్షపాతైనారితో వ్యవహరిస్తే ఎట్లాగని ఆయన అడిగారు.

రిపబ్లిక్ దినోత్సవంనాడు రాజ్‌భవన్ లోగవర్నర్ ఇచ్చినవిందుకు తెలుగుదేశం కాపన సభ్యులకు అహ్వానాలు రాలేదని మంత్రి శ్రీ రాజ్‌కుమార్ ఆరోపించారు. ఏ పదవీ లేక పోయినా కాంగ్రెస్‌కు చెందిన ఎల్లినాడు,మల్లినాయుడుకు గూడా అహ్వానాలు పంపారని గవర్నర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపిస్తూ అది రాజ్ భవన్ గాదు రాజీవ్ భవన్ అని శ్రీ రాజ్‌కుమార్ వ్యాఖ్యానించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అగ్రికల్చరల్ మేనేజ్‌మెంట్ బోర్డుకు శ్రీ ఎంవంచిని శివాజీతోపాటు కొందరినీ నియమించిన ప్రతిపాదించి పంపగా గవర్నర్ దానిని తిరస్కరించారని ఆయన చెప్పారు.

ఈ రాష్ట్రం ఎంతో ప్రగతిసాధిస్తే ఒక్కమాటకూడా గవర్నర్ తమ ప్రసంగంలో చెప్పకపోవడం అన్యాయమని ఆయన అంటూ గవర్నర్ ఇలా పక్షపాతంగా వ్యవహరిస్తే తమకు న్యాయం జరుగుతుందని అనుకోవడం లేదన్నారు.

రాష్ట్ర వార్షిక ప్రణాళిక రు 500 కోట్లనుండి రు 1200 కోట్లకు పెరిగితే ఆ ప్రగతిని గవర్నర్ ఎందుకు ప్రశంసించలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ఈ రాష్ట్రానికి వెయ్యికోట్ల రూపాయలు ఎక్కడ ఇచ్చిందో చెప్పమని ఆయన గవర్నర్‌ను అడిగారు.

రెడ్‌క్రాస్ సొసైటి పేరుతో వసూలు చేసిన నిధులు, ఖర్చు వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన గవర్నర్‌ను డిమాండ్ చేశారు.

రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం

కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలను కెల్పగొట్టే విధంగా రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి తీరుపట్ల రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుగుదేశం పార్లమెంటు సభ్యులు శ్రీమతి రేణుకా చౌదరి, శ్రీ టి. జయసీరాం తెలిపారు.

గవర్నర్ రాష్ట్రపక్షపాతి రాష్ట్రపతి తగిన చర్య తీసుకోగలరనే విశ్వాసం ఉన్నట్లు బుధవారంనాడు వారు విలేకరులకు చెప్పారు.

రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర సహాయం అవశ్యకమని గవర్నర్ చేసిన ప్రకటన ఎంతో అభ్యంతర కరమైనదని రాష్ట్రాలు లేకపోతే కేంద్రం ఎక్కడిదని ప్రశ్నించారు.

ఇటువంటి ప్రకటన చేయడంద్వారా గవర్నర్ బాధ్యతారహితంగా ప్రవర్తించడమే కాక పదవీ ప్రమాణాన్ని కూడా ఉల్లంఘించారని వారు చెప్పారు. ఇటువంటి ప్రకటనలవల్ల కాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని, కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోతే కేంద్రం ఏం చేయగలదని వారు సవాల్ చేశారు. సహకరించకపోవడం గురించి వివరించాలని అడగగా రైతుల రోకోలనునిర్వహిస్తే, పన్నులు చెల్లించకపోతే కేంద్రం చేసేదేమిటి అని అన్నారు. గవర్నర్ కేంద్రం పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని ఉల్లంఘించే ప్రకటనలు చేయరాదని వారు పేర్కొన్నారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

పెట్రోలు ధర తగ్గింపు అనేది అమలులోకి వస్తే ద్విచక్ర వాహనానికి ప్రతినెలా అయిదు లీటర్లు, త్రిచక్ర వాహనాలకు ప్రతినెలా 15 లీటర్ల పెట్రోలు మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది.

దీనికోసమని రేషన్‌కార్డుమీద రు పెట్రోల్ కార్డును ద్విచక్ర, త్రిచక్ర వాహన యజమానులకు ఇవ్వాలని కూడా ప్రభుత్వం సంకల్పించినట్లు తెలిసింది.

పెట్రోలు ధరలను తగ్గిస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్‌టీరామారావు శనెల 14వ తేదీన ప్రకటనచేసిన తర్వాత అందరిలోను అయోమయ పరిస్థితి నెలకొంది. దీనిని పరిష్కరించి ప్రభుత్వ నిర్ణయాన్ని అమలుచేసే విషయంలో ఎక్స్‌అఫీషియో కార్యదర్శి శ్రీ రాజాజీ ఈ మేరకు పెట్రోల్ డీలర్లతో జరిపిన చర్చలు ఇంకా ఒక కొలిక్కిరాలేదు.

కాగా ఈ సమావేశంలోనే ప్రభుత్వం ద్విచక్ర వాహనాలకు ప్రతినెలా 5 లీటర్లు, త్రిచక్రవాహనాలకు ప్రతి నెల 15 లీటర్లు పేస్తే సరిపోతుందనే సూచన చేయగా డీలర్లు తిరస్కరించారట.

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన సేల్సు టాక్సును తగ్గిస్తే

సబ్సిడీ పెట్రోల్‌కు రేషన్

సమస్య సులువుగా పరిష్కారమవుతుందిగదాఅని డీలర్లు చెప్పినప్పుడు అది కారులు సాధ్యం కాదని చెప్పారట.

అధికారుల-డీలర్ల చర్చల కారణంగా వాహనాల యజమానులు దోలాయమాన స్థితిలో ఊగిసలాడ్తున్నారు.

రెట్టింపు పెంచి రు.1 తగ్గించామన్నారు

ద్విచక్ర వాహనాలకు పెట్రోలు ధర లీటరుకు రూపాయి తగ్గిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి, దానిని అమలు చేయకుండా సబ్సిడీ పాలయిందని, మాజీ మంత్రి, కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ కె. రోశయ్య విమర్శించారు.

దేశంలో పెట్రోలు ఉత్పత్తులపై అమ్మకం పన్ను విధింపులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో వుందని, కావున పెట్రోలు పై అమ్మకంపన్ను తగ్గించి, ప్రభుత్వం ప్రజలకు యిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చవ కోవాలని శ్రీ రోశయ్య బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనాలకు సబ్సిడీ చేసే పెట్రోలు ధర లీటరుకు రూపాయి తగ్గిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పుడు సంతోషించామని అది ఎప్పటి నుండి అమలు చేసేది ముఖ్యమంత్రి ప్రకటించక పోయినా జనవరి 26 నుండి జరుగుతుందని మంత్రి ప్రకటించగా తిరిగి దానిని వాయిదా వేశారని శ్రీ రోశయ్య అన్నారు.

అసలులో చిక్కులవల్ల వాయిదా వేస్తున్నామనడం ప్రభుత్వనడక తీరును తెలుపుతోందనీ ఒక వ్యక్తి అనవసరం పాలైతే ఎవరూ బాధపడరనీ, 6 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వమే నవ్వుల పాలు కావడం విచారం కలిగిస్తోందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కొన్ని పన్నుల రాయితీలు అభినందనీయమని, ప్రవేశ పన్ను ఎత్తివేతకు తగ్గించినా, అవన్నీ వాంఛనీయం కాదని శ్రీ రోశయ్య అన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఏదైనా రాయితీలు యివ్వదలచినప్పుడు, వాటివల్ల కలిగే రాబడి తగ్గుదల, న్యాయ పరమైన అంశాలు, అదనపుయోగ్యం ఎలా చేయాలనే విషయాలు కూలంకషంగా పర్యవలోచించి నిర్ణయాన్ని ప్రకటించాలని, పెట్రోలుధర తగ్గింపు విషయంలో యీపేపీ ఆలోచించకుండా చేశారని ఆయన విమర్శించారు.

పెట్రోలుపై అమ్మకం పన్ను 1987మే1వతేదీన రాష్ట్ర ప్రభుత్వం 12శాతం నుండి 18శాతానికి పెంచిందని, ఇంత పెంపుదల ఎన్న డూ జరగలేదని, తద్వారా పెట్రోలు ధర పెరగడానికి రాష్ట్రప్రభుత్వం దోహదం చేసిందని ఆయన విమర్శించారు.

కేంద్రప్రభుత్వం కూడా పెట్రోలు ధర పెంచడం సమర్థనీయం కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో పెట్రోలుపై వచ్చే 30కోట్లరూపాయల పన్నులో రూ15కోట్లు ప్రభుత్వ వాహనాలపైనేనని, అందువల్ల అమ్మకం పన్ను తగ్గిస్తే, వినియోగదారులకు మేలుకలుగుతుందని శ్రీరోశయ్య అన్నారు.

30న పె.త.లకు రు. 10కోట్ల రుణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న చెనుకబడిన తరగతుల వారికి దాదాపు 10 కోట్లు రుణాలుగా పంపిణీ చేయబోతున్నట్లు చెనుకబడిన తరగతుల సంక్షేమం పర్యాటక శాఖలమంత్రి శ్రీ అల్లాడి రాజ్‌కుమార్ వెల్లడించారు.

తెలుగుదేశం ప్రభుత్వ పంచమ వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 30న చెనుకబడిన తరగతుల సంక్షేమ దినం పాటించబడుతోందని, అరోజున రాష్ట్ర వ్యాప్తంగా 15వేల మందికి ప్రయోజనం చేకూర్చేరీతిలో వృత్తి పనులకై రు. 10కోట్లు రుణంగా పంపిణీ చేస్తామనీ, రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ క్రింద 1కోటి 25 లక్షల రూపాయలు విడుదల చేస్తున్నామని మంత్రి చెప్పారు.

శ్రీ రాజ్‌కుమార్ బుధవారం సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ ఏడాది రు. 6 కోట్ల వ్యయంతో 400 చెనుకబడినతరగతుల హాస్టళ్ళు నిర్మింపబడినవనీ అయన చెప్పారు. ఇప్పటికే 290 హాస్టళ్ళు ప్రారంభింపబడ్డాయనీ, ఈనెల 30న 43 హాస్టళ్ళు వివిధ జిల్లాలలో ప్రారంభింపబడోతున్నాయని అయన తెలిపారు. ప్రతి హాస్టల్‌లో వంద మందికి భోజన, వసతి సౌకర్యాలు ఉంటాయి.

ఈ ఏడాది 555దోభీఘాట్‌లు మంజూరయ్యాయనీ, ఈనెల30న 75 ఘాట్‌లు ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు.

అదేరోజున వరి పేల మందికి ఇళ్ళస్థలాల పట్టాలను పంపిణీ చేస్తారు పట్టాలు పొందిన చెనుకబడిన తరగతుల వారికి హడ్కో సహాయంతో ఒక్కొక్కటి 12వేల వ్యయంతో ఇళ్ళను నిర్మించే పథకం చేపడుతున్నట్లు శ్రీ రాజ్‌కుమార్ చెప్పారు.

హాస్టళ్ళలో అవకతవకలు

చెనుకబడిన తరగతుల హాస్టళ్ళలో అవకతవకలు జరుగుతున్న విషయాన్ని మంత్రి అంగీకరించారు. తాను మంత్రి అయ్యాకవందహాస్టళ్ళను అకస్మికంగా తనిఖీచేశామనీ, అక్రమాలకు పాల్పడిన 30 మంది వార్డెన్లను సస్పెండ్ చేసి, 20 మందిని బదిలీ చేసినట్లు అయన చెప్పారు.

ఇటీవల విశాఖ జిల్లా రీమిలిలోని హాస్టల్‌ను తనిఖీచేసి అక్రమాలు తెలుగుకొన్నామనీ, వివరణ జరిపి తప్పుచేస్తే వార్డెన్‌ను సస్పెండ్ చేయమని జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చామని అయన చెప్పారు.

తాను సభ్యులు, పార్లమెంటు సభ్యులుతమతమ నియోజక వర్గాలలో హాస్టళ్ళను తనిఖీచేసి, వారి రిమార్కులను పి.ఐ.పి పుస్తకంలో వ్రాయవలసిందిగా తాను కోరినట్లు మంత్రి చెప్పారు.

హాస్టళ్ళలో పిల్లలకై ప్రభుత్వం ఇచ్చిన కొత్త పుస్తకాలను వార్డెన్లు బయట అమ్ముకొంటూ పిల్లలకు పాత పుస్తకాలు ఇస్తున్నారనీ, ప్రభుత్వం ఇచ్చిన డబ్బు విద్యార్థులకు సరిగా అందడం లేదని మంత్రి వాపోయారు. ఈ అవకతవకల నిర్మూలనకు ప్రజలు గూడా సహకరించాలని అయన కోరారు.

మరి ఈ అక్రమాల నిరోధానికి ప్రభుత్వ పరంగా ఒకశాఖ, అందులో నిష్ణాతులు ఉన్నారు కదా అని ఒక విలేకరి అనగా, వారంతా సమర్థులు అవుతున్నారని అయన అన్నారు.

గ్రామాలకు వెళ్ళినప్పుడు హాస్టళ్ళను అకస్మికంగా తనిఖీ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను ఆదేశించామని అయన చెప్పారు.

నిరుద్యోగ సమస్యపై యువజన ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27 :

రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై భారతీయ జనతా యువమోర్చ ఈనెల 30న హైదరాబాదులో యువజన ప్రదర్శన నిర్వహిస్తోంది.

మహానగరంపై పెరుగుతున్న అత్యాచారాలు, కుంతత్వం, విద్యార్థుల సమస్యలు మొదలైన 10 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ప్రదర్శనా నంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జి. కిషన్ రెడ్డి తెలిపారు.

గోషామహల్ స్టేడియం సుందరీకరణ మాజీ మంత్రి ఆలేగింపులో 35వేల మంది పాల్గొంటారనీ, ఈ ఊరేగింపు మోజంజాహీమార్కెట్, అబిడ్స్, నాంపల్లి ఓపీఓడాగ్, లిబర్టీల మీదుగా నగరాలయం వద్దకు వెడుతుందనీ అయన చెప్పారు. అక్కడ జరిగే బహిరంగసభలో అఖిల భారత భారతీయ జనతా యువ మోర్చ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రమోద్‌మహాజన్, కార్యదర్శి శ్రీ ప్రకాశ్ జావ్డేకర్, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ఉపన్యసిస్తారు.

యువమోర్చా మండల, అధ్యక్ష, కార్యదర్శులు రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 31న హైదరాబాదులో జరుగుతుందనీ, దీనిని శ్రీ ప్రమోద్ మహాజన్ ప్రారంభిస్తారని శ్రీ కిషన్ రెడ్డి తెల్పారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితి, దేశఆర్థిక పరిస్థితి, సాంఘిక దురాచారాలు మొదలైన అంశాలను ఈ సమావేశంలో చర్చిస్తారు.

రాజీవ్‌తో ఎన్.టి.ఆర్.సమావేశం: 3 ప్రాజెక్టుల అనుమతికై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 27 :

తెలుగుగంగ పథకం లాగా ఎటూ తేలకుండా ఉన్న పథకాల విషయంలో త్వరలో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కేంద్రాన్ని కోరారు.

శ్రీ రామారావు బుధవారం ఇక్కడ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీని కలిసి ఈ విషయంపై దాదాపు 30 నిమిషాలు చర్చలు జరిపారు.

తర్వాత రైల్వే శాఖ మంత్రి శ్రీ మాధవరావు సింధియాతోకూడా శ్రీరామారావు చర్చలు జరిపారు.

ఆంధ్ర తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు సమానంగా న్యాయం చేశారన్నదానికి తెలుగుగంగ, శ్రీశైలం ఎడమకాల్వ పథకం, వంశధార ప్రాజెక్టులకు అనుమతి నివ్వాలని ముఖ్యమంత్రి ప్రధానితో జరిపిన చర్చల్లో కోరినట్లు తెలిసింది.

1988-89కు సంబంధించి రాష్ట్ర వార్షిక ప్రణాళిక విషయంలో అయన గురువారం ప్రణాళికా సంఘం సభ్యులతో చర్చలు జరుపుతారు.

తెలుగుగంగ పథకానికి సంబంధించి వివాదాలపై వివాదాలు చెలరేగి అంతగందరగోళంగా తయారవడంతో, వాటిని తొలగించడానికి, కేంద్రం లోగడ ప్రస్తావించిన అనుమానాలను నివృత్తి చేయడానికి శ్రీ రామారావు ఈ సమావేశంలో యత్నించినట్లుకూడా తెలిసింది.

ఈ పథకానికి అటవీ సంబంధమైన అనుమతి నివ్వాలని కూడా అయన ప్రధానిని కోరినట్లు తెలియవచ్చింది.

ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత శ్రీ రామారావు, శ్రీ రాజీవ్‌గాంధీలు అంతరంగికంగా సమావేశం కావడం ఇదే ప్రథమం.

మాజీ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఇటీవల ప్రధానితో సమావేశమై ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పలు ఆరోపణలతో ఒక మహజరును సమర్పించిన విషయం పాఠకులకు తెలిసిందే.

అలాగే శ్రీమతి సోనియా గాంధీ రాష్ట్ర పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉపేంద్ర లేవనెత్తిన వివాదం కూడా శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీ ఎన్. టి. ఆర్‌ల మధ్య అగాధాన్ని మరింత పెంచిందనడంలో సందేహం లేదు.

ఈనేపథ్యంలో ప్రధాని, ముఖ్యమంత్రి అర్థగంట సేపు సమావేశమై జరిపే చర్చల్లో కేవలం ప్రాజెక్టుల విషయమేకాక, రాజకీయపరమైన అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చి ఉండవచ్చునని రాజధానిలో వదంతులు ఊహాగానాలు చేస్తున్నారు.

రాష్ట్ర వార్షిక ప్రణాళిక పెట్టుబడిని నిర్ధారించడానికి గురువారం న్యూఢిల్లీలో ప్రణాళిక సంఘ సమావేశం జరుగుతోంది.

ఈ సమావేశంలో పాల్గొనడానికి ఆర్థిక శాఖామంత్రి శ్రీ వి. మహేంద్రనాథ్ కూడా ఢిల్లీ వెళ్ళారు.

గత సంవత్సరం రాష్ట్ర వార్షిక ప్రణాళికా పెట్టుబడికి ప్రభుత్వం రు. 1540.28 కోట్లు ప్రతిపాదించగా, ప్రణాళిక సంఘం రు. 1200 కోట్లకు అంగీకారం తెలిపింది. ఈ ఏడాది ప్రణాళికా పెట్టుబడి క్రింద రాష్ట్ర ప్రభుత్వం సుమారు రు. 1570 కోట్లు అడగుదని అనుకొంటున్నారు.

ముఖ్యమంత్రి గురువారం రాత్రికి తిరిగి రాజధానికి వస్తారని అనుకొంటున్నారు.

సిటీ బడ్జెట్ సవరించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

నగరపాలక సంస్థ స్థాయీ సంఘం సమర్పించిన బడ్జెట్ పాత సీసాలో కొత్తసారా పోసిన విధంగా వుందనీ నగరాభివృద్ధికి చేపట్టాల్సిన పనులు స్పష్టంగా అందులో పేర్కొనబడలేదనీ కనుక దానిని పునఃపరిశీలించి, సరైన రీతిలో సవరించి నగరపాలక సంస్థ ప్రవేశపెట్టవలసిందిగా ప్రతిపక్షాలకు చెందిన కార్పొరేటర్లు బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు.

బడ్జెట్ అంచనాలపై జరిగినచర్చలో తెదే పక్ష నాయకుడు శ్రీ గంధం గుడుమూర్తి దూర్లాడుతూ జంటనగరాల్లో రోడ్లు-డ్రైనేజీల నిర్వహణలో కార్పొరేషన్ విఫలమయిందనీ, కనీస సౌకర్యాలు కూడ కల్పించక నిర్లక్ష్యం కనబడుతున్నదనీ విమర్శించారు.

కమిషనర్ అందించిన వివరణ మేరకు నగరంలో 2 లక్షల 48 వేల చదరపుగజాల మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంత మయ్యాయనీ అయినప్పటికీ ఎలాటి చర్యలు తీసికోలేదంటూ నగర పాలక సంస్థ నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవటం శోచనీయమని అయన విమర్శించారు.

ధరల పన్నుల సూచనా సంఘం ఆదేశించిన రీతిలో ఇక్కడ కూడ పన్నులను వర్తింపచేయాలని భారతీయ జనతా పార్టీకి చెందిన శ్రీ జి. సుభాష్‌చందర్‌జీ చెప్పారు.

ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేయటంలో తగిన చర్యలు తీసికోవాలనీ, అక్రమంగా నిర్మాణాలను కొనసాగించిన వారినుంచి రూ అక్రమణలను పాల్పడిన వారినుంచి కాంపౌండింగ్ ఫీజులను వసూలుచేయాలని అయన సూచించారు.

సి.పి.ఎం తరపున శ్రీ కృష్ణేందర్ కూడ చర్చలో పాల్గొన్నారు.

న్యూఢిల్లి, జనవరి 27 :

రవాణారంగంలో ఇంధనం పొదుపుతో ఒక కార్యాచరణ పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. దీనివి దేశంలోని రవాణాసంస్థలు అన్నీ విడివిడిగా తయారుచేస్తాయి.

ఉపరితల రవాణాశాఖ కార్యదర్శి శ్రీ పి.ఎం. అబ్రహాం నాయకత్వంలో జరిగిన ఒక సమావేశంలో యీ నిర్ణయం తీసుకున్నారు.

ప్రశంసలే కాని ప్రమోషన్ లేదు
రాష్ట్ర ప్రభుత్వంపై ఐ.పి.ఎస్.అధికారి ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

అన్ని అర్హతలు ఉన్నప్పటికి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవికి తనకు ప్రమోషన్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని రాష్ట్ర పోలీసు కమ్యూనికేషన్లు డైరెక్టర్ శ్రీ సి. కె. గజానన్ కేంద్రహోంశాఖకు ఫిర్యాదుచేశారు.

1986 డిసెంబర్‌లో సెంట్రల్ జరిగినప్పుడు ప్రత్యేక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రమోషన్ ఇచ్చే విషయంలో తనకు జరిగిన అన్యాయం గురించి కేంద్రహోంశాఖ కార్యదర్శికి పంపిన విజ్ఞాపన పత్రంలో అయన పేర్కొన్నారు.

తాను1961లోబి.ఎస్‌కు ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికై 1961 జూలై ఒకటవ తేదీనుంచి ఎటువంటి బ్రేక్ లేకుండా పనిచేస్తున్నానని అయన అందులోతెలిపారు. 1965డిసెంబర్ 9వ తేదీ పోలీసు సూపరింటెండెంట్‌గాను 1974 నవంబర్ 15వ తేదీన సెలక్షన్‌గ్రేడ్‌సూపరింటెండెంట్‌గాను తనకు ప్రమోషన్ ఇచ్చారని వివరించారు.

1979అక్టోబర్ ఏడవ తేదీన డిప్యూటీ పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ప్రమోషన్ ఇచ్చారని తన మెరిట్‌ను, సీనియార్టీని బట్టి ప్రభుత్వం తనకు ఈ ప్రమోషన్లు ఇచ్చినట్లు అవగతమవుతున్నదని అయన అన్నారు. అందువల్ల తన్నత్రైబీ పదవుల ప్రమోషన్‌కు తాను అర్హుడినని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవికి తన పేరును విస్మరించడానికి వీలారణాలు లేవని తెలుస్తున్నదని అయన పేర్కొన్నారు.

వివిధ పదవులకు ప్రభుత్వం తనను ప్రమోట్ చేయడంలోపాటు తన మొదటి దశ సర్వీసు కూడాపరిశీలనదిగా తండ్రని అయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో భద్రతా డైరెక్టరేట్‌లో, సి.బి.ఐలో ముఖ్యమైన పదవులను అప్పగించారని అయన చెప్పారు.

1969లోరాష్ట్ర కేడర్‌కు తిరిగి వచ్చిన తర్వాత సర్వసైట్ల పదవులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బాధ్యతను అప్పగించారని తన సేవలను ప్రభుత్వం తరపున ప్రస్తుతిస్తూ అ సందర్భంగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఒక డి.ఓ లెటర్ కూడా రాశారని అయన తెలిపారు. అ పదంగా అప్పుడు ప్రశంసలు అందించినప్పటికి తనకర్హతకు తగిన పదవి ఇవ్వలేదని అయన అన్నారు.

1986 డిసెంబర్ వరకు తనకు సహజమైన పద్ధతులోనే ప్రమోషన్లు అందించారని, ఎటువంటి అన్యాయం జరగలేదు. అందువల్ల తన సేవలు ప్రశంసాపాత్రంగా ఉన్నట్లు భావిస్తున్నానని అయన అన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవుల ప్రమోషన్‌కు తన పేరును విస్మరించడం ఆశ్చర్యకరంగా ఉందని, రిటైర్డ్ పాత్రమైన రీతులో ఎనిమిదేళ్లు ప్రమోషన్ అందిన ఇతర అధికారులకు మెరిట్‌ను పరిశీలిస్తే ఎంతో న్యాయంగా లేదని తనకు పూర్తిగా అన్యాయం జరిగిందనే విషయం స్పష్టమవుతుందని అయన పేర్కొన్నారు.

1983.84లో తనకు వ్యతిరేకంగా చేసినట్లుగా చెబుతున్న కొన్ని వ్యాఖ్యలు ఇందుకు కారణం కావచ్చునని తాను భావిస్తున్నానని. అయితే వాటిని పరిశీలిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రచ్చితమైన ఉద్దేశాలను ప్రస్తావిస్తూ అవి చేయలేదని తెలుస్తుందని అన్నారు.

ఈ పాయింట్లపైనే ఈ వ్యాఖ్యానాలను పట్టించుకోకపోవడమో, తొలగించడమో చేయాలని అన్నారు. ఇదివ్యవహారాన్ని నిర్లక్ష్యం చేసిన ఉద్యోగ సంఘటనను కాని పేర్కొనలేదని, పైగా రాష్ట్ర అధికారి మతపరమైన కారణాలకు తాను చేసిన కృషిని ప్రశంసించారని వివరించారు.

వ్యక్తిగతంగా చేసినట్లుగా చెబుతున్న ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే తనను డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ప్రమోట్ చేశారని ప్రమోషన్ తమిటి ఈ వ్యాఖ్యలు అధార

మన ప్రతిపక్షాలకు హడావిడే తప్ప ఐక్యత లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27

"వర్తమాన రాజకీయాల్లో ప్రతిపక్షాల నడుమ ఐక్యత అనేది కలలో కూడ సాధ్యంకాదు. పేరుకుమాత్రమే ప్రతిపక్షాలన్నీ ఉన్నే. పేదికమీదికొచ్చి నియంతృత్వంపై పోరాటం జరుపుతామని చెప్పుకుంటున్నాయి. చివరి ఘడియ వచ్చే సరికి వారిలో వారికే అంతర్గత కలహాలు. అలాటి సమయంలో వాడు నియంతృత్వంపై పోరాటం జరిపేదెన్నడు?" అని ఐందువా ముక్తి మోర్చా నాయకుడు, హర్యానా మాజీ విద్యాశాఖమంత్రి స్వామిఅగ్నివేశ్ వ్యాఖ్యానించాడు.

అగ్నివేశ్ "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పై విధంగా చెప్పాడు. ఏదో ఒక ఉపద్రవం వచ్చి మీద పడినప్పుడు పెద్దెత్తున ర్యాలీలు, బహిరంగసభలు జరిపి తామంతావాళ్ళే పేదిక్షమీదకు వచ్చామని చెప్పుకోవటం ప్రతిపక్షాలకు మామూలే కదా అని ఆయన అన్నాడు.

"అలాగని నేను ప్రతిపక్షాలను విమర్శించటంలేదు. హుందాగా వ్యవహరిస్తూ కలిసి మెలిసి నియంతృత్వం పైపోవటల జరిపి ప్రజలను అదుకొమ్మని మాత్రమే కోరుతున్నా. ఒక్కటి మాత్రం నిజం...సరయిన రీతిలో ప్రతిపక్షాలు తమ పాత్రను నిర్వహిస్తున్నాయా అని ప్రశ్నించుకుంటే జవాబేమివ్వాలో వెంటనే స్ఫురించదు" అని ఆయన చెప్పాడు.

ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించట్లేదనీ, ప్రజలను విస్మరించి అవినీతి పథంలో స్వార్థ పూరిత భావాలతో వ్యవహరిస్తుందని శ్రీ అగ్నివేశ్ అరోపించాడు.

ఇటీవల దేవరాలంలో జరిగిన 'సతి'ని బహిరంగంగా బండించిన పార్టీ ఏదీ లేదనీ ఆ తర్వాత మొక్కుబడిగా ఆ దురాచారాన్ని బండించాయని ఆయన పేర్కొన్నాడు

పూరీ శంకరాచార్య 'సతి'ని సమర్థించటం పట్ల ఆయన ఇంకా ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ వేదాల్లో సతి గురించి ఎక్కడైనా వుందేమో తనతో చర్చ జరపమని సవాల్ చేశాడు. కొందరు సన్యాసులు, బాబాలు ప్రజల మూఢ విశ్వాసాల్ని ఆసరాగా చేసుకొని మోసాలు కొనసాగిస్తున్నారనీ వారి నుంచి తమను తాము రక్షించుకోవాలని ఆయన ప్రజలను కోరాడు.

తాను రాజస్థాన్‌లో పాదయాత్ర చేస్తూ ఈ విషయాలన్నీ ప్రజలకు చెప్పాననీ వారంతా పాలావరకు బాలావరకు కళ్ళు తెరిచారని ఆయన చెబుతూ "మూఢ విశ్వాసాలకు మంగళం పాడేందుకు, ప్రజలను మేల్కొలిపేందుకు తమ తమ మఠాలనుంచి, ఆశ్రమాల నుంచి సన్యాసులు, పాదువులు బైటికి రావాలి. ఈ దేశంలో 5లక్షల పూజ్లున్నాయి. 50లక్షలమంది సన్యాసులున్నారు. జన జాగరణకోసం వారంతా ఉద్యమించాలి" అని పిలుపిచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా మంగళవారం త్యాగరాయగానసభలో ఆంధ్రా బ్యాంకు సాంస్కృతిక సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లోని దృశ్యాలుపైచిత్రంలో బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. నాయక్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ సి. వెంకటేశం బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ బి. శ్రీనివాసరావు ఉన్నారు. పక్క చిత్రంలో శ్రీమతి కె.ఆర్. నాయక్ విజేతలకు బహుమతులు పంచిపెట్టడాన్ని చూడవచ్చు.

చంద్రశేఖరరెడ్డి నియామకం

హైదరాబాద్, జనవరి 27

భారత స్వాతంత్ర్య [illegible] వార్షికోత్సవం జవహర్లాల్ నెహ్రూ శత జయంత్యుత్సవాలు నిర్వహించడానికి ఏర్పాటైన కమిటీలో సభ్యుడుగా శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డిని ప్రభుత్వం నియమించింది.

టైపిస్టుకు ఏడాది జైలు

పాక్టరీల ఇన్స్పెక్టరు కార్యాలయం టైపిస్టు ఎం. గోపాలరావుకు ఫస్ట్ అడిషనల్ జడ్జి దియ్యం మిల్లు యజమాని వద్ద రు.400లంచం తీసుకున్న నేరానికి ఏడాదిశిక్ష జైలుశిక్ష విధించాడు

రంగారెడ్డి జిల్లాలో 21 నుంచి ప్రభుత్వ వార్షికోత్సవాలు

రాష్ట్ర ప్రభుత్వ ఎంచుకు వార్షికోత్సవాలు రంగారెడ్డి జిల్లాలో ఈనెల 21 నుంచి 26 వరకు జరిగాయని కలెక్టరు శ్రీ సుధీర్ ప్రకటించాడు. ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవం పట్టాల పంపిణీ. సామూహిక ఇరిగేషన్ బావుల పంపులు బావుల, దళితుల హాస్టల్ భవనాల ప్రారంభం మొదలయినవి జరిగాయి

ఎం. ఆర్. వో సెలవు: ప్రజల ఇబ్బంది

అళ్ళగడ్డ, జనవరి 27

బుద్రవరం మండల రెవెన్యూ అధికారి గత రెండు నెలలుగా సెలవులో ఉన్నందున మండల ప్రజలు రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడుతున్నారు ఐదు నెలల క్రితంధరఖాస్తుచేసిన వాళ్ళకు కూడా ఇంతవరకు రేషన్ కార్డులు అందలేదని, తక్షణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి పేద ప్రజలను ఆదుకోవాలని వయోజన విద్యా కార్యకర్త శ్రీ గఫూర్‌సాహెబ్ కలెక్టరుకు విజ్ఞప్తి చేశాడు.

పట్టాలకై విజ్ఞప్తి

నందికొట్కూరు, జనవరి 27

నందికొట్కూరు పట్టణ కటిక సంఘం సభ్యులు, తమ ఇండ్ల స్థలాలు మంజూరుచేసి పట్టాలు ఇవ్వాలని నందికొట్కూరు ఎమ్మెల్యేలు శ్రీ యిరిమ్మారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.

ఎన్. శ్రీరామ్

అవినీతి నిరోధకశాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎన్. శ్రీరామ్‌కురాష్ట్రపతి పోలీస్ పతకం లభించింది. 1980లో కూడా ఈయనకు ఇటువంటి ఎవార్డు లభించింది. 1985లో ప్రభుత్వం ప్రకటించిన విశిష్ట సేవా స్వర్ణ పతకాన్ని ఈయన ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి నుంచి అందుకున్నాడు.

ఢిల్లీకి "రాజధాని హోదా" చట్టరీత్యా కుదరదు

న్యూఢిల్లీ, జనవరి 27:

కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీకి దేశ రాజధాని హోదా' కల్పించటానికి చట్టపరంగా అవకాశం లేదని ప్రముఖ న్యాయవేత్త శ్రీ ఎల్. ఎం. సింఘ్వి అంటున్నాడు.

శ్రీ డి. సి. రోవర్ ప్రచురించిన 'ది గవర్నమెంట్ అఫ్ ఫెడరల్ కాపిటల్' పుస్తకంలో ఆయన యీ విషయాన్ని ముందు మాటలో తెలిపాడు. ఢిల్లీ నగరాన్ని లేదా ఢిల్లీ మున్సిపల్ ఎరియాలో వున్న ప్రాంతాన్ని లేక ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతంగా పరిగణింపబడుతున్న మొత్తం ప్రాంతాన్ని "దేశరాజధాని"గా ప్రకటించటం చట్టరీత్యా కష్టమని శ్రీ సింఘ్వి అన్నాడు.

1912 సెప్టెంబర్ 12న వెలువడిన ప్రభుత్వ అసాధారణ గెజెట్ ద్వారా ఢిల్లీ పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ అధికారం నుండి వేరుగా గవర్నర్ జనరల్ ఆధిపత్యం క్రింద్రికి వచ్చిందని, అక్టోబర్ నుండి ఢిల్లీ చీఫ్ కమిషనర్ కింద్రకు వచ్చిందని శ్రీ సింఘ్వి తెలిపాడు. అప్పుడు ఢిల్లీ దేశరాజధానిగానూ, కేంద్ర పాలిత ప్రాంతంగానూ కూడా వుంటే దనీ ఆయన వివరించాడు.

తరువాత న్యూఢిల్లీ నిర్మాణం పదే పదే మారుతూ వచ్చిందని ఆయన అన్నాడు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ తొలిపెద్యోలుచో నిర్మాణాలు నిర్వహించాలని, అయితే న్యూఢిల్లీకి అలా నిర్దిష్ట హద్దులు స్పష్టంగాలేవని ఆయన అన్నాడు.

న్యూఢిల్లీ పరిహద్దులు బచ్చితంగా లేకపోవటం, అస్పష్ట నిర్వచనాలవల్ల న్యూఢిల్లీ నగరపాలకసంస్థకు చట్టబద్ధంగా దక్కుపడిన ప్రాంతంకన్నా ఎక్కువ ప్రాంతం నగరంగా చెలామణి అవుతోందని శ్రీ సింఘ్వి తెలిపాడు.

న్యూఢిల్లీలోని 16.5 చ. మైళ్ల విస్తీర్ణంలో రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, కేంద్ర సచివాలయం, సుప్రీం కోర్టు, దౌత్యకార్యాలయాలు వున్నాయని దీనిని అధికారిక రాజధానిగా పరిగణించవచ్చునని శ్రీ సింఘ్వి సూచించాడు. అయితే మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రుల అంత్యక్రియలు జరిగిన స్థలాలు, స్మారక ప్రదేశాలు, కార్పొరేషన్ పరిధిలోనూ, చారిత్రప్రసిద్ధమైన ఎర్రకోట పాతఢిల్లీలోనూ వున్నాయని ఆయన అన్నాడు.

ఆఫ్ఘన్ పరిష్కారం జియా చేతుల్లో వుంది

మాస్కో, జనవరి 27:

ఆఫ్ఘన్ నేతశ్రీనజీబుల్లాతో చర్చలకు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జియా ఉల్‌హక్ కనుక సిద్ధం కాకపోతే ఆఫ్ఘన్ సమస్యను పరిష్కరించే ఒప్పందాలకు తెరపడుతుందని సోవియట్ వార్తా సంస్థ టాస్ హెచ్చరించింది.

అదివారంనాడు పాకిస్తాన్ నాయకుడు వాషింగ్టన్ పోస్టుకు యిచ్చిన ఇంటర్వ్యూకు ప్రతి స్పందనగా యీ వార్త వెలువడింది.

శ్రీ జియా, ఆఫ్ఘన్ నేత శ్రీ నజీబుల్లాను రష్యా అన కూలుడు అని అనడమేకాక అయనతో ఒప్పందం కుదుర్చుకునే ప్రసక్తే లేదని చెప్పారని పైగా ఆఫ్ఘన్ నాయకుని రష్యాను కూడా విందించారని టాస్ పేర్కొంది.

క్షణక్షణానికి పెరుగుతున్న జాతీయ సమస్యలను పరిష్కరించడానికి,యుద్ధాన్ని నెలుపుచేయడానికి ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రజాస్వామ్య, దేశభక్తి శక్తులతో కలసికట్టుగా పనిచేయడానికి అనుకూలంగావుందని 'టాస్' వివరించింది.

ప్రస్తుతం అక్కడవున్న సోవియట్ సైన్యాలు శాశ్వతంగా అక్కడే వుండవని, వాటి ఉపసంహరణకు అప్పుడే నిర్ణయం తీసుకోవడం జరిగిందని,'టాస్' తెలిపింది.

ప్రస్తుతం కాబూల్‌లో చర్చలు జరుపుతున్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ప్రతినిధి శ్రీ డియాగో కొర్టోవెజ్ ఇస్లామాబాదుకు వెళ్ళినప్పుడు కూడా పాక్ అధ్యక్షుడు కనుక యీ వార్తనే పునరుద్ఘాటిస్తే సంప్రదింపులు నిరిచిపోవడం బాయమని 'టాస్' హెచ్చరించింది.

ప్రకటించిన మినహాయింపుల రద్దుకు టీచర్ల డిమాండ్

హైదరాబాద్, జనవరి 27:

ప్రైవేటు విద్యా సంస్థలకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రకటించిన మినహాయింపులపట్ల రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ (ఎస్.టి.యు.) తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది.

బుధవారంనాడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఎస్.టి.యు అధ్యక్షుడు శ్రీసలామ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వెంకట్రామరెడ్డి పై విషయాన్ని వెల్లడిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు చెప్పారు. భవన నిర్మాణానికి గాను నిధులను వసూలు చేయటానికీ, ఉపాధ్యాయులనియామకం తొలగింపు పట్ల ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకే అధికారాన్ని అప్పగించటంలాటి మినహాయింపులను ముఖ్యమంత్రి ప్రకటించటం విచారకరమనీ, విద్యా విధానానికి ఈ మినహాయింపులు గొడ్డలిపెట్టువంటివని వారు వ్యాఖ్యానించారు. ఈ మినహాయింపులను ఉపసంహరించకపోతే తాము ఆందోళన జరుపగలమని వారు హెచ్చరించారు. అయితే ఆందోళన జరపాలన్న నిర్ణయాన్ని తామింతవరకుతీసుకోలేదని వారు ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఎయిడెడ్ పాఠశాలల అధ్యాపకులకు పి.ఆర్.సి. స్కేళ్ళను వర్తింపచేయాలని సొంత రెవెన్యూ డివిజన్‌నుంచి బదిలీల దత్తత్తులను ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీచేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ప్రస్తుతం ఖాళీగావున్న 10వేల టీచర్ల పోస్టులను భర్తీచేయకపోవటంవల్ల విద్యార్థుల పరిస్థితి దుర్భరంగావుందని శ్రీ సలాంఖాన్, శ్రీ రెడ్డి చెప్పారు.

తండ్రి కలలు పండినవేళ...

బొంబాయి, జనవరి27:

బిడ్డ రవిశంకర్ అంగుళాలు పొడవుగా నీతార తీగెల్ని మీటుతూ ఉంటగా అనంద పరవశంలో ఓలలాడుతున్న శ్రోతలు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఆయన వాద్యాన్ని ఆలకించటమే అందుకు కారణం.

ఇంతలో వారికి మరో మహదానంద కరమైన వార్త వినిపించింది. శ్రీ రవిశంకర్ అది అరచేతిలో తబలా వాయిస్తున్న శ్రీ జాకీర్ హుస్సేన్‌కు 'పద్మశ్రీ' పురస్కారం అందించటం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందనియంతే! వెలాదిమంది శ్రోతలు కరతాళధ్వనులు చేశారు.

స్త్రీ సంగీత సరే! ఆ కార్యక్రమంలోనే వున్న శ్రీ జాకీర్‌హుస్సేన్‌తండ్రి, గురువు శ్రీ అల్లారఖా ఆనందంతో కుమారుడు తండ్రి కలలు ఫలించాయని అయన అన్నారు.

ఇండియన్ మ్యూజిక్ గ్రూప్ వ్యవస్థాపకుడు ఫాదర్‌లాన్స్ పెరీరా మట్లాడుతూ "చిన్న వయస్సులోనే పద్మశ్రీ పొందితే అలా పొందిన తబలా కళాకారులలో తానే ప్రథమునిగా గిన్నీస్ బుక్‌లో స్థానం పొందుతాడని శ్రీ జాకీర్ హుస్సేన్ అనే వాడు, తమ కళాశాలలో పలో కార్యక్రమంలోనే ఒక సారి జాతీయ బహుమతిని పొందాడు" అని అన్నారు.

"పద్మశ్రీ అవార్డు పొందటం నాకెంతో అనందంగా వుంది, మా నాన్నకు 60వపడబడ్డిన యీ అవార్డు నాకు యింత చిన్న వయస్సులోనే రావటం మా యిద్దరికీ అనందదాయకం. అయినా భారతదేశంలో తబలా కళాకారుడికి రావలసిన గుర్తింపు రావటం లేదు లెండి" చిన్న వయస్సులోనే కుమారుడు 'పద్మశ్రీ' బిరుదం పొందాలనే తన తండ్రి కలలు ఫలించాయని అయన అన్నారు.

"పద్మశ్రీ అవార్డు పొందితే నాకు మరింత బాధ్యత పెరిగింది. ఇంతకు ముందు నాకు ఎవరూ అంతగా పట్టించుకోలేదు. ఇప్పుడు నాకు అవార్డు వచ్చాక ఎవరికీ నేనంటే గౌరవం

ఒ.బి.ఎస్.సి.ఎ రాష్ట్ర ప్రాంతీయ బ్రాంచి తరపున 1988 జి.ఎస్ పోహేకర్ అవార్డును రార్-జపాన్ సంబంధాల జాతీయ మండలి అధ్యక్షులు డా.టి. కృష్ణంరాజుకు స్వామీరంగనాథానంద రామకృష్ణమఠంలో అందజేస్తున్న దృశ్యం.

పార్టీ కౌన్సిలర్లపై కాంగ్రెస్ ఛైర్మన్ ఫిర్యాదు

కర్నూలు, జనవరి 27:

కర్నూలు మునిసిపాలిటీలోని కాంగ్రెస్ కౌన్సిలర్లు తెలుగుదేశంపార్టీ కౌన్సిలర్లతో కుమ్మక్కై తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకిచెందిన కర్నూలు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎం. సుధాకర్‌బాబు పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఈ విషయం చర్చించి, కాంగ్రెస్ కౌన్సిలర్లను మందలించాలని ఆయన కోరినట్లు తెలిసింది.

మునిసిపల్ పాలనను లీజుకిచ్చే సందర్భంలో తనతో అభిప్రాయభేదాలు ఏర్పడిన కొందరు కాంగ్రెస్‌నాయకులు తనపై దుష్ప్రచారం సాగించి, కాంగ్రెస్‌పార్టీ ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆయన అంటున్నారు. కాంట్రాక్టుల మంజూరీ విషయంలోకూడా తన అనుయాయులు అనుసరిస్తున్నారే వారికే పనులు ఇవ్వాలని కొందరు కాంగ్రెస్ నాయకులు తనపై వత్తిడి తెస్తున్నారని శ్రీ సుధాకర్‌బాబు ఫిర్యాదుచేశారు.

కౌన్సిలర్ల కోరికలు తీర్చనందున తనపై అసత్య ఆరోపణలుచేస్తున్నారని, తాను అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు ఆరోపిస్తున్నారని ఆయన తెలిపారు. పార్టీవర్గాలలో కీడు బాటలు మొదలైతే జిల్లాలో పార్టీ ప్రతిష్ఠ నాశనమవుతుందని, కనుక పార్టీ కౌన్సిలర్లు తనతో సహకరించాలని ఆయన కోరారు.

కర్నూలుజిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ మసూన్ తదితర కాంగ్రెస్‌పార్టీ వారై ఉండి, తమలో సహకరించడం లేదని కాంగ్రెస్‌పార్టీకి చెందిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీకి ఫిర్యాదుచేసినట్లు తెలిసింది.

పేదప్రజలకు లెవీ సిమెంటు ఇవ్వాలి

కర్నూలు, జనవరి 27:

ఇళ్ళు మరమ్మత్తులకు, లెట్రిన్‌లు తదితర చిన్న చిన్న నిర్మాణాలకు లెవీసిమెంటు ఇవ్వాలని జిల్లాలోని పేద ప్రజలు కోరుతున్నారు. కర్నూలు జిల్లాకువచ్చిన బిపిసిమెంటు మొత్తం 500 టన్నులు ప్రభుత్వశాఖలకే కేటాయించారని, పేద ప్రజలు బ్లాక్ మార్కెట్ ధరకు సిమెంటు కొనవలసి వస్తోందని తెలిపారు. (వి)

ప్రత్యేకోపాధ్యాయులకు కొత్తస్కేళ్ళు వర్తింప జేయండి

కర్నూలు, జనవరి 27:

రాష్ట్రంలో ప్రత్యేకోపాధ్యాయులకు కేవలం రూ. 398 యిస్తున్నారని, అయితే సమితిలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వారిని కొత్త స్కేళ్ళు వర్తింపజేసి రూ. 1050 లను యివ్వాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్‌కర్నూలుజిల్లా అధ్యక్షుడు శ్రీ దేవ నాయుడు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వీరబ్రహ్మం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

ప్రస్తుతం శిక్షణలోవున్న ప్రత్యేకోపాధ్యాయులను శిక్షణ పూర్తికాగానే వారివారి స్థానాలలో నియమించాలని వారు కోరారు. శిక్షణాకాలంలో గూడా ప్రభుత్వం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలకు భంగం కలిగించే 1716 నెంబరు జి.వో.ను ఉపసంహరించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

సంతాపం

కర్నూలు, జనవరి 26:

కర్నూలు పట్టణ యువజనకాంగ్రెస్ సిటీ అధ్యక్షులు శ్రీ టి. రవిప్రకాశ్ అకస్మికమరణంపట్ల యువజనకాంగ్రెస్ పట్టణ కమిటి సంతాపం ప్రకటించింది. పట్టణ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంతాపసభలో జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ బూటయ్య మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ టి. అన్న ఇతర నాయకులు, పట్టణ ప్రజలకు శ్రీ రవిప్రకాశ్ చేసిన ఎనలేని సేవలను కొనియాడారు. మంత్రులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ టి. వి. మోహన్‌రెడ్డి, శ్రీ రవిప్రకాశ్ మృతిపట్ల తమప్రగాఢ సంతాపం ప్రకటించారు.

హామీలీల ప్రదర్శన

కర్నూలు, జనవరి 27:

దినసరి వేతనాలను రు. 11.70 నుండి రు. 16-70కైనాకు పెంచాలన కోరుతూ స్థానిక ఆయిల్ మిల్లుల హమాలీలు సుమారు 200మందికర్నూలు పట్టణంలో ప్రదర్శనలు జరిపారు. అనంతరం కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు.

కైనుమిల్లులలో హమాలీలకు దినసరి వేతనాలు రు.16-70చెల్లిస్తుండగా అధిక లాభాలను ఆర్జిస్తున్న ఆయిల్ మిల్లుల యజమానులు తక్కువ దినసరి వేతనం చెల్లించి హమాలీల శ్రమ శక్తిని దోపిడీ చేస్తున్నారని తమ వినతి పత్రంలో పేర్కొన్నారు.

నందికొట్కూరులో ఎ.ఐ.టి.యు.సి. సమావేశం

నందికొట్కూరు, జనవరి 27:

నందికొట్కూరులో ఎ.ఐ.టి.యు.సి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సభలో సి.పి.ఐ నాయకులు శ్రీ ఎం. రామాంజనేయులు, ఎమ్మెల్యేలు నందికొట్కూరు అర్బన్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ సాయిబాబా లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మన్నులేటి, కార్యదర్శి శ్రీనజీర్‌అహమ్మద్ శ్రీశానయ్య తదితరులు ప్రసంగించారు.

అన్నమాచార్య ట్రస్టుపక్షాన బహుమతి పేటికను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు అందజేస్తున్న ట్రస్టు కోశాధికారి శ్రీ టి. శ్రీనివాసరావు (ఆంధ్రా బాంకు జి. ఎం.) శ్రీమతి సీతాపట్టరాజు, శ్రీ టి. ఎన్. రెడ్డి, శ్రీ టి. ఎ. వి. కాండిల్య, శ్రీ ఆర్. ప్రభాకరరావు, డా. ముదిగొండ శివప్రసాద్ శ్రీ పద్దాల రమణరావు చిత్రంలో ఉన్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ – వెంకటేశ్ 70
ప్రళయాంతక్, శ్యామ్, వెంకటాద్రి, శోభన, మేనక, ద్వారకాబాయి, సత్యం, సురేష్, శ్రీరమణ, నవరంగ్, గీత(రామచంద్రాపురం)
మంచిదొంగ – దేవి 70, మంజు, కలియుగకర్ణుడు, శ్రీనివాస, అంజలి, శ్రీదేవి, కోణార్క.
రక్త తిలకం – సంధ్య 35, రాజేశ్వర్, కృష్ణచిత్రమందిర్
మాయదారిమల్లిగాడు – మీరాలక్స్, సంసారం – సుదర్శన్35, మనోహర్
ప్రజాస్వామ్యం – ఓడియన్
జేబుదొంగ. సుదర్శన్70
మహర్షి – శ్రీనివాస, (రామచంద్రాపురం)
నాయకుడు – రాధిక
అహనా పెళ్ళంట – శాంతి, నర్తకి
భానుమతిగారిమొగుడు – తారకరామ
శ్రీమతి ఒక బహుమతి – సుభాష్
అహుతి – దీపక్, రామ్‌థియేటర్
రాకి – జ్యోతి (రామచంద్రాపురం)
తొట్టిలిపుల – సంగం
స్వయంవరం – శీష్‌మహల్
డాన్స్‌రాజాడాన్స్ – సంధ్య70, మీరా
సంపూర్ణరామాయణం – సాధియేటర్
కిరాయిదాదా – స్వామి
రాజనుడు – [illegible] చిత్రమందిర్
దేవత – రాజధాని

హిందీ

పర్దోవాలీబాత్ – సంతోష్, పరమేశ్వరి, అనంత, సమా.
సూరజ్, గోకుల్, రాజాడీలక్స్, మిలన్,
దరియాదిల్ – రాయల్, నటరాజ్,
జ్వార్‌భాటా – జమ్నాల్
రామ్‌బలరామ్ – రీగల్
గౌహరీచాల్ – పద్మావతి
సంగం – విమల్
మధుమతి – వెంకటరమణ
ఇన్సాఫ్ కి పూకార్ – మహేశ్వరి70, హమ్ కి సీ సే కమ్‌నహీ – తిరుమల
ఉత్తర్‌దక్షిణ్ – అరాధన
డాన్స్ డాన్స్ – ప్రతాప్
కహోసికిస్మత్‌కి – కమల్
నగీనా – సుధా70
బ్లాక్‌మెయిల్ – అశ్వ
హమ్మత్ అపర్ మెహనత్ – బాలకృష్ణ
పాతాళభైరవి – పల్లవిడీలక్స్
దేశ్‌ప్రేమీ – రామకృష్ణ35
గృహస్థి – లత
హీరో – అమరావతి
దర్మాత్మ – అశోక్
అరాధన – పాలెస్
మర్ మేరామ్‌గలీమేక్యామ్ – పద్మ సంగీతవిచర్‌ఫాలెస్ (రామచంద్రాపురం)

ఇంగ్లీషు

గోల్డెన్‌క్విన్స్‌కమాండో – షాలిమార్
అమిన్‌దిరైజ్‌అండ్‌ఫాల్ – కుమార్70
దిలోస్టిలేడీ – కిపోర్, గుంగ్ షెల్లర్ హోమ్స్.సూర్య35, కోర్ట్ ఆఫ్ సైలెన్స్ – సూర్య 70 అసంద్
రివెంజ్ ఆఫ్‌రెడ్స్ – సంగీత70
టాకర్స్ – రామకృష్ణ70
కెర్నెల్‌ఎక్స్‌పోజర్ – స్కైలైన్ లాండ్రీ
డిబ్లైడ్ – స్టెర్లింగ్
వైర్‌డాక్ – రామచంద్ర
యుకెన్‌దు ఎలాట్ రవి 7ఉమన్ – డ్రీంలాండ్

ఉదయం ఆటలు

తెలుగు

వస్తాడ్ – మీరా
కలేతమ్ముడు – గోకుల్
ఇన్‌స్పెక్టర్‌ప్రతాప్-సుదామ, మంజు.
కుమార్ 70 (10.30,1.30)
మంచిదొంగ – రామకృష్ణ70, మనోహర్
కలియుగకర్ణుడు – దేవి 70, రామచంద్ర,
రక్తతిలకం – శాంతి
సంసారం – శ్రీనివాస 35, శ్యామ్
పుష్పకవిమానము – సప్న, విమల్
అహనా పెళ్ళంట – సంధ్య 35, అమరావతి
మహర్షి – మహేశ్వరి70 ప్రళాంత్
మాయింటి రామాయణం – సుదర్శన్ 35, రాజేశ్వర్.
శ్రీమతి ఒక బహుమతి – తారకరామ, సత్యం
అహుతి – అంజలి, శీష్‌మహల్, సంధ్య70
జైలుపక్షి – దీపక్
రాకి – సుదర్శన్70 నటరాజ్
అరనిమంటలు – సంగం
ప్రళయ రుద్రుడు – ఓడియన్, కబకటాలరుద్రయ్య – వెంకటేశ్
రావణబ్రహ్మ – మీరాడీలక్స్
నా పిలుపే ప్రభంజనం – కళాధర్

హిందీ

డాన్స్ డాన్స్ – వెంకటరమణ
నగీనా – రామకృష్ణ35
హమ్మత్ అపర్, మెహనత్–రాయల్
టార్జాన్ – పరమేశ్వరి
పర్వానా – సూర్య70 (11 30)
ఫర్‌మే రామ్‌గలీమే శ్యామ్ – అసంద్
దరియాదిల్ – మిలన్
నిర్‌సిలా – సంతోష్
నసీబీ జవానీ – శోభన
పత్తర్ – పద్మావతి
సాగర్ – అనంత
మేరే మెహబూబ్ – రాజాడీలక్స్
దాదర్ – శ్రీరమణ

ఇంగ్లీషు

ఇట్‌తాడ్ హోట్ ఇన్ పారడైజ్– కమల్
అమిన్ ది రైజ్ అండ్‌ఫాల్ – సంగీత70 (12.00.200)
రైడర్స్ ఆఫ్ ది లాస్ట్ ఆర్క్ – సూర్య 70 (2.00)
సంగీత 70 (10-00)
టాకర్స్ – లాండ్రా (11-00 12-30)
దిబల్లాడ్‌ఆఫ్ సరయమ్– స్కైలైన్

కన్నడం

డాన్స్ రాజా డాన్స్ – సూర్య 35

మలయాళం

అనియర – స్టెర్లింగ్

రిపబ్లిక్ వినోత్సవ సందర్భంగా సికింద్రాబాద్ ఆర్.ఆర్.సి. గ్రౌండులో రైల్వే రక్షణ పోలీసు వందన స్వీకారం చేస్తున్న ద. మ. రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పీరజ్‌ప్రకాశ్.

కరువు నిదులపై బెజరీకంట్రోల్ సడలింపు

హైదరాబాద్, జనవరి 27:

కరువు పనుల నిమిత్తం స్వయం ఉపాధి కల్పించే పాటికి లోగడ మంజూరు చేసిన నిధులను బెజరీ కంట్రోల్ నుండి ప్రభుత్వం మినహాయించి, వచ్చే మార్చిలోగా కరువు పనుల నిమిత్తం నిధులను పూర్తిగా ఎట్టి చెయ్యవలసిందిగా కోరింది.

టి.వి.లో సీత అగ్ని ప్రవేశం

టి.వి.లో వస్తున్న రామాయణం సీరియల్‌లో సీత అగ్ని ప్రవేశం చూపెట్టరాదని శ్రీ రామానందసాగర్‌పై ఒత్తిడి తెస్తున్న శక్తులను నగర రాజ్యాంగ పరిషత్ కార్యదర్శి శ్రీ పండిట్ రాధారాం శాస్త్రి దుయ్యబట్టారు. ఇటువంటి శక్తులు తమ ధోరణి మార్చుకోకపోతే మరో భారతం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

రిటయిరయిన 6 రోజుల్లోనే బకాయిలు చెల్లింపు

ద. మ. రైల్వే ప్రధాన కార్యాలయంనుండి 87 డిసెంబరు 31 నరిటయిరయిన ఇద్దరు గెజిటెడ్ ఆఫీసర్లు, 15 మంది ఇతర సిబ్బందికి బకాయిలు చేరుకుంటా రావలసిన మొత్తాన్ని నెలలో 6న నిర్వహించబడిన సమావేశంలో చెల్లించారు దీని మొత్తం రు. 21 లక్షలు. ఈనెల 4న జరిగిన సమావేశంలో పల్లవి సంపాదకుడు శ్రీ కె. చెన్నారెడ్డి ద. మ. రైల్వే పక్షాన 87 డిసెంబరు 31న రిటయిరయిన వారికి రు 10.08 లక్షలు చెక్కుల మూలంగా పంపిణీ చేశారు.

జిల్లా ప్రయాణికుల నుండి ఆర్.టి.సి వసూళ్లు

ఆర్.టి.సి బస్సులలో టికెట్లు లేకుండా ప్రయాణం చేసిన వారి నుండి గత నవంబరులో రు 1.51 లక్షలు జరిమానాగా వేసరించారు.

నిజామాబాద్, వరంగల్లు, హైదరాబాద్ నగరాలలో సంచారశకట న్యాయస్థానాలు ఇతర అక్రమాలు చేసిన వారికి జాలాన్నా విధించారు.

టికెట్లు కొని ప్రయాణం చెయ్యమని, పూటబోర్డులపై ప్రయాణం చెయ్యవద్దని ఆర్. టి. సి. విజ్ఞప్తి చేసింది.

వ్యాసరచన పోటీలు

హైస్కూలు విద్యార్థులకు వ్యాసరచనపోటీలు, జూనియర్ కళాశాల విద్యార్థులకు వక్తృత్వపోటీలు యీనెల 27, 28, తేదీలలో నాంపల్లి బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతాయి.

టీచర్లకు టెస్ట్

కేంద్రం 3కిచెందిన టీచర్లకు వృత్తిని పెంపొందించడానికి సంబంధించిన టెస్ట్ యీనెల 31 ఫిబ్రవరి21న జరుగుతుందని స్టేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ సలాంఖాన్ కార్యదర్శి శ్రీ వెంకట్రామరెడ్డి ప్రకటించారు.

రాష్ట్రంలో సజ్జ పంట

గత సెప్టెంబరు వరకు రాష్ట్రంలో 311 వేల హెక్టార్లలో సజ్జపంట పండించారు. నిడుదపంట 317 వేల హెక్టార్లకు కనుక రెండుశాతం తగ్గింది.

ప్రత్తి పంట

గత సెప్టెంబరు అరుకు 488వేల హెక్టార్లలో ప్రత్తిపండించారు. నిడుదయితే 370 వేల హెక్టార్లు, కనుక 32 శాతం పెరిగింది.



ప్రభుత్వాదరణలేని ఏటికొప్పాక బొమ్మల పరిశ్రమ

విశాఖజిల్లా యలమంచిలి తాలుకా ఏటికొప్పాక గ్రామంలోని బొమ్మల పరిశ్రమ ఛత్తీస్‌గఢ్‌లోనే ప్రసిద్ధి చెందిన కుటీర పరిశ్రమ. ఇక్కడ తయారవుతున్న బొమ్మలు, వస్తువులు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. ఈ బొమ్మల పరిశ్రమ మీదనే వందకుటుంబాలవారు ఆధారపడి జీవిస్తున్నారు. వెయ్యేండ్ల సంవత్సరాల క్రితమే ఈ పరిశ్రమ యిక్కడ ప్రారంభమైనట్లు తెలుస్తుంది.

ఈ కళాకారులు వ్యాపారులు చేతిలో చిక్కుకుపోయున్నారు. వారికి సరైన గడువుపాయాలు లేకపోవడమే కాకుండా ఋణాలు వారికి అందడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఈ కుటీర పరిశ్రమ ప్రభుత్వ ఆదరణకు నోచుకోకపోవటం అన్యాయకరం.

పీఠం బొమ్మలు, ఆట వస్తువులు, శ్రీపుడుపులు బాగుకొనే సామగ్రి గృహాలంకరణ వస్తువులు వంటి అనేక వస్తువులు తయారయి ఈ కుటీర పరిశ్రమకు ఉత్పత్తి అవుతుంది. వీటిని వెల్లపాల అంకుడు కర్రలో తయారుచేస్తారు. ఈ కర్ర నదీపరివాహాన్ని చూడుగల, తేడిచేట, అడ్డాపరం నుంచి దిగుమతి అవుతుంది. బొమ్మలకు పూసే (లక్క) రంగు కలకత్తా నుంచి దిగుమతి చేసుకుంటారు. బొమ్మలు తయారు చేయడానికి లేథ్ మిషన్‌ను ఉపయోగిస్తారు. లక్క కరిగించి, కావలసిన రంగులు కలుపుటకు సిద్ధంగా వుంచుతారు. లేథ్ మిషను చెట్టును ఒకటి చేర్చి తిప్పడంచేత రకరకపు బొమ్మను తయారుచేస్తారు. కర్రెంటులేథ్ మిషన్‌లు కూడా వున్నాయి. వీటిని అద్దెకు కూడా యిస్తారు.

బొమ్మలు తయారుచేస్తున్న దృశ్యం.

అనేక రకాలయిన బొమ్మలూ, వస్తువులూ అన్ని దేశంలోని అనేక ప్రాంతాలకు కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలకు, విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి.

పరిశ్రమకు కావలసినముడిసరుకులు కొనడానికి వీరికి ఆర్థిక స్థోమతలేదు. ఎగుమతి చేసుకునే సామర్థ్యం లేదు. సరుకుపాయాలు కూడా లేవు. ప్రభుత్వం దానిని ఒక పరిశ్రమగా గుర్తించాలి. వారికి పరిశ్రమకు, కుటుంబానికూ కనీస సౌకర్యాలు కల్పించాలి. న్యాయం ద్వారా ఋణాలు పొందడానికి తగిన సౌకర్యం కల్పించాలి. ఇక్కడితయారీ అయ్యే హస్తకళా సౌకర్యం కల్పించే బోర్డు వంటిది నిర్మాణంచేస్తే చేయనంత లోన్పాటుగా వుంటుంది. ఇవన్నీ మరింకాలం ప్రపంచ ప్రఖ్యాత ఏటికొప్పాక బొమ్మల పరిశ్రమ గొంతునొక్కే వుండిపోతుంది. ప్రభుత్వం సరైన విధంగా పోత్సాహం కలిగించకుండే ఒక మంచి పరిశ్రమను సరైన ఆదరణ లభిస్తుంది.

ఈ కార్మికుల ప్రతిభకు ఫలితం దక్కకపోయినా దాని విలువను గుర్తించినట్లు, వారు చెల్లుబడిన ఆధ్వర్యంలో ఈ పరిశ్రమను మరి నాయకు కాపాడుకుంటూ నిరాటంకంగా కొనసాగించగలుగుతారు.

— ఎస్. సాయి పోతన్

1987 "గోల్డ్ స్టార్" ఎవరు?
తీర్పు పాఠకులదే!
నవ చలన చిత్ర వారపత్రిక
సినిమా రంజని
1987 గోల్డ్‌స్టార్ ఫిలిం బ్యాలట్‌లో పాల్గొనండి!!
వివరాలకు సినిమారంజని తాజా సంచిక చూడండి!!

STAFF SELECTION COMMISSION

SUB-INSPECTORS OF POLICE (DELHI POLICE AND C.B.I.) EXAMINATION — 1988

No. 3/6/87-P&P. Staff Selection Commission will hold on Sunday the 29th May, 1988, a combined Competitive Examination for recruitment to the posts of **(i) Sub-Inspector (Executive) of Delhi Police, (ii) Sub-Inspector of Police in the C.B.I. in revised Pay Scale of *Rs. 1640-2900.***

The approximate number of **vacancies** likely to be filled for Sub-Inspector (Executive) of Delhi Police are **100** and that for Sub-Inspector of Police in C.B.I. are **30**. Usual reservation for SC/ST and Ex-Servicemen and Departmental Candidates (in case of Delhi police only), is available.

Only male candidates are eligible to compete for posts of Sub-Inspector (Executive) of Delhi Police. Physically Handicapped are **Not** eligible for any of the two categories of posts.

Age Limit : For Sub-Inspector (Executive) in Delhi Police 20 to 25 years and for Sub-Inspector of Police in C.B.I. — 18 to 25 years as on **1st January, 1988**. Age relaxation, as admissible under the rules, is available for SC/ST, Ex-Servicemen and Departmental Candidates, Migrants, Repatriates etc.

Educational Qualification : Degree of a recognised University. Candidates whose result is not declared on or before 1.1.1988 are **NOT** eligible.

Physical Standard :

		For S.I. Delhi Police	For S.I. of Police in C.B.I.
i)	**Height:**	170 - Cms	167 - Cms (153 - Cms for Women)
ii)	**Chest:**	81 - Cms (85-Cms after expansion)	81 - Cms — with — expansion of 5 - Cms
iii)	**Vision:**	6/12 in both eyes without glasses, colour blind **Not** eligible.	With or Without Glasses. 6/6 & 6/9 for Distant vision & 0.6 and 0.8 for near vision.

Note: *For relaxation and physical endurance details, kindly see the detailed Notice in Employment News/Rozgar Samachar dated the **30th January, 1988**.*

Centres for Examination : Candidtes selecting **Delhi** as Centre can compete for either or both the categories of posts. However, candidates competing from centres **other than Delhi** will be considered for the posts of Sub-Inspector of Police in C.B.I. only. The Examination will be held at about **40** Centres all over the Country — as indicated in the detailed Notice.

Fee : Rs. 28.00 only. No fee for SC/ST and Ex-Servicemen. Fee can be paid in the shape of IPO/DD and central Recruitment Fee Stamps.

Scheme of Examination : The Examination will consist of *two parts viz*

PART I: Written Examination Carrying 600 Marks

(i) Paper — 1: General Intelligence and Reasoning, General Awareness and Numerical Ability.

(ii) Paper — 2: English Language — for S.I. in C.B.I. only

(iii) Paper — 3: Language Test for S.I. in Delhi Police only

Candidates of Delhi Centre who desire to be considered for **both** the posts will be required to take **all** the three papers.

PART II: Personality Test — Carrying — 100 marks for posts of S.I. in Delhi Police and 200 marks for posts of S.I. of police in C.B.I.

Details of the papers and syllabus of the papers are given in the detailed Notice for the examination published in the EN/RS in their issue dated the 30.1.1988. Candidates are requested to refer to that for further details of scheme of examination as well as eligibility conditions.

Submission of Applications: Applications must be submitted in the prescribed form only. The form has been printed alongwith the Notice for the Examination in the Employment News dated 30.1.88. Before submitting their applications, candidates must read carefully the detailed Notice for this Examination published in the employment News/Rozgar Samachar dated 30.1.88 and satisfy themselves that they fulfil the conditions of eligibility prescribed for the examination. **The last date for receipt of applications in the Commission's Office is 29.2.88** (29th March, 1988 in the case of candidates residing in Assam, Meghalaya, Arunachal Pradesh, Mizoram, Manipur, Nagaland, Tripura, Sikkim, Ladhakh Division of Jammu & Kashmir State, Lahaul and Spiti District and Pangi Sub-Division of Chamba District of Himachal Pradesh, Andaman & Nicobar Islands, or Lakshdweep and for candidates residing abroad).

ఒరులేయవి యొనరించిన నలివన యర్థియుమాత్మన మనంబునందెఱుం
నొరులకు నవి సేయకునికి పరోపకారమును పనరు ధర్మపథమున్ శివుడిచ్చె

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972

బడ్జెట్ ఎలా ఉండాలి?

రక్షణవ్యయం తగ్గాలి, ప్రభుత్వం యొక్క పరిపాలనా యంత్రాంగంమీద వ్యయంతగ్గాలి, ధనికవర్గాల మీద ఇంకా పన్నులు విధించాలి- ఈ అభిప్రాయాలు ఇటీవలే అధికసంఖ్యాకులచేత ప్రకటించబడినట్లు హిందుస్తాన్ టయిమ్స్-ఆపరేషన్ రిసెర్చి గ్రూపు అభిప్రాయ సేకరణ ఒకటి తెలుపుతోంది. రాబోయే బడ్జెట్‌లో, వ్యాపారులు, ధనిక-పయివర్గాల వారు ఎక్కువ ప్రయోజనం పొందగలరని తాము భావిస్తున్నట్లు అధికశాతంవారు చెబుతున్నారుట. ఎక్కువపన్నులు విధించవలసినది విలాసవస్తువుల పయిన అన్న అభిప్రాయం కూడా ఎక్కువమందిచేత వ్యక్తం చేయబడిందిట. ప్రభుత్వంయొక్క పరిపాలనా యంత్రాంగంకోసం తక్కువనిధులు కేటాయించాలన్న అభిప్రాయాన్ని కూడా అధికులు వ్యక్తం చేశారుట. వీరిశాతం 37 ఉంటే రక్షణవ్యయం తగ్గాలన్న వారిశాతం 34 ఉన్నట్లు చెప్పబడుతోంది. సాంస్కృతిక-క్రీడారంగం, వినోద ప్రదర్శనలు పెద్దఎత్తున జరగరాదని 14 శాతంమంది అంటున్నారుట. మంత్రుల పర్యటనలు తగ్గాలనే వారు 11 శాతం ఉన్నారు. రాబోయే బడ్జెట్‌వలన పరిస్థితులు మారకుండా అలాగే ఉండిపోతాయని నమ్మేవారు 41 శాతం ఉంటే అవి మెరుగుపడగలవని అనుకునేవారు 9 శాతం మాత్రమే ఉండటం గమనించాలి. మొత్తంమీద ఈ పర్యవేక్షణ జనసామాన్యంలో ప్రాతుకుపోయి ఉన్న నిస్పృహ, నైరాశ్యాల పరిమాణాలు ఎటువంటివో సూచిస్తోంది.

ఎవరుఏమి అన్నప్పటికీ భూగోళంమీద అన్ని దేశాల వారికీ అమెరికా సంయుక్త రాష్ట్రాలు, జపాన్, పశ్చిమ యూరోపు- ఇవే ఆదర్శప్రాయంగా ఉంటున్నాయి. వీటిలో వ్యక్తిస్వేచ్ఛకి కొరతలేదు. ఈ దేశాలలోనే జీవనప్రమాణాలుగా వర్ణించబడేవి అత్యధికంగా ఉంటున్నాయి. రెండవ ప్రపంచయుద్ధం అనంతరం బాగా పెరుగుదల సాధించిన దేశాలలో అగ్రస్థానం జపాన్‌దే. ఈదేశం తర్వాత కొరియా, తైవాన్‌ల అభివృద్ధి అధికంగా ఉంటోంది. భారతదేశంలో కొన్నిశతాబ్దాలుగా పెంపొందిన సంప్రదాయాలు ఇక్కడి అభివృద్ధిమీద తమప్రభావాన్ని చూపించకుండా ఉండవు. ఇక్కడే కాదు ఇంకెక్కడయినా అంతే అనేవారు లేకపోలేదు. ఉదాహరణకి, తూర్పుయూరోపు దేశాలలో తూర్పుజర్మనీ సాధించిన అభివృద్ధి-గత నాలుగుదశాబ్దాలలో కమ్యూనిస్టు ప్రభుత్వంకల ఇంకొకదేశం ఏదీ సాధించలేకపోయిందన్న వాస్తవాన్ని తోసిపుచ్చటానికి వీలు లేదని ఇటువంటి వారు వాదిస్తారు. అభివృద్ధి సమాజంలోని "అగ్ర" వర్గాలలో జరిగినంతమాత్రాన అది సహజంగా "నిమ్న" వర్గాలకి విస్తరించదన్న అభిప్రాయమూ ఉన్నది. వ్యక్తిస్వేచ్ఛ ఎక్కువగా ఉండే దేశాలలోనే అభివృద్ధికూడ ఎక్కువగాఉంటోందంటేకాదనటం కష్టం. శ్రీ రాజీవ్‌గాంధీ స్వయంగా వ్యాపారుల, భూస్వాముల వర్గాలకి చెందినవారుగా పరిగణించబడటం లేదుకాని ఆయన "స్వతంత్రపార్టీ" సిద్ధాంతాలవైపు మొగ్గుచూపుతున్నారన్న అనుమానం ఎందరినో వేధిస్తోంది. దీనికి పైనచెప్పిన అభిప్రాయసేకరణ ఫలితాలే తార్కాణాలు. అంతమాత్రాన ఆయన నిజాయితీ లోపించేవిధంగా కొన్ని నినాదాలని వల్లించినంతమాత్రాన చాలదు. ముందు ఆయన తమచుట్టూ జనసామాన్యంతో ఎక్కువ సంబంధాలు కలవారిని చేర్చుకోవాలి. అధికారుల ద్వారా పరిపాలనని తగ్గించుకోవటమూ అవసరమే అనిపిస్తుంది.

నక్సలైట్ల బెడద

రాష్ట్రంలో నక్సలైట్లు పెద్దఎత్తునఆయుధాలు సమకూర్చుకుంటూవుండడంతోపాటు వారిపైనాయకత్వంక్రమంగాఅదుపుకోల్పోతున్నట్టు వార్తలువస్తున్నాయి.నక్సలైట్లబలం పెరగకపోయినా,ఇటీవలికాలంలో వారిలో హింసాప్రవృత్తిపెరగడం గమనించదగిన అంశం.ఈ నక్సలైట్లలో"పీపుల్స్‌వార్ గ్రూప్" మాత్రమే ఎక్కువగా హింసాచర్యలకు పాల్పడుతోంది. చంద్రపుల్లారెడ్డి,పైలా వాసుదేవరావు వర్గాల వంటివి రైతుసంఘాలు, విద్యార్థిసంస్థలవంటివాటిద్వారాతమఉద్యమాన్ని పటిష్టంచేసుకోడానికి ప్రయత్నిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్,మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఉన్నత పోలీస్‌అధికారులు ఇటీవల సమావేశమై నక్సలైట్ల బెడదను అదుపుచేయడానికి ఉమ్మడి పథకాన్ని రూపొందించారు. నక్సలైట్ల రహస్యస్థావరాలపై దాడులు జరిపి వారిని ఏరివేయడం ఈ అధికారులు తీసుకున్న ముఖ్యమయిన నిర్ణయాలలో ఒకటని తెలుస్తోంది.నక్సలైట్లు ఈ మూడు రాష్ట్రాల లోను ఒకచోటి నుంచి మరొక చోటికి తప్పించుకొని పారిపోకుండా నిరోధించడం కోసం ఈ రాష్ట్రాల సరిహద్దులలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని వీరు భావించారు. రంపచోడవరం అటవీ ప్రాంతంలో ఐ. ఏ. ఎస్. అధికారులను నక్సలైట్లు అపహరించుకొనిపోయి తర్వాత విడిచిపెట్టిన ఉదంతం, బీహార్‌లో కొంతమంది పోలీసులను నక్సలైట్లు హతమార్చిన తాజా సంఘటనల దృష్ట్యా గట్టి ప్రతిఘటన చర్యలకు సంకల్పించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నక్సలైట్లకోసం జరిపే గాలింపుచర్యల సందర్భంలో పోలీసులు గిరిజనులను వేధిస్తున్నారని తెలుస్తోంది. దీనివల్ల పరిస్థితి మరింత జటిలమవుతుంది. పేద గిరిజనులను హింసిస్తే వారు అధికంగా నక్సలైట్ల సానుభూతిపరులుగా మారే ప్రమాదముంది. గిరిజనులను నక్సలైట్లప్రభావంనుంచి తప్పించడంకోసం గిరిజన ప్రాంతాలని బాగా అభివృద్ధిపరచి అక్కడి ప్రజల బీదరికాన్ని రూపుమాపడం అవసరమన్న విషయం ప్రభుత్వానికి తెలియదని అనుకోలేము.నిధుల కొరత ఇందుకు అవరోధంగా ఉంటోందన్నది స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.

ఎయిడెడ్ ఉపాధ్యాయులగోడు

రోజోపు కాలానికి తగిన ఉత్తమ పాఠులుగా నేటి బాలబాలికలను తీర్చిదిద్దగల శక్తివంతమైన సాత్వికసాధనం విద్యారంగం. మన రాష్ట్రంలో అతి దారుణంగా విద్యారంగం అశ్రద్ధ చేయబడుతోంది. ఉపాధ్యాయుడు నిత్యం సమస్యల సుడిగుండంలో వేతన మారి బతుకీడుస్తున్నాడని, విద్యారంగం ఓ సమస్యల ఇసుక పాతరని అడుకోట్ల తెలుగు ప్రజలందరికి తెలుసు. అందుకు ప్రధాన కారణం విద్యారంగం పట్ల పాలక వర్గం అశ్రద్ధ. లక్ష్యహీన విధానాలే. "1986 నూతన వేతనము"లను వర్తింపజేయటంలో ఎయిడెడ్ అధ్యాపకులపట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షత. ఆ కారణంగా యావత్తు "పాఠశాల ఉపాధ్యాయ" వర్గంలో రగులుతున్న ఆవేదన, ఆందోళనలే ఉదాహరణ.

మన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు, వివిధ యాజమాన్యాలలోని పాఠశాలల ఉపాధ్యాయులకు "1986 నూతన వేతనములు"ను వర్తింపజేస్తూ ఎయిడెడ్ విద్యారంగాన్ని మాత్రం మినహాయించింది. ఈ విధంగా మినహాయించటానికి ప్రభుత్వం వద్ద సహేతుకమైన కారణం ఏదీలేదు. ఈ మినహాయింపు విధానం సుమారు 2 దశాబ్దాలుగా అమలులో నున్న పటిష్టమైన ఆందోళనలు సాగించి ఉపాధ్యాయ వర్గం సాధించుకున్న మెరుగైన సాంప్రదాయంపై గొడ్డలి పెట్టయింది.

గతకాలంలో ఎయిడెడ్‌యాజమాన్యాలలోని, వివిధ యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల వేతనాలలో వ్యత్యాసం వుండేది.కాని ఉపాధ్యాయుల ఉద్యమం ఫలితంగా 1-11-1958నుండిఅమలులోకివచ్చిన "1956" నూతన వేతనములు నాటినుండి యీ వ్యత్యాసం పూర్తిగా తొలగింపబడింది. 1969, 64నూతన వేతనముల సందర్భాలలో పేడుపేడుఉత్తర్వుల ద్వారానేజరిగిన అందరకు ఆయా వేతనములు ఒకేసారి ఒకే విధంగా వర్తింపజేశారు. 1978 నూతన వేతనాలు, 1982 గ్రేగ్రూపుస్కేల్సు కూడా ఒకే ఉత్తర్వు ద్వారా ఎయిడెడ్ వారితో సహా అన్ని యాజమాన్యాల్లోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి వర్తింపజేశారు.

యీ పురోగామి విధానానికి తిరోగమనకాలిస్తూ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు యీ నూతన వేతనాలను వర్తింపజేయకపోవటం పూర్వపు స్థితికి దిగటానికే తిరోగమన చర్యగానే విమర్శించక తప్పదు.

ఎయిడెడ్‌వారిపట్ల యీ "ప్రభుత్వ వివక్షత" ఇతరేతర సమస్యలను కూడా సృష్టిస్తుంది. ఉదాహరణకు ఈరోజున ఇతర యాజమాన్యాలలోని ఒక కొత్త టి.ఇడి. ఉపాధ్యాయుడు నూతన వేతనాలు వర్తించటం వల్ల మూలవేతనం 1280 రూపాలు, ఇంటిఅద్దె అలవెన్స్ 128 రూపాలు డి.ఏ. 102-40రూపాలు మొత్తం 1510-40 రూపాలు పొందగల్గితే అదే ఉపాధ్యాయుడు ఎయిడెడ్ పాఠశాలలో క్రమంగా 700; 52-50 రూపాలు; 608 రూపాలు మొత్తం రూ 1360-50లు మాత్రమే పొందవలసివుంది. ఇంతేగాక 1987 జనవరి,జూలై మాసాలలో మంజూరైన రెండువిడతల డి.ఏ.లు నూతన వేతనములు పొందువారికి మాత్రమే ముట్టుతాయి.

ప్రభుత్వ నిరాదరణ "మూలిగేనక్కమీద తాటికాయ పడ్డట్లు"గా వారిని నిరాశ, నిస్పృహలకు లోనుగావించి వారి వృత్తిపరఉత్సాహాన్ని ఎంతగానో దెబ్బతీస్తుంది.

"ఒకే గొడుగు కిందికి విద్యారంగం"ను తెస్తానంటూ నోరూరించే ప్రభుత్వంవాడు పరపాలకుల "విభజించి పాలించు" విధానం చేపట్టటం "ప్రజాస్వామ్యంలో ప్రభుత్వపాలన" సాగిస్తున్న తెలుగుదేశం వారి వైఖరిని బుజువు చేస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు "ఉపాధ్యాయ దినోత్సవం" నాడునూతన వేతనాలు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు "గుడు పూజోత్సవ కానుక"గా వర్తింపజేస్తామని ప్రకటించటం ఊరటకల్గించినా అందరకు"సౌలభ్యం"గావర్తింపజేసిన నూతన వేతనాలు తమకు "రాజధోరణి"లో "కానుక"గా ప్రసాదించటమేమిటి ? అన్నప్రశ్న విజ్ఞులు, మేధావులు, సున్నిత మనస్కులైన అధ్యాపకుల ఆత్మాభిమానాన్ని కించపరచింది.

ఐనప్పటికి అందరికి 1986 జులై 1వ తేది నుండి అమలుజేసిన నూతన వేతనాలు ఎయిడెడ్ వారికి మాత్రం 1987 నవంబరు 1వ తేది నుండి వర్తింపజేయబూనటం పరలా ఉపాధ్యాయ లోకంలో సంచలనం సృష్టించింది. ఎన్ని విప్రతిపత్తులేవున్నా పెళ్ళినాప్రభుత్వం మౌనం వహించిందే గానినోడు విప్పలేదు.సమస్య పరిష్కరింపబడలేదు.

2 లక్షలకు మించిన ఉపాధ్యాయులు ఉద్యమం చేపట్టారు. ఇప్పటికే ఆం. ప్ర. టీచర్సు ఫెడరేషన్ అంగగా అధ్యాపకులు గతమాసం అన్ని జిల్లా కేంద్రాలలో "ధర్నా"లు చేశారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు కూడా సంసిద్ధత ప్రకటించారు కూడా.

యీ ఉద్యమాల ద్వారా అనేక కష్టనష్టాలు భరించి ఉపాధ్యాయ లోకం "కొండనుత్రవ్వి ఎలకను పట్టలేకపోయింది" అందుకు కారణం ప్రభుత్వం వారి వివక్షత, విధాన సూన్యతలు మాత్రమే.

ప్రభుత్వంవారికివిశ్లేషణ-వివక్షతలు లోపించి సంకుచిత, తాత్కాలిక ప్రయోజనాలు ఆశించి చేసే తప్పుడు నిర్ణయాలు విధానాలు విద్యారంగం మొత్తంపైన తమ ప్రభావాన్ని ప్రసరిస్తాయి

ఇంతటనైనా ప్రభుత్వం మాత్రబద్ధతైనా చేపట్టి హేతుబద్ధమైన ఎయిడెడ్‌వారి కోర్కెను అంగీకరించి జి.ఓ.ను విడుదలజేసి విద్యాలయాలలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుదుందని ఆశిద్దాం.

—ఎల్. ఆంజనేయులు

సర్గ – 71

శత్రుఘ్నుస్త్వ ప్రవీత్యర్థాన్
బహుహాం సమన్వితన్ 22

ప్రభూ! అంతా ఆశ్చర్యంగా ఉంది. ఏమిటి విషయం? ఆ వాల్మీకి మహామునిని అడుగు. ఇది ఎలా ఎవరి కూర్పు? అని— అనగా ఉత్సాహభరితులైన వారిని చూసి శత్రుఘ్నుడన్నాడు.

నైనికా నక్షమాఽస్మాకం
పరిపుష్టు మిహేదృశః
ఆశ్చర్యాణి బహూనీహ
భవంత్యస్యా శ్రమేమునేః 23
నతుకేతూ హలాద్యుక్తం
అన్వేష్టుంతం మహామునిం
ఏవం తద్వాక్య ముక్త్వాచ
నైనికాన్ రమునందనః

అవివాహ్య మహర్షిం తంస్వం
నివేశం యయౌరథా 24

సైనికులారా! మీకు ఏదో వినాలని తెలుసుకోవాలని పేడుక ఉండవచ్చు. ఇది మానవతీతమైన మహర్షి ఆశ్రమం. ఇక్కడ ఏ వింతలైనా ఎన్నైనా జరగవచ్చు. వాటిని గురించి ఆ మహామునిని అడిగే బాధ్యత మనకి లేదు; అడగకూడదు అని తన బసకి వెళ్ళిపోయాడు.

ఇది
71- సర్గ

ఉత్తరకాండ

యామినీతల వద్మనాభస్వామి

సర్గ – 72

తం శయానం నవవ్యాఘ్రం
నిద్రా నద్యాగమత్తదా
చింతయాన మనేకార్థం
రామగీత మనుత్తమమ్ 1

శత్రుఘ్నుడు తననివాసానికి వెళ్ళి పాన్పుపై వాలాడుగాని మతి మతిలో లేదు. తాను విన్న రామగీతమును గూర్చి దాని గొప్పతనానికి అర్థ విశిష్టతకి ముగ్ధుడై ఏదో ఆలోచిస్తూండడంవల్ల కుణుకుపట్టలేదు.

తస్య శబ్దం సుమధురం
తంత్రీలయ సమన్వితం
శ్రుత్వారాత్రిర్జ గామాశు
శత్రుఘ్నస్య మహాత్మనః 2
తంత్రీలయ సంయుక్తమై వీనులవిందైన ఆ శబ్దమునే వింటూ స్మరిస్తూ ధ్యానిస్తూ నిద్ర లేకుండానే ఆ రాత్రి అలా వెళ్ళిందాడు.

తస్యాం రజన్యాం వ్యుష్టాయాం
కృత్వా పౌర్వాహ్ణిక క్రియమ్
ఉవాచ ప్రాంజలిర్వాక్యం
శత్రుఘ్నో మునిపుంగవమ్ 3

తెల్లవారగానే లేచి ప్రాతఃకాలకార్యక్రమాలు సక్రమంగా నిర్వర్తించి వాల్మీకి మహర్షిని సందర్శించి నమస్కరించి దోసిలొగ్గి ఒకమాట అన్నాడు.

(సశేషం)

తేఖలు

అక్కినేని రాజకీయ రంగప్రవేశం

ఆర్యా, తెలుగుదేశంలోని అవినీతి మాజీ రెవిన్యూమంత్రి ప్రజల దృష్టికి తేవడమువల్ల, ఈయన చేస్తున్న ఆరోపణలు వాస్తవమని నిరర్థనము గుంటూరుజిల్లా ప్రజాపరిషద్, బంగారెడ్డిగూడెం ప్రజాపరిషద్ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) గెలుపొందడమే.

యిటీవల టెలివిజన్ యింటర్వ్యూలోను, బాదం రామస్వామి సన్మాన సభలోను ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రజల కోసం తాము రాజకీయ రంగప్రవేశం చేయగలనని ప్రకటించడము చాలా విశేషము. ఈయనశ్రీ కృష్ణ. యింకా ప్రముఖ నటినటీమణులు కాంగ్రెసు (ఐ) తరపున ప్రచారములో పాల్గొనే అవకాశమున్నది.

నీడ ప్రజల్లో ప్రచారాలు చేస్తే తప్పక కాంగ్రెసు (ఐ)కి విజయావకాశాలున్నాయి.

ప్రముఖులు, ముప్పయి ఐదు సంవత్సరాల నిష్కలంక ప్రజాసేవ, రాజకీయ చరిత్ర కలిగిన శ్రీ శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశం అవినీతిని బయట పెట్టడం, ఈ పార్టీకి ప్రజల్లో చాలా విలువ తగ్గినది. యిక ముఖ్యమంత్రి ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలోలేదు. శ్రీ రెడ్డి మామా అల్లుళ్ళ అవినీతిని వివరాలతో ప్రజలకు తన మీటింగులద్వారా వివరించి, గుంటూరు, నెల్లూరు, అనంతపూర్, హైదరాబాదులలో వెల్లడించడం, యిప్పటికి ఏ మీటింగులు రానంత ప్రజాబలగం ఈయన మీటింగులకు హాజరు కావడం బట్టి శీనయ్య బలం పెరిగినది. యింకా శీనయ్య సేనలు ప్రతి ఊరిలో ఉద్భవించడం ఈయన బలానికి తార్కాణం.

ఫిబ్రవరి 5 తరువాత తెలుగుదేశం పతనం సంభవమని శ్రీ రెడ్డి చెప్పడం బట్టి, కాంగ్రెసు (ఐ) రాష్ట్రంలో అధికారాన్ని పుంజుకొని, తన పార్టీ ప్రభుత్వాన్ని నెలకొల్పి రాష్ట్ర నాయకత్వం వహించవచ్చు ముఖ్యమంత్రిగా శ్రీ వల్లపు రెడ్డి. శ్రీనివాసులురెడ్డి అయ్యే అవకాశమున్నదని ఈయన జాతక రీత్యా తెలుస్తున్నది.

ఆర్. కె. యస్, రాజు, కె. కె. లేబాట్, తిరుపతి.

టి. వి. రామాయణ్

ఆర్యా, టి.వి.సీరియల్"రామాయణ్" 52 వారాలకు అనుమతించాడు. దీన్ని మరి 26 వారాలు పొడిగించటానికి అవకాశమిచ్చారు. ఈ సీరియల్ దేశవ్యాప్తంగా అందర్ని ఆకట్టుకున్నమాట నిజము. అయినా కొన్ని కొన్ని సంఘటనలు సాగదీస్తున్నారు. అని విమర్శలు కూడ వస్తున్నాయి. సీరియల్ రక్తికట్టటానికి నటనలు సంధానములు కూర్చు మాత్రమే కాక క్లుప్తత అవసరము. జటాయువు మరణానికి వాలి మరణానికి 3 వారాలు తీసుకుంటున్నారు.ఇలాంటివి పెంచుకు పోవద్దని నేనుకోరుచున్నాను. రామాయణ్ ఒక గంట వేయాలి, అని కోరుచున్నాను.

వి. వాసు, తండ్రివంపతి, 25/96 అమిదాంవీధి, పాతపూడు, అనంతపురం 515 005.

సైన్యంలో మతం

ఆర్యా. మన రాజ్యాంగం మతాన్ని పోషించరాదని ఆదేశిస్తున్నది. అందువల్ల రేడియోల్లో మతాలకు సంబంధించిన సుప్రభాతాలు, సూక్తులు చదవడం, మతాల పండుగలకు శంఖులు ఇవ్వడం మొదలగునవి రాజ్యాంగానికి వ్యతిరేకం. మన సైన్యంలో మతవిహ్నమైనపాఠాలు నిక్కచ్చిమత సైనికులు చదివిస్తున్నారు. హిందూ, క్రైస్తవ సైనికులు మాత్రం తప్పని సరిగా హైర్ డ్రెస్సింగు చేసుకోవాలి, ముస్లిమత సైనికులు వారి గెడ్డాలు షేవింగు చేయనవసరం లేదు, సైనిక క్రమ శిక్షణ అంటే సైనికులందరికి ఒకే విధంగా ఉండాలి కాని మతానికి అనుగుణంగా ఉండరాదు. మన సైన్యంతాలుకాసైనికరెజిమెంట్లకు మతానికి. జాతికి. భాషకు. ప్రాంతానికి చెందిన పేర్లు పెట్టడం సమంజసంకాదు. కాబట్టి మన రాజ్యాంగాన్ని గౌరవించాలి.

పెంట గంగు నాయుడు, బళిగ (శ్రీకాకుళం)

నిత్య భారతం

దలైలామా శోకగీతాన్ని
దయతో ఎవరు విన్నారు
దయనీయ పరిస్థితిని
దరి చేర్చే వారెవరు

మమకారం కనరాదా
మంచి హృదయం లేదా
మానవత్వం మనలేదా
మాయాజాలం చూసిపోదా

శాంతికాముకులు
శాయశక్తులా ప్రయత్నించాలి
సమాజ శ్రేయోభిలాషులు
సమిష్టిగా కదలిరావాలి!

—శ్రీరమేశ

రకరకాల గొడవల మధ్య....

మహారాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న శ్రీమతి చంద్రికా కెనియా విద్యావంతమైన వ్యక్తిగా ఇటీవల తరచూ వార్తలలోకి ఎక్కుతున్నారట.

ఈవిడ పోటీచేసి నెగ్గిన డోంగ్రి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ తప్‌జీభాయ్ సోలాంజీని శ్రీమతి చంద్రిక "బ్లైండ్ భంగీ"అని బహిరంగంగానే అన్నారట. అలాగే మరో ప్రముఖ సంఘసేవకుడైన శ్రీ ఇబ్రహీంగాంధీని "స్టుపిడ్ మియాభాయ్"అని ఈవిడతిట్టారట.

దీంతో డోంగ్రీ ప్రజలకి ఈవిడ మీద బాగాకోపంవచ్చిందట.ఈవిడపై రకరకాల ఫిర్యాదులు వస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకని చర్య తీసుకోవడం లేదో అర్థంకావడం లేదని కొంతమంది అనుకొంటున్నారట.

ఈవిడ ఒక ముఖ్యమంత్రి కొడుకుకి బెదిరింపులతో కూడిన ప్రేమ లేఖ లాంటిది రాసారని, ఆ ముఖ్యమంత్రి తమపుత్రుణ్ణి కట్టుదిట్టంగా ఉంచారని శ్రీమతి ప్రమీలా యాజ్ఞిక్ అనే కార్యకర్త అందరితో చెబుతున్నారట.

ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో వివరుమాత్రం చెప్పగలరు ?

—వంశీకృష్ణ

సీరియల్ బుజ్జిబాబు ప్రేమాయణం

రాంనిమాలసువర్ణకన్నన్

[గత సంచిక తరువాయి]

7 మళ్ళీ ఎప్పుడొస్తానన్నా ?... ఎందుకెళ్ళాడు : టెలిగ్రాంలో ఏం వుంది ?" అంటూ ప్రశ్న మీద ప్రశ్నలు వేసి అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసేశాడు.

"పెళ్ళి మాపులకనుకుంటాను" అన్నాడు రవీంద్ర ఏదో ఆలోచిస్తూ.

అదృష్టవంతుడు. నాలా మేనరికం లేదు. ఇష్టం అయిన అమ్మాయిని ఎందుకని చేసుకోవచ్చారి ధారంగా నిట్టూర్చాడు బుజ్జి.

అంబాజీపేటలో రవీంద్ర, సాగర్, బుజ్జిల ఇళ్ళన్నీ ఒకే వీధిలో ఉంటాయి.

బుజ్జిబాబు, సాగర్, రవీంద్ర చాలా ప్రాణంగా వుండేవారు చిన్నప్పట్నించీ. అయితే బుజ్జిబాబుకి లోకజ్ఞానం అంతగా లేదు. వయసు ఎదిగినా మనసు అంతగా ఎదగలేదు.

ఇటీవల అతగాడు ఓ సినిమా చూశాడు, అందులో ప్రేమించి పెళ్ళి చేసుకోవడంలో వున్న థ్రిల్ పెళ్ళిచేసుకుని ప్రేమించడంలో లేదు. [అని నొక్కి చెప్పాడు హీరో. మేనరికాలు మంచిదికాదని కూడా చెప్పాడా సినిమా డైరెక్టర్.

వెళ్ళక వెళ్ళక వెళ్ళిన ఆ సినిమా ఎంతగానో ఆకట్టుకుందతన్ని.

తనూ ప్రేమించాలి! అనుకున్నాడు. కానీ వెంటనే దామ్మ కళ్ళెరచెయ్యడం, అమ్మమ్మ ధళున నవ్వెయ్యడం, అన్న కొరగా.చూడ్డం, వదిన హేళనగా నవ్వడం జరిగిపోయింది మనోవీధిలో.

మళ్ళీ అతను ప్రేమ గురించి ఆలోచించాడు. తన ప్రేమ ఎలా ప్రారంభించాలి ?... పర్వతానికి ఎలా చెప్పాలి... అనుకుని వర్ధకాలు మొదలుపెట్టాడు.

అంబాజీపేటలోనే కాదు, ఆ ప్రాంతాలంతా వెంకయ్యగారి మనవడు... "అమాయకుడు" అనే విషయం కూడా వుంది.

సాగర్ చాలా తెలివిగలవాడు. సూటిగా మాట్లాడతాడు ఏది మాట్లాడినా. తల్లిదండ్రులు లేని అతన్ని దూరపుబంధువు తీసుకొచ్చి పెంచి పెద్దచేసి చదువు సంధ్యలు చెప్పిస్తున్నాడు.

రవీంద్ర అదోరకం. తొందరగా ఉగుపులెళ్ళాడు. అందరితోనూ మంచిగా వుండాలనే మనస్తత్వం కలవాడు. తల్లిదండ్రుల్లోంకొక్కడే కొడుకు.

ముగ్గురూ మూడురకాల మనస్తత్వం కలవారయినా చిన్నప్పట్నించీ యుక్త వయస్సు వచ్చేదాకా ప్రాణస్నేహితుల్లాగే వున్నారు. వుంటున్నారు.

వాళ్ళిద్దరికీ వర్ధని వాళ్ళ కుటుంబంతో కూడా చాలా చనువుంది.

చిన్నప్పుడు అందరూ కలిసి ఆడుకున్నప్పుడు, ఆటలయిట వెన్నెల్లో ఎదుకుని ఎన్నో కథలు, కబుర్లు చెప్పుకునేవారు.

పెద్దయినా వారికి చనువుంది వర్ధని వాళ్ళింట్లో. కాకపోతే బుజ్జిబాబు హైదరాబాద్ వెళ్ళిపోవడంతో, వెంపులకి అందాడేపేట వచ్చినా తాతయ్యగారింటికి వెళ్ళేవాడు కాదు.

బుజ్జిబాబు స్వతహాగా లక్ష్మీపుత్రుడు. మిగతా ఇద్దరూ మధ్యతరగతికెందిన వాళ్ళు.

"వాడికి ప్రేమించి పెళ్ళిచేసుకోవాలనే వుందిరా !... కానీ ఈ ప్రేమలూ, దోమలూ అంటే వాళ్ళవాళ్ళు కూడా మండిపడతాడు!" దిగులుగా అన్నాడు రవీంద్ర.

రెండు నిమిషాలు మౌనంగా దొర్లిపోయాయి.

"అయితే ఏం చేద్దాంరా : నిర్దేశం ప్రేమించుకుందామా ?" అన్నాడు బుజ్జి మౌనం తర్వాత.

"అమ్యో ! .. నేనా- లాభం లేదురా ? డైరక్షన్ చెయ్యగలనుగానీ యాక్ట్ చెయ్యలేను" అన్నాడు రవీంద్ర.

"ఎప్పుడొస్తాడో తెలియదా ?"

"తెలియదు... పోనీ ఈలోగా ప్రాక్టీస్ చెయ్యి"

"ఎలా ?..."

"ముందు ఆడపిల్లల దగ్గర కంగారుపడకుండా స్త్రీల మాట్లాడ్డం నేర్చుకో. ఆ తర్వాత ప్రేమ సంగతి ఆలోచిద్దాం!..." అన్నాడు రవీంద్ర.

"సరే !... కానీ..." అన్నాడు బుజ్జి. అంతకన్న మరో గత్యంతరం లేక.

సాయంత్రం ఇంటికి రాగానే తుపాన్‌లా వచ్చిపడింది వర్ధని.

అసలే సీరసంగా, చిరాగ్గా వున్న బుజ్జి ఆమెని చూడగానే మరింత చిరాకు పడిపోయాడు. అయితే అతని చిరాకు ఆ పిల్ల గమనించిందో, లేక గమనించినా గమనించనట్టు నటించిందోగానీ-

"అమ్మయ్య ! వచ్చేశావా... నీకోసం అరగంటనించి ఎదురుచూస్తున్నాను !" అంది ఉత్సాహంగా.

"ఎందుకు ?" ముఖం చిట్లించాడతను.

"ఇవాళ సినిమాకెళ్దాం దావా !"

"సినిమాకా ! నీతోనా ! వద !"

"అదేవిటి దావా ! మరీ తీసిపారేస్తున్నావు. ఏం నేను మనిషిని కానా .." చిన్నబుచ్చుకుంది వర్ధని.

"అయ్యో ! ఎందుక్కాదు!... కాకపోతే ఏనుగు లక్షణాలు ఎక్కువగా ఉన్నాయంతే!"

"ఏవిటి... లావుగా వున్నానంటా : చూడు దావా !... మనిషికి బాహ్య సౌందర్యం కాదు ముఖ్యం... హృదయ సౌందర్యమే ముఖ్యం.."

"నువ్వనే తల్లీ !... నీ హృదయం, నీ బుద్ధి, నీ మనసు... అన్నీ చాలా గొప్పవి. కానీ... అన్ని మంచిర్ని ఒక్కసారే హరించుకోలేని అదాగ్యుణ్ణి దయ చేసి నన్నొదిలెయ్యమ్మా !" వ్యంగ్యంగా అన్నాడు బుజ్జి.

[ఇంకా వుంది]

1987 విశిష్ట వ్యక్తి - బి. నాగవరప్రసాద్

(వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతి రు.25/- పొందిన రచన.)

"సత్యకిం చెప్పకు శంకరప్రకటనై చేదోయి సంధింపగా"... అన్నపోతనామాత్యుని "ఏమి రేకుందా ఎలా వెళ్ళాడు?" అని విమర్శించిన శ్రీనాథ కవీంద్రుని ప్రాక్టికల్‌గా ఋజువు చేసి చూపించాడు పోరనామాత్యుంవారు.

ఈ సందర్భంగా 1987వసంవత్సరానికి విశిష్ట వ్యక్తిగాపరిచయంచేస్తున్న

వక్తిశాస్త్రాన్ని కాని వడపోసినశాస్త్రవేత్త కాదు. ప్రజలను గడగడ లాడించే ఏ దేశానికి అధినేతకాదు. మానవజాతి మకుగదకు ఉపకరించే మహత్తరసాధనాన్ని కనుగొన్న మహనీయుడు కానే కాదు. కేవలం ఏడుసంవత్సరాల చిరుత వయస్సులో, నిష్కల్మషంగా ఉండే అమాయక చూపులో, అందరిలోను, దైవత్వాన్ని సమానంగా చూసే లేత మనస్సుగల పసివాడు.

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం గ్రామంలోని కాళ్ళకూరి వారి వీధిలో జరిగిన సంఘటన, సూరిశెట్టి నాగవర ప్రసాద్ అనే ఏడుసంవత్సరాల పసిడి బాబు ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆటలో ప్రమాదవశాత్తు నూతిలో పడిపోయిన తమ్ముడు గణేషుడుమూర్తును ఎంతో చాకచక్యంలో, సమయస్ఫూర్తితో, ధైర్య సాహసములతో పైకితీయడం తలచుకుంటే ఎంతటి వజ్రతుల్యమైన హృదయమయ సమయస్ఫూర్తి అర్థరాత్రితో నిండిపోయుండవలసిందే అతిశయోక్తిలేదేమో.

ఈ సందర్భంలో ప్రసాద్ అటు పత్రికల, ఇటు అధికారుల ప్రశంసలు, మన్ననలు పొందడం ఆశ్చర్యకరం. అంతేకాకుండా జనవరి 26వ తేదీన ఢిల్లీలో జరిగే భారత రిపబ్లిక్ దినోత్సవం నాడు భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ద్వారా సాహసబాలుర అవార్డును స్వీకరించనున్నాడు. ప్రసాద్ చదువు మన్నంతకాలం నెలకు రు. 75/- చొప్పున కేంద్రప్రభుత్వం మంజూరు చేయడం తలుచుకుంటే ప్రసాద్ అతని జీవితానికి తనే బంగారు బాట వేసుకొన్నాడనిపిస్తుంది. అంత సాహసి బుజ్జివీరుడు మన అందరి మనస్సులో చెరగని శాశ్వత ముద్ర వేసుకొన్నాడు. అపసిడి బాబుని మనమంతా కూడానిండు మనసులో ఆశీర్వదిద్దాము.

—గోపాలకృష్ణ

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* కోటకోటేశ్వరరావు - ఒంగోలు
1987 మార్చి 27 నుండి 1993 మార్చి 26 వరకు రవి మహాదశ. ఈ దశలో గతం కంటే మంచి మార్పులు క్రమంగా వస్తాయి.
1988 మే 1989 మార్చి మధ్య కాలం మాత్రం బాగుండదు. మెంకువ చూపాలి.

* మెట్యాల సాంబమూర్తి - నరసరావుపేట
విశాఖ 1 వ పాదంలో జన్మించిన మీకు ఏలినాటి శని దోషం పోయింది. 1988 ఫిబ్రవరి నుండి క్రమంగా అనుకూల ఫలితాలుంటాయి. లాటరీలకు ధనవ్యయం చేయవద్దు.

* కె. లక్ష్మి - రాజమండ్రి.
కృత్తిక నక్షత్రం వృషభ రాశివారికి 1989 మధ్యకాలం వరకు అప్పుల బాధలున్నా తరువాత తీరుతాయి.

* వి. మల్లీశ్వరరావు - కళింగపట్నం.
మీకు నీచ శుక్రదశ నడుస్తున్నది. అయినా ఇతర గ్రహ సంచారంగా 1988-89 బాగానే వుంటాయి.

* కాళ్ళ గంగాధర రావురావు - తాళ్ళపూడి.
మీరు చేయుచున్న ఫ్యాన్సీవ్యాపారం అనుకూలంగా లేకపోతే వస్త్రాలు, దియ్యం మొదలయినవి అనుకూలంగా వుంటాయి.

* ధీమవరపు ఆదినారాయణరావు - పత్తెనపల్లి.
మీరు అడిగిన ప్రశ్నకుసమాధానం: కుజ దోషం వుంది. సప్తమరావు కూడా దోషమే. శుక్రుడు నీచ. కనుక కుజ శుక్ర రాహు కేతువులు గ్రహ శాంతి చేస్తేనే వివాహ జీవితం బాగుంటుంది. లేకపోతే కష్టం. 1988 జూలై 8 నుండి రాహు మహా దశ ఆరంభం.

* గోపిశెట్టి రామచంద్రరావు - సాలూరు!
1987 మార్చి 9 నుండి 1990 జనవరి 9 వరకు బుధ మహా దశ. శుక్రాంతరం ఈ కాలంలో ఉద్యోగములో మార్పు ఉంటుంది. తరచుగా ఉద్యోగాలు మారటం మంచిదికాదు.

* జి. లక్ష్మి రెడ్డి - మార్కాపురం.
జనన సమయంగాని, లగ్నంగాని వ్రాయలేదు. గ్రహగతి ననుసరించిగురు దశ శుక్రాంతరం మంచిది కాదు.

* గంటి వెంకటనాగసత్యసూర్యనారాయణమూర్తి - ఉప్పలగుప్త.
మీ రాశి ననుసరించి 1988-89 అనుకూలంగా ఉంటుంది. మీ కోరికలు కొన్ని నెరవేరుతాయి.

* జె. ఎస్. వెంకటేశ్వరరావు - విజయవాడ.
* 1986 నవంబరు 17 నుండి ఆరంభమయిన బుధ దశా శుక్రాంతరం 1989 సెప్టెంబరు 17 వరకు ఉంది. విద్యా భ్యాసం బాగా సాగుతుంది.

* ఎస్.వి.మహాలక్ష్మి - రాజమండ్రి
వివాహం ఒక సమస్య. దోషాలు అధికంగా వున్నాయి. సర్పగ్రహశాంతి చేసి చూడవచ్చు.

* ఒ. వెంకటేశ్వరరెడ్డి - ఊబలంక.
1989 మే 10 నుండి పచ్చు గురు మహాదశలో ఇన్సూరెన్స్ ఏజన్సీలు, కాంట్రాక్టు పనులుమొదలయినవ్యాపారంగంలో రాణిస్తావు.

వైద్యరత్న
-తొయ్యేటి భానుమూర్తి

గమనిక : తమకు తెలిసిన జాతక చక్రాలు చేరే కాగితంపైవేసి గ్రహాలు, గ్రహ దశాశేషం. నక్షత్రం. జననకాల వివరాలు వ్రాసి ఒక ప్రశ్నగల పత్రిక రూపున జతచేసి పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురించబడుతాయి.

గంటల పంచాంగం

శ్రీ ప్రభవనామసం. మాఘమాసం శు. దశమి గురువారం.

1988 వ సం. జనవరి 28 : గురువారం శు. దశమి: సా. 4-18 కృత్తిక : వ. 8-34 వర్జ్యం : రా. 1.41 మొదలు 3-25 వరకు.

1988వ సం. జనవరి 29 : శుక్రవారం. శు. ఏకాదశి సా. 5-38 రోహిణి వ. 10-16 వర్జ్యం సా: 4-22 మొదలు 6-06 వరకు.

28-1-1988 గురువారం

శక సం. 1909 మాఘం - 8

మేషం: వ్యాపారం చేసే వారు మీరలుతే, అవి తెల్లవస్త్రవిక్రేతలయితే, పత్రికా రంగాన పనిచేయువారయితే, బట్టల వ్యాపారం చేసే వారైతే, దినం యోగదాయకం.

వృషభం: విద్యా విషయ సంపద, వ్యాపార దక్షతగల వారు తలస్థ పడువారు. కష్టు కావాలని అడ్డుగా నిలిచి కష్టపడ్డ చేస్తేనే. కాలయాపన ప్రమాదకారి గాదు.

మిధునం: దినమంతా ఉత్తమం. అన్ని విధాలా ప్రశంసనీయం. గ్రామాన గొప్ప పేరుండ్యమవుతుంది. ఒకానొక వ్యవహారం మీద దినాంతాన అనుకూలం.

కర్కాటకం: నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. వాహన సౌకర్యం ఏర్పడింది గా! బంధు మిత్ర సమాగమం.

సింహం: రాజకీయంగా మేలుగాదు. ఏ పని సరిగా జరుగలేదని బాధపడుతాడు. కృషి లోపం లేకుంటే అంతా మేలే. వృత్తి రీత్యా అనుకూలమే.

కన్య: చెప్పక సహాయం చేసిన మిత్రులు చూపవస్తారు, విధి విరామం లేకుండా పని చేసినా లాభించదు. అదాయమున్నది. అనుకూలం మిత్ర సమాగమం.

తుల: ఒకే ఒక విషయానికై అధిక ప్రాకులాట, ఏందుకో ఏదీ శాశ్వతం కాదు. అనవసర శ్రమ లాభదాయకం గాదు, ఆదాయం లేక పోలేదు.

వృశ్చికం: వారితోనో వీరితోనో అభిప్రాయ భేదాలు రావచ్చు. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలు. ప్రయాణాలు కూడా అపటం శ్రేయోదాయకం, ధన లబ్ధి స్వల్పం.

ధనుస్సు: వృత్తి రీత్యా అనుకూలం. మాటకు మన్నన, గౌరవం లభ్యమవుతుంది. ప్రజా రంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. రాజకీయంగా మేలుగాదు. గ్రహస్తాయిగా !

మకరం: ఆదాయమున్నది. సర్వత్రా అనుకూలం. గ్రామాన అధికారం పెరుగుతుంది. వాహన నేకరణకు అనువైన దినం. గ్రహస్తాయిగా !

కుంభం: ఉద్యోగం కొరకు కొన్ని యత్నాలు చేస్తున్నారుగా అది, మీకు గాని, సంతానం కొరకు గాని చేసే యత్నాలు లాభదాయకం. ఆదాయమున్నది.

మీనం: రాజకీయంగా మేలుగాదు. మీ ప్రయత్నాలు లాభించవు. ప్రసిద్ధి గల వారి సంపర్కం లాభం, ప్రయాణాలు లాభదాయకాలు, గ్రహస్థాయిగా.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

"మహారాజశ్రీ మాయగాడు" ప్రారంభ సందర్భములో విజయబాపినీడు, బి. నాగిరెడ్డి, కృష్ణ. ఎల్. వి. ప్రసాద్ అట్లూరి రాధాకృష్ణమూర్తి

'మహారాజశ్రీ మాయగాడు' ప్రారంభం

సూపర్‌స్టార్ కృష్ణహీరోగా ప్రముఖ దర్శకుడు విజయబాపినీడు దర్శకత్వములో శ్రీనివాసా ప్రొడక్షన్స్ పతాకంపై అట్లూరి రాధాకృష్ణమూర్తి కొమ్మన నారాయణరావులు నిర్మిస్తున్న వినోదాత్మక కుటుంబ కథా చిత్రం "మహారాజశ్రీ మాయగాడు" షూటింగ్ జనవరి 21వతేది తదయం శారదా స్టూడియోలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో అత్యంత వైభవంగా ప్రారంభం అయింది. చలనచిత్ర పరిశ్రమ ప్రముఖులు శ్రీ ఎల్. వి. ప్రసాద్ క్లాప్‌కొట్టగా విజయా అధినేత శ్రీ బి.నాగిరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేయగా తొలిషాట్‌ను కథానాయకుడు కృష్ణపై చిత్రీకరించాడు. "దాపనను గురించి నీకెలాంటి దాటూ అక్కర్లేదు నీమనసు లోంచి నామనసులోకి చూపాలనుకో డెట్టాల్‌తోకడిగి లక్స్ సోప్‌తో లోపలి పారెన్ నెంటు కొట్టిన పవిత్రమైన మనసు కనిపిస్తుంది చూస్తావా" అని హీరోకృష్ణ శ్రీదేవిని ఉద్దేశించి చెప్పే డైలాగ్‌ను ముహూర్తపు షాట్‌గా దర్శకులు విజయబాపినీడు చిత్రీకరించారు. పాత్రికేయులంతా విజయబాపినీడు ఈ చిత్రం గురించి ముచ్చటిస్తూ "హీరో హీరోయిన్‌లు ఇద్దరికీ డబ్బుసంపాదించడమే ధ్యేయం. అందుకు ఎవరి రీజన్స్ వారికి ఉంటాయి. బోటల్‌గా కామెడీ బేస్‌తో వెరైటీ ఇన్గ్రిడెంట్స్‌లో తయారయిన సబ్జెక్ట్ ఇది" అన్నాడు.

సూపర్‌స్టార్ కృష్ణ - బ్యూటీక్వీన్ శ్రీదేవి జంటగా నటిస్తున్న ఈ చిత్రములో నూతన ప్రసాద్, పద్మనాభం, కోట శంకరరావు, వంకాయల, రోహిణి, బాలయ్య, ఇతర ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు.

జనవరి 21 నుండి 31, ఫిబ్రవరి 21 నుండి 29. మార్చి 21 నుండి 31 వరకు జరిగేమూడు షెడ్యూల్సులో నిర్మాణం పూర్తయ్యే ఈ చారిత్రానికి కథ, సంగీతం : శ్రీనివాసరావు.మాటలు కె. విశ్వనాథ్, రచనసహకారం : బాబూరావు, సింగీతం : రాజ్‌కోటి.



కెమెరా : వి.యస్.ఆర్. స్వామి.కళ : దిలీప్‌సింగ్, నృత్యాలు : తార, ఎడిటింగ్ : దర్శ, శ్రీనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్స్ : ఎణి, కామేశ్వరరావు, అసోసియేట్ డైరెక్టర్ : సరేష్, కో-డైరెక్టర్: రవీంద్రబాబు,ప్రొడక్షన్: ప్రకాష్. నిర్మాతలు : అట్లూరిరాధాకృష్ణమూర్తి, కొమ్మన నారాయణరావు. స్క్రీన్‌ప్లేదర్శకత్వం : విజయబాపినీడు.

రాబోయే కృష్ణ చిత్రాలలో పూర్తివెరైటీ చిత్రం అవుతుంది. ఈ మహారాజశ్రీ మాయగాడు.

— బి. ఎ. రాజు

శ్రీ అనఘాచిత్ర "ప్రొడక్షన్ నెం 1"

ప్రముఖ నిర్మాత వల్లభనేని లక్ష్మీదాసు శ్రీ అనఘాచిత్ర బ్యానరుపై ఈ జనవరి 21 నుండి ఓ పర్ఫెక్టర్ చిత్రాన్ని ప్రారంభించాడు.

శోభన్‌బాబు, మోహన్‌బాబు.కళ్యాణచక్రవర్తి, రంగనాథ్, శివకృష్ణ, ప్రభాకరరెడ్డి, కోట శ్రీనివాసరావు, చేలు, వీరభద్రరావు, రజని, వర్షశ్రీ, కాకినాడ శ్యామల. మరియు సత్యనారాయణ ముఖ్య తారాగణం.

మాటలు : జంధ్యాల. సంగీతం : కె.వి. మహదేవన్. కెమెరా : యస్. సుధాకరరెడ్డి. కళ : టి. నాగరాజు, కూర్పు :డి.వెంకటరత్నం,ప్రొడక్షన్: అక్కినేని శ్రీనివాసరావు, నిర్మాత : వల్లభనేని లక్ష్మీదాసు, దర్శకత్వం : శరత్.

—శ్రీనివాస్

కోవెలకుంట్లలో రంగవల్లుల పోటీలు, సంగీత విభావరి

కోవెలకుంట్ల, జనవరి 27 : స్థానిక సాహితీ సాంస్కృతికసంస్థ "కళా కుముద్వతి" ఆధ్వర్యమున స్థానిక ప్రభుత్వ జూనియర్‌కళాశాల ఆవరణలోసంక్రాంతి పండుగను పురస్కరించుకొని 14వ తేది స్త్రీలకు "రంగవల్లుల" పోటీ కార్యక్రమము ఏర్పాటు చేయబడినది. స్థానిక మహిళలు చాలామంది ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు.

ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానముచేయు కార్యక్రమము ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి.సుశీలమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది. సంక్రాంతి పండుగ ప్రాశస్త్యమును గురించి సంస్కృత పండితులు శ్రీమతి విజయలక్ష్మి వివరించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి శ్రీమతి జి. వెంకట లక్ష్మమ్మ బహుమతులను ప్రదానము చేశారు.

ఈ కార్యక్రమమును పురస్కరించుకొని ఆకాశవాణి గాయని శ్రీమతి విజయలక్ష్మి మరియు వారి సోదరులు "సంగీత విభావరి" గానకచేరి ఏర్పాటు చేయబడినది. కుమారి కె. రాధ, కె. గంటయ్య, శ్రీమతి విజయలక్ష్మి తమ గాన మాధుర్యముచే శ్రోతలకు వీనుల విందొనర్చి, సంగీత రసాంబుధి వోలలాడించారు.

కళా కుముద్వతి తదుపున శ్రీమతి విజయలక్ష్మి మరియు వారి సోదరులను సముచిత రీతిని సన్మానించారు.

శ్రీ వి. రామశేషయ్య వందన సమర్పణతో యీ కార్యక్రమము ముగిసినది.

జేతాపల్లె గ్రామ నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ వి. కోదండ రామిరెడ్డి

గుత్తి పట్టణంలో రు. 9 లక్షం వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆర్.టి.సి. బస్సు డిపోను డిస్ట్రిక్టు పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ కోనా రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. విజయరామారావు, రోడ్డు సభ్యుడు శ్రీ ఎన్.తులసీ రెడ్డి, కడప ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీ జె. అయ్యన్న, గుత్తి స్టేషన్ మేనేజర్ స్వామి తదితరులను చిత్రంలో చూడవచ్చు.

అధికారులురాని మండల సమావేశాలెందుకు

సూర్యాపేట, జనవరి 27 : అధికారులులేకుండాసమావేశాలనిర్వహించడమనవసరమని, సమాధానాలు చెప్పే వారు లేనపుడు సమావేశాన్నివాయిదా వేయడము చితమని దమ్మాంగూడెం సర్పంచ్ శ్రీ దోనపాటి గోపాల్ గట్టిగావాదించారు. "మోతె మండలం ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు శ్రీ బయ్యనారాయణ అధ్యక్షతన జరిగింది. రైతులకు సరఫరా చేసే నల్లిడీ ఎరువుల కేటాయింపునైఅధ్యక్షుడుశ్రీ నారాయణకు శ్రీ గోపాల్‌కు తీవ్ర వాగ్వివాదముజరిగినది. రెవెన్యూ అధికారులు తయారు చేసిన లిస్టులో నమోదయిన వారి పేర్లు, గ్రామములో లేని వారిపేర్లున్నాయని,సంబంధిత రెవెన్యూ అధికారులు లేక పోవడంవలన చర్చకు అవకాశము లేనందున, సమావేశాన్ని వాయిదా వేయాలని, శ్రీగోపాల్ వాదించారు. అధికారులు తయారు చేసిన లిస్టులు మార్చాలని ఆయన డిమాండు చేసాడు.

లిస్టు మొత్తము అవక తవకలుగా నున్నమాట వాస్తవమని, శకం భూమి లక్షకూడ నెంబర్లు వేసినారని, కొన్నవంట లకని ఎరువులు మంజూరు చేస్తే అవి కొన్నప్పటికిగూడ ఎరువులు సరఫరా కాలేదని అన్నారిగూడెం సర్పంచ్ శ్రీ జి.సుబ్బారావు తెలిపాడు. చనిపోయినవారి కోటాలో మంజూరయిన ఎరువులు వారు తీస్కొనలేదు కావున అవి అవసరమున్న వారికిఇవ్వాలని ఆయనకోరాడు. ప్రస్తుతం అర్హతగలవారికి ఎరువులుపంచి మిగతా వారికాపనచే దాగుంటుందని అధ్యక్షుడు శ్రీనారాయణసూచించాడు. కానిశ్రీగోపాల్ ఇందు కంగీకరించక లిస్టులు ఇంప్లిమెంటు చేసేటందుకు వీలులేదని, అధికారులు సరియైన సమాధానాలివ్వకపోతే తాము సర్పంచ్ పదవికి రాజీనామాఅయిన చేస్తామని బెదిరించాడు.

తండ్రి చనిపోయినప్పటికి అతని పేరుమీద పట్టా ఉండడంవలన, అతని పేరు వ్రాసినారని ఈ అవకతవకలు కలెక్టరుదృష్టికి పోయినవని, ఇందులో సర్పంయం ప్రమేయంలేదని అప్పుడే సమావేశానికి విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి శ్రీ మధుసూదన్‌రెడ్డి తెలిపాడు. తెలుగుదేశము పద్దతుదార్లకే బోర్లు వేస్తున్నారు, ఎరువులిస్తున్నారు, అనధికారులకోటావలనసామాన్య రైతులు నష్టపోయన్నారని శ్రీగోపాల్ వాదించాడు. తెలుగుదేశము హయాంలో ఈ విధమైన పంపిణీ అయినా జరుగుతున్నది కాని, కాంగ్రెసు హయాంలో ఆ మాత్రం సహాయము గూడ రైతులకందలేదని అధ్యక్షుడు సమాధానమిచ్చాడు.

నిరికొండలోని 18 బోరు బావులలో 10 పని చేయడం లేదని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని దూరపు మోటబావుల నుండి బిందెల మీద నీరు తీసుకువస్తున్నారని, ఉపయోగం లేని బోరు బావుల సామాన్లు తీసి వెడిపోయిన వాటికి చేసి బాగుచేయాలని నిరికొండ సర్పంచ్ శ్రీ వెంకట్రాంరెడ్డి కోరాడు. అన్నారిగూడెంలో పశువుల వ్యాధులు ఉధృతంగా ఉన్నందున డాక్టర్లను పంపాలని సర్పంచ్ శ్రీ సుబ్బారావు కోరాడు. అన్నారిగూడెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఎందుకాగిపోయిందోతెల్పాలని ఆయన కోరాడు. మోతె గ్రామములో మంచినీటి ఎద్దడి తీవ్రమగా నున్నదని, గ్రామములో బోర్లువేయాలని సర్పంచ్ శ్రీ యస్. రామచంద్రా రెడ్డి విజ్ఞప్తి చేశాడు. రావిపాడు గ్రామములో ఉన్న రెండు బోర్లలో ఒకటి పని చేయడం లేదని సర్పంచ్ శ్రీ కె. మైసయ్య తెలిపాడు. భూగర్భ కొత్తజీలు బోర్ల కొరకు స్థానిర్ణయం సరిగా చేయడం లేదని, వాడు సూచించిన పాయింట్లలో అనేక బోర్లు ఫెయిలవుతున్నాయని, కంట్రాక్టర్లు బిల్లు లెత్తుకున్నారు కాని, ప్రజలకు నీళ్ళు దొరకడం లేదని అన్నారిగూడెం సర్పంచ్ శ్రీ సుబ్బారావు అరోపించాడు. 4 నెలల నుంచి తమ గ్రామములో రక్షిత నీటి సరఫరా పథకము మోటాటు పని చేయనందున ప్రజలు గగ్గోలెత్తు న్నారని ఆయన తెలిపారు. నిరికొండ గ్రామములో ఎ.ఇ, ఎ.ఇ. యస్.ఇ.లు వి.డబ్ల్యు.యస్ పంప్ రూమునకు తలోకదగ్గర స్థల నిర్ణయం చేయడం వలన 5,6 వేల రూపాయలు ఇచ్చు అయినవికాని పని మొదలు కాలేదని సర్పంచ్ శ్రీ వెంకట్రాము రెడ్డి విమర్శించాడు. తమ గ్రామములోకి పోషక ఆహారము తెచ్చిన అధికారులు, తాము గ్రామములో ఉనప్పటికి తనకు తెలియకుండానే వంచినారని నామవరంసర్పంచ్ శ్రీ కె.రాంరెడ్డి అరోపించాడు. సర్పంచ్ లకేవిషయముతెల్పడంలేదని,తాముప్రజల ముందు అందువలన ఇబ్బంది పాలు కావంసి వస్తున్నదని తుమ్మలపల్లి సర్పంచ్ శ్రీ సత్యనారాయణరెడ్డి తెలిపాడు. మండలములోని గ్రామాలకుఎత్తిపోతల పథకము వివరాలు పంపామన్నాడు. పంపివ్వల్సిందిగా శ్రీ గోపాల్ విజ్ఞప్తిచేశాడు. మోతె గ్రామములో దోపిడీలు మంజూరైనప్పటికి, తాము లాంచనాలన్ని పూర్తిచేసి నప్పటికి మండల కార్యాలయమునుండి బి.సి కార్పొరేషన్‌కింతవరకు ప్రతిపాదనలు పంపలేదని సర్పంచ్ శ్రీ రామచంద్రా రెడ్డి తెలిపాడు. విద్యుత్ సిబ్బంది వైతులకు సహకరించడంలేదని, కనీసం స్థంబాలు పాతేటందుకు స్థంబముగూడ మాపడం లేదని మామిళ్ళగూడెం సర్పంచ్ శ్రీ యస్. భద్రయ్య విమర్శించాడు. కమ్యూనిటీ బావులకన్నింటికి కరెంటు ఇచ్చినారని శ్రీ గోపాల్ విమర్శించాడు. 19 బావులకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని, మిగతావాటికి కరెంటు సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ అధికారి శ్రీ యస్.డి. రఫీక్ తెలిపాడు. (కం)

మాటతప్పిన హరిశ్చంద్రుడు

కోవెలకుంట్ల, జనవరి 27 : సినిమాలలో సత్య హరిశ్చంద్రుని వేషము వాల్సిన మనమధ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు మాటతప్పి అసత్య హరిశ్చంద్రుడు అయ్యారని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కోవెలకుంట్ల సమితి యూనిట్ ప్రధానకార్యదర్శి శ్రీ వి. రామచంద్రరాజు విమర్శించాడు.

గుత్తిపట్టణంలో డిగ్రీ కాలేజి

గుత్తి, జనవరి 27: గుత్తిపట్టణంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కళాశాల స్థాపించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు గుత్తి శాసనసభ్యుడు శ్రీ. యస్ గాదిలింగప్ప తెలియజేశారు.

ప్రతి సంవత్సరం ఈ ప్రాంతం విద్యార్థులు దాదాపు 300 మంది డిగ్రీ చదువుకోసం కర్నూలు, అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి వంటి దూర ప్రాంతాలకు వెళ్తున్నారు. విద్యార్థుల కష్టాలను ప్రభుత్వంతో చర్చించి గుత్తిలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటుకోసం అనుమతిని సంపాదించామని శ్రీ గాది లింగప్ప తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతమైన గుత్తిలో కార్పస్ ఫండు లేకుండా ఈ ప్రాంతం అభివృద్ధికి గుత్తిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రితో పాటు ఉన్నత విద్యాశాఖ కార్యనిర్వాహకులతో కూడా చర్చలు జరిపినట్లు ఆయనపేర్కొన్నారు.

గుత్తిలో డిగ్రీ కళాశాల నెలకొల్పడానికి 10 ఎకరాల స్థలం, కార్పస్‌ఫండు కింద రెండులక్షలు, అధ్యాపకుల జీతభత్యాల కింద రెండున్నరలక్షల రూపాయలు బెడ్డించాలని ప్రభుత్వం అడిగినట్లు స్థానిక యం.ఎల్.ఎ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. జయవర ప్రసాదు తెలిపారు. కళాశాల యజమాన్యం వారు రెండున్నర లక్షల రూపాయలు కట్టడానికి సిద్ధంగా వున్నారని, కళాశాలకు చెందిన 39 ఎకరాల స్థలంలో పది ఎకరాలు ఇవ్వడానికి కూడా సంసిద్ధతను వ్యక్తంచేసినట్లు ఆయన చెప్పాడు. ప్రస్తుతం జూనియర్ కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్లు డిగ్రీకళాశాలలో బదులు పంపబడ్డారని అయన తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతం వారు ఎక్కువగా ఇతర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోవలసి వస్తున్నదని, దీని విషయమై ఒత్తిడి తేవడానికి మండల అధ్యక్షుడు శ్రీ ఏ. వెంకటరాముడుతో పాటు కళాశాల విద్యార్థులు కలసి అనంతపురం జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షునికి ఒక విజ్ఞాపన పత్రం అందజేయనున్నట్లు వారు తెలిపారు.

సొసైటీ అధ్యక్షుని రాజకీయ డ్రామా

యాదగిరిగుట్ట, జనవరి 27 : యాదగిరిగుట్ట గ్రామపంచాయతి మనిలె గుండ్లపల్లి గ్రామంలో ఒకవ్యాపారి సుమారు 30 కిలోల పామాలిన్ నూనె అక్రమంగా రవాణా చేస్తుండగా ఆ గ్రామానికి చెందిన ముగ్గురుయువకులు పట్టుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లోఅప్పగించారు. పట్టుబడ్డ ఆ యువకులు పామాలిన్ నూనె ఆదే గ్రామానికి చెందిన నిత్యావసర వస్తువుల వర్తకుడికాదేనని ఆరోపించారు.

ఆరోపణలుపురస్కరించుకొని మండల రెవిన్యూ ఇన స్పెక్టరు శ్రీ జి. దేవదానం, మండల సివిల్ సప్లయి అధికారి శ్రీ వెంకటయ్యలు గ్రామాన్ని సందర్శించి విచారణ జరిపారు.

విచారణ సందర్భంగా యాదగిరిగుట్ట ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ బత్తిని బాల్‌రాజ్ "బాక" డింగ్‌పై అనేక అరోపణలు చేశారు. ఆ క్రమంకు పాల్పడిన డీలర్‌ను సస్పెండ్ చేసి డీలర్‌షిప్‌ను తమసొసైటికి ఇప్పించ వలసిందిగా కోరారు.

సొసైటీ అధ్యక్షుడు శ్రీ బత్తిని బాల్‌రాజ్, అతని అనుయాయులు గతకొన్ని రోజులక్రితం తనను మేడుకోరిన నూనె, బియ్యం ఇవ్వవలసిందిగా చేస్తున్నారని డీలర్‌బాల్‌నర్సయ్య,అధికారులుచర్యలు చేసినట్లు విలేకరులకు తెలియపరిచాడు. అక్రమంగా రవాణా అవుతున్న పామాలిన్ నూనెను తనకు ఎలాంటి సంబంధం లేదని తనడీలర్‌షిప్‌ను ఎలాగైనా కాజేసి తనమనుషులకు ఇప్పించేందుకు దురుద్దేశంతో సొసైటీ అధ్యక్షుడు శ్రీ బత్తిని బాల్‌రాజ్ అక్రమరవాణానూనె తనకు అంటగడుతున్నాడని డీలర్ విమర్శించాడు.

ఈ విషయం మంగల రెవిన్యూ అధికారి శ్రీ భాస్కరాచారులును అడుగగా, నిత్యావసరవస్తువుల చట్టం 6-ఏ క్రింద కేసును విచారణ జరుపుతున్నామని, జిల్లా కాయింట్ కలెక్టర్ నిష్పక్షపాతంతో దీన్ని వుండగలందని ఆయన స్పష్టం చేశారు.



కర్నూలు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యాన జాతీయ యువజన వారోత్సవాలు సందర్భంగా అదోని డి. వి. ఆర్. డి. కార్యాలయంలో శ్రీ వివేకానంద జయంతి సందర్భంగా నెహ్రూయువ కేంద్రం కోఆర్డినేటరు శ్రీ కొండప్ప ప్రసంగిస్తున్న దృశ్యం. ప్రక్కనున్నవారు శ్రీ సి.యస్. మూర్తి, శ్రీ ఆన్ మైకేల్ (డి.వి.ఆర్.డి.)

జాతీయ యువజన వారోత్సవాలు

NATIONAL YOUTH WEEK CELEBRATIONS

NEHRU YUVA KENDRA, KURNOOL.

శ్రీమతి పాత్రికా సంపాదకత్వంలో వెలువడుతున్న 'హెల్త్ యాక్షన్' పంచికను గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి ఆవిష్కరిస్తున్న దృశ్యం. డా. సి. ఎం. ప్రాంకిన్ చిత్రంలో ఉన్నారు.

సుఖవ్యాధి! సుఖీభవ?

కలకత్తా, జనవరి 27 :

బస్తీలు బంగిపోవటం, కామోద్రేకాన్ని రెచ్చగొట్టే ఆదునిక స్వేచ్ఛా జీవితం, మితిమీరిన లాలస, ఇంటిదొడ్డు సుఖవ్యాధులకు దారి తీస్తున్నాయని ఇటీవల సర్వేవల్ల బయటపడింది.

ఇవిచాలక దారి పారిశ్రామికీకరణం, వార్తలు సునాయాసంగా అందటం, అధిక సంఖ్యాపల అనర్థ ఆర్థిక పరిస్థితి రోడయి సుఖవ్యాధులను ప్రజ్వలింప జేస్తున్నాయని కలకత్తా మెడికల్ కాలేజి లైంగికవ్యాధిశాఖ ప్రొఫెసర్ డా. అజిత్‌దత్తా అభిప్రాయపడ్డాడు.

అధిక జనాభా ఉన్న చైనా సుఖవ్యాధిని తుడిచిపారేసింది. 40 ఏండ్ల నుండి స్వేచ్ఛాయుత జీవనం సాగిస్తున్న ధారవదేశం ప్రజలకు ఈ నికృష్టవ్యాధి రాకుండా చేయలేకపోతోందని అయన వివరాం వ్యక్తం చేశాడు. చైనా మెడికల్ కాలేజీలో అనలు ఈరోగ్యే ఎత్తేశారట.

సుఖవ్యాధి చికిత్సకు శిక్షణ పొందిన డాక్టర్లు కావాలి. జనరల్ ఫిజీషియన్లు, నకిలీ డాక్టర్లు అంతగా పనికిరాదు. విదేశాల్లో ఈరోగలక్షణాలను పసికట్టే ప్రత్యేక అస్పత్రులు ఉన్నాయి. ఈ దేశంలో అటువంటి సదుపాయాలు లేక పోవడంవల్ల రోగులకు జబ్బు పూర్తిగా వదలకావటం లేదు. కొంతమందికి అసలే కుదరటంలేదు.

సుఖవ్యాధిగ్రస్తులకు సాంఘికంగా, మానసికంగావచ్చేకష్టాలుకూడాఉన్నాయి. సుఖ వ్యాధులో వివిధ రకాలుకలిసి మొత్తం 12దాకా పెరిగాయి.

అసలు రోగనిరోధక, ప్రత్యేక వైద్య సదుపాయాలు తగినంతగాలేవు.

అన్నిటికంటే ముఖ్యం రోగ నివారణ. వ్యాధి సంక్రమించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగినంత ప్రచారంలేదు.

అస్పత్రులలోని వెనిరల్‌డిసీస్ డిపార్టుమెంటులో వారం రోజులపాటు కొత్త డాక్టర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డా. దత్తా సూచించారు.

EDUCATIONAL

ఆర్‌ఎంపి మెడికల్‌రిజిస్ట్రేషన్/ఫార్మాసిస్ట్/డెంటిస్ట్/MRSH (London) కవడుపండి. VirendraSaxena Sagarpur New Delhi-46

EDUCATIONAL

MAMS/DAMS/LIMS/RMP/MLT డాక్టర్ల శిక్షణ వివరములకు రెండు 50పైసాస్టాంపులుపంపండి. IM.M.W.S, CHILAKALURIPET-522 616

మిలిటరీఇంజనీర్‌సర్వీసెస్

విశాఖపట్నంపద్ద రిషా(RAIO) నకు సర్వీసర్ ఏర్పాటుచేయుటకై కెండరు ఆహ్వానించబడుతగినవరగతికిచెందిన కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులను కమాండర్‌వర్క్స్ ఇంజనీర్స్, స్టేషన్ రోడ్, వాల్తేరు ఎల్.ఎస్. విశాఖపట్నం-4 వారిచే 6-2-88 నాటికి కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 1-53 లక్షలు. దరావత్తు రు. 3850 వివరాలకు తేది 3-2-88 నాటి ఇండియన్ డ్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (2455) 87

అతిసారవ్యాధి ఉధృతి

మిర్యాలగూడ జనవరి 27 :

మిర్యాలగూడ త్రిపురారం మండలాల పరిధిలోని అనేక గ్రామాలలో అతిసార వ్యాధి ఉధృతంగా వ్యాపించినట్లు తెలిసింది. ఇటీవల మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలోని లావూరి నాయక్ తండాకు చెందిన 8 మంది గిరిజన మహిళలు, పిల్లలు అతిసార వ్యాధితో స్థానిక ప్రైవేటు అస్పత్రిలో చేరారు.

త్రిపురారం మండలంలోని హర్యా తండాకు చెందిన ఇద్దరు గిరిజనులు అతిసార వ్యాధితో మరణించినట్లు తండా వాసులు తెలిపారు. త్రిపురారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టరు లేనందున సకాలంలో చికిత్స లేక ఆ ఇద్దరు మరణించారని వారు తెలిపారు.

సాధారణంగా వర్షాకాలంలో వచ్చే అతిసారవ్యాధి చలికాలంలో ఉధృతం కావడం, దానికితోడు ఆరోగ్య వైద్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోనక పోవడంతో ప్రజలు భయపడుతున్నారు.

ఉధృతంగా వ్యాపిస్తున్న అతిసార వ్యాధిని అరికట్టడానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లాయువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి.రాపురెడ్డిగయ్య, స్థానిక డివిజన్ సి.పి.ఎం. నాయకుడు శ్రీజూలకంటిరంగారెడ్డి, తె.దే. పార్టి మండల అధ్యక్షుడు శ్రీ తొన్నలగడ్డ రంగారెడ్డి వేర్వేరు వినతి పత్రాలలో జిల్లా ఆరోగ్యవైద్య శాఖ అధికారిని కోరారు.

త్రిపురారం మండల సర్వసభ్య సమావేశం

ఇటీవల సభవించిన రుపాన్లు, ఎంతో కాలంగావున్న అనావృష్టివలన నష్టపోయిన త్రిపురారం మండలం రైతులకు నష్టపరిహారం కల్పించాలని మండల సర్వసభ్య సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

వివిధ బ్యాంకులు రైతులకిచ్చిన అప్పులపై వంటల భీమావత్కరక్రింద 15శాతంవరకు కోనవిధించి మంజూరు చేశారని అయితే పంటలు 80శాతం దెబ్బతిన్నా నష్టపరిహారం చెల్లించలేదని చెన్నాయిపాలెం సర్పంచ్ శ్రీ లక్ష్మయ్య అన్నాడు.

సాగర్ ఎడమకాల్వ ఆయకట్టు ప్రాంతంలో దాదాపు 60శాతం బరీప్ పంటలో నష్టం వాటిల్లిందని, ఆయకట్టేతర ప్రాంతంలో అనావృష్టివల్ల పంటలు అసలే చేతికిరాలేదని త్రిపురారం సర్పంచ్ శ్రీ అనుముల మల్లారెడ్డి అన్నాడు. మండలంలోని 11 గ్రామాల్లో తీవ్రంగా కరువువున్నందున రైతుల రుణాలపై వడ్డీ మాఫీచేయాలని పూసలపాడు సర్పంచ్ కోరాడు. మండలంలోని పలు గ్రామాల్లో కలరా వ్యాపిస్తున్నందున వెంటనే మందులు సరఫరాచేయాలని సమావేశం కోరింది.

మిర్యాలగూడాలో ఆత్మహత్య

పట్టణ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే పోలీస్‌కానిస్టేబుల్ శ్రీ యం.ఎ. మాలిక్ (30) ఎలుకల మందు తిని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం పోలీస్‌స్టేషన్‌లో హాజరయి, తిరిగి ఇంటికివెళ్ళి సెల్ఫోజ్ అనే ఎలుకల మందు తిన్నాడని, అయితే వెంటనే స్థానిక ప్రయివేట్ హాస్పిటల్ తీసుకు వెళ్ళారని తెలిసింది. వివరం కక్కించేందుకు డిప్యూటి సివిల్ సర్జన్ శ్రీ కృష్ణమూర్తి శాయశక్తులా కృషిచేశాడు. అయినా పరిణం దక్కలేదని మరణించాడని పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. జనార్దన రెడ్డి తెలిపాడు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని ఆయన చెప్పాడు.

మరణించిన మాలిక్‌కు ముగ్గురుపిల్లలు, భార్య ఉన్నారు. పోస్టుమార్టం అనంతపురం శవాన్ని బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

సింహాల షికారు

రాజకోట, జనవరి 27 :

గిర్‌అభయారణ్యంలో వుండవలసిన 11 సింహాలు ఒకేసారి గుంపు కట్టి షికారుగా బయటకు వచ్చి జునాఘడ్ జిల్లాలోని 'విసవందర్' పట్టణం సమీపంలోని ఒక కొండపై దర్శనమిచ్చాయట.

పట్టణంలోని ప్రజలంతా తమ ముంగిట కొచ్చిన యీ సింహాల షికారును చూసి ముక్కునవేలేసుకున్నారట. తరువాత అభయారణ్యం అధికారులు వచ్చి వాటిని మళ్ళీ అడవుల్లోకి తోలేశారను కోండి. దాంతో కథసుఖాంతమైంది.

అంతే అడవిలో వుండే యీ సింహాలు బయటకెందుకు వచ్చాయి అని విచారిస్తే అడ్డుఅదుపు లేకుండా అడవులను నరికేయడం ఒక కారణమైతే గత మూడు సంవత్సరాల నుండి ఆ ప్రాంతంలో వర్షాలు పడక పోవడంతో ఆహారం, నీరు కరువై బయటకు వచ్చి పుంటాయని మరో కారణం నెలికి వచ్చాయి.

పోలియో బాధితులకు కొత్త 'వరం'

జైపూర్, జనవరి 27 :

ప్రముఖ ఎముకలవైద్య నిపుణుడు డా. పి. కె. సేథి అధ్యక్షతలోనివారి కోరక బృందం పోలియో వాత పడ్డవారికి ఉపకరించే ఒక కొత్త పాదరక్షను రూపొందించింది.

పోలియోకుగురయినవారిమోకాలిచిప్పలు బలహీనంగా వుంటాయి. నేలపై కాలు మోపినపుడు శరీరపు వత్తిడిని అవి తట్టుకోలేవు. అయితే యీ కొత్త పాదరక్ష వలన అవి ఆ వత్తిడిని తట్టుకోగలవు.

జాంబోజా స్మారక ఆసుపత్రిలో పరిశోధనలజరిపిన ఈ బృందం ఇప్పటికి 200 మంది పోలియో బాధితులకు చికిత్స చేసిందని, వారిలో 85 శాతం వరకు నయమైందని ఆసుపత్రి వైద్యవిభాగ సలహాదారు శ్రీ వి. ఎల్. కపాలర్ తెలియజేశారు.

అధికంగా చెరకు పండించాలి

నందికొట్కూరు, జనవరి 27 :

రైతులు విరివిగా చెరకును పండించి నంద్యాల చక్కెర ఫ్యాక్టరికి పూర్వపు వైభవాన్ని తెచ్చేందుకు కృషిచేయాలని ఎం.పి శ్రీ మద్దూడి సుబ్బారెడ్డి తెలిపాడు. పాడుమందాల గ్రామంలో ఏర్పాటైన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. నంద్యాల చక్కెర ఫ్యాక్టరీ దాగా పని చేసేందుకు గాను విరివిగా చెరకును పండించే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందచేస్తుందని అన్నాడు. పాడుమందాల గ్రామంలోని చెరువు దాపున క్రింద చెరకు పండించాలని కోరాడు. ఎకరానికి మూడు టన్నుల విత్తనం సబ్సిడీ రూపంలో అందచేస్తామని ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నారాయణ తెలిపాడు అలాగే కొంత ఎరువులను ఉచితంగా ఇస్తామని జనవరి ఫిబ్రవరి నెలలు చెరకు పంటకు అమూల్యమైన పని అయన తెలిపాడు. తూడిచెర్ల మండలకట్ట తలుపుడిపి గ్రామాల్లోని రైతుల సమావేశంలో శ్రీ రెడ్డి పాల్గొనాడు.

త్వరలో నాల్గు అనుబంధ సంస్థలు : వి.పి. సింగ్ ప్రకటన

లక్నో, జనవరి 27 :

జనమోర్చా ఉద్దేశ్యాలను, అభిప్రాయాలను ప్రజలలోనికి తీసుకు వెళ్ళడానికి, ప్రజల మద్దతును మరింత పటిష్టపరచుకోవడానికి నాల్గుఅనుబంధ సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు జనమోర్చా అధ్యక్షుడు శ్రీ వి.పి. సింగ్ పత్రికల వారికి చెప్పాడు.

ఈ నాల్గుసంస్థలు యువత, మహిళ, రైతు, కార్మికులు అన్న నాల్గు వర్గాలకు సంబంధించి వుంటాయని, వీటిని రానున్న రెండు మాసాలలో ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పాడు.

26 నుండి అభివృద్ధి కార్యక్రమాలు

నర్సాపూర్ జనవరి 27 :

నర్సాపూర్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వం మండల వార్షికోత్సవం సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు ఈ నెల 26 నుండి 31 వరకు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపాడు. నర్సాపూర్ టౌన్ హాలులో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయి. 21నుండి25 వరకు జరగవలసిన కార్యక్రమాలు పరిహద్దుగాంధి మృతి వల్ల వాయిదాపడినాయని కలెక్టరు ప్రకటించారు. (కం)

బావిలో పడిన వ్యక్తి మృతి

నుంగనూరు, జనవరి 27 :

నల్లగొండ జిల్లా అర్వపల్లి మండలం నాగారం గ్రామంలో చిప్పనపెల్లి వెంకయ్య అనే 8 ఏండ్ల అబ్బాయి ఈత కోసమనిరో ఈతకుంటను మేపడానికి వెళ్ళి దప్పికలో బావిలో దిగగా కాలు జారి బావిలో పడి మరణించినట్లు అర్వపల్లి ఎస్.ఐ. శ్రీ లూహాడల్లా తెలిపాడు. శవాన్ని పంచనామా చేశామని శ్రీ లూహాడల్లా చెప్పాడు.

డాక్టర్ బదిలీకై డిమాండ్

ఆలూరు జనవరి 27 :

ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో దిన దినానికి లంచాలు అడగటంవల్ల ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కిటుకేసు ఆరోపించాడు. కాంపౌండర్ ఆలూరుకు చెందిన క్రియ వ్యాధి పీడితుడు బపన గౌడు వద్ద లంచం అడిగి మందులు ఇవ్వాడని ప్రభుత్వం ఉచితంగా మందులు రోగులకు ఇవ్వాలని ఆదేశాలు ఇస్తే లంచం పుచ్చుకుని మందులు ఇస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశాడు. డాక్టరు కూడావినయం పెంచను, వృద్ధాప్య పింఛన్లు పొందే వారివద్ద ఫారాంపైవంతకం చేయాలన్నా 5నుంచి 10 రూపాయల దాకా మామూలు అడుగుతున్నారని, వైద్య సిబ్బంది అక్రమ వర్తల వల్ల రోగులు ఆస్పత్రికి వెళ్ళాలంటే జంకుతున్నారని డి.వై.ఎస్.ఐ. మండల కార్యదర్శి శ్రీ కంపాటి ఒక ప్రకటనలో విమర్శించారు. డాక్టర్‌ను బదిలీ చేయాలని కోరుతూయువజనకాంగ్రెస్ డి.వై.ఎస్.ఐ.ఎస్.ఎస్.ఐ. పేర్వేరుగా ప్రదర్శనలు జరపాలని నిర్ణయించుకున్నాయి. డాక్టర్‌చర్యలపట్ల విరసన తెలుపుతూఎం.ఎస్.ఎ.కు జి.వి.ప్ర. చేర్మన్ శ్రీ మసాల ఈరన్నకు అనేకమంది ప్రజలు వినతి పత్రాలు ఇచ్చారు. (కం)

సర్పంచ్ సస్పెన్షన్

మండలకేంద్రమైన అప్పరి గ్రామ సర్పంచ్ శ్రీవిదుపాక్షరెడ్డిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉప సర్పంచ్ మునెయ్య ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

1986లో డ్రైనేజీ నిర్మాణ విషయంలో సర్పంచ్ విదుపాక్షరెడ్డి అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణల మేరకు కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ ఎం.సాహూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా అప్పరి మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణ స్థలం విషయంలో సర్పంచ్ ఉద్దేశపూర్వకంగా కోర్టులో స్టేఆర్డర్ తీసుకుని రావడం వల్ల రహదారి నిర్మాణం స్థంభించిపోయింది. కాగా అనవసరంగా కోర్టు ద్వారా స్టేఆర్డరు తెచ్చి నిర్మాణాన్కి ఆటంకం కల్పించాడన్న కక్షకొద్దీ ప్రత్యర్థివర్గం వారు సర్పంచువిదుపాక్షరెడ్డిని సస్పెండ్ చేయించడానికి గట్టి ప్రయత్నాలు చేశారని సర్పంచ్ అనుచరులు అన్నారు.

ఢిల్లీకి రాష్ట్రపతిపత్తి వివాదం

న్యూఢిల్లీ, జనవరి 27 :

కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీకి రాష్ట్ర హోదా యివ్వాలా వద్దా అన్న ప్రశ్నలన్నిటా దశాబ్దాలనుండి నలుగుతోంది. ప్రస్తుతం రాజకీయ పక్షాలు, పరిపాలనా నిపుణులు దీన్నిగురించి తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

గణతంత్ర రాజధాని దేశపు రాజధాని కేంద్ర ప్రభుత్వం అధికారంలో వుంటాయి, చేట రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా దృష్ట్యా నగరానికి రాష్ట్రం హోదానిచ్చి ప్రజా ప్రతినిధుల చేతికి అధికారం అప్పగించాలా అనేదే ప్రధాన సమస్య.

గత నాల్గు దశాబ్దాల నుండి కేంద్ర అధికారం, పరిమిత అధికారులు గల పెరిఫెరియల్ ప్రభుత్వ అధికారం రెండూకలసి కొనసాగుతున్నాయి. అయితే యిది అనుకున్న ఫలితాలనీయలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పరిపాలనా సంస్కరణల కమీషన్ 1970 ప్రాంతంలో సమర్పించిన ఒక నివేదికలో కేంద్ర, పెరిఫెరియల్ ప్రభుత్వాలు, నగర పాలక సంస్థ, ఎన్.డి.ఎం.సి. కంటోన్మెంట్ బోర్డు, ఢిల్లీ అభివృద్ధి సంస్థ అధికారులతో కూడుకున్నసగరపాలనాసంస్థ అనుకున్నంత పటిష్టంగా పనిచేయడంలేదు అని అభిప్రాయం వ్యక్తంచేసింది.

ఈ గందరగోళ పరిస్థితి తీవ్ర స్థాయికి చేరుకోవడం వలన, పట్టణ జనాభా విపరీతంగా పెరిగిపోవటం వలన కేంద్ర ప్రభుత్వం యీ సమస్య పరిష్కారానికి సర్కారియా కమిటీని నియమించింది. ప్రతివక్షాలన్నీ ఢిల్లీకి ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించాలని ఏకగ్రీవంగాకోరుతున్నాయి.

952-55 ల మధ్య ఢిల్లీకి కొంత పరిమిత రాష్ట్ర హోదా కల్పించడం జరిగింది. ఈ మేరకు ఒక మంత్రి వర్గం కూడా ఎన్నుకోబడింది. దానికి ముఖ్యమంత్రిగా వున్న శ్రీ చౌధరి బ్రహ్మ ప్రకాష్ 'దేశంలో కెల్లా ఢిల్లీ పరిపాలనే అధ్వాన్నంగా వుంది' అని అన్నాడు.

ఢిల్లీకి, వాషింగ్టన్‌కు యీ విషయంలో పోలిక లేదని ఎందుకంటే, వాషింగ్టన్ ప్రత్యేకంగా రాజధానిగా మాత్రమే నిర్మితమైందని, కాని ఢిల్లీ పురాతనమైన చారిత్రక నగరమని అయన అన్నాడు. చెన్నై, అహ్మదాబాద్ నగరాలు 'అదేకాలానికి రాష్ట్ర హోదానే కలిగి వున్నాయని అయిన వివరించాడు.

ప్రస్తుతం మనం అనుసరిస్తున్న రాజ్యాంగం ప్రకారం ప్రజలకు అధికారంఅప్పగించవలసినంత జ్ఞానసమతుల ఏర్పాటు చేయటమే శరణ్యమని అయన అన్నాడు.

ఈ సమస్యపై కొత్తగా సంప్రదింపులు నియమించవలసిన పనిలేదని, కేంద్రం కొన్ని అధికారాలను వదులుకోవడానికి ఎప్పుడు సిద్ధమైతే అప్పుడు ఢిల్లీకి రాష్ట్ర హోదా కల్పించవచ్చునని అయన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

కళాశాల విద్యార్థుల ఎన్. ఎస్. ఎస్. శిబిరం

నల్గొండ, జనవరి 27 :

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు జాతీయ సేవా పథకం, పరిశోధన ప్రత్యేక శిబిరంలో భాగంగా 10 కి.మీ. దూరంలో వున్న చెందెంపల్లిలో 10 రోజులపాటు గడిపారు.

ఈనెల 16 నుండి 25 వరకు శిబిరంలో గడిపిన యీ విద్యార్థులు 1.6 కి.మీల పొడవు వున్న అప్రోచ్ రోడ్డును పని చేశారని, పాఠశాల, దేవాలయం అవరణలను బాగు పరిచారని, విద్యా విషయక, పరిశోధనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. సూర్యకాంత్ తెలియజేశారు.

కర్నూలు జిల్లా ఆలూరు పట్టణంలోని చెరువు గట్టుపై మొక్కలు నాటుతున్న సర్పంచి శ్రీ వి. నాగరాజు, ఆలూరు మండలాధికార్యనిర్వహణాధికారి శ్రీ జగన్నాథం.



అంతర్వేది ఆలయ దృశ్యం

అంతర్వేది కల్యాణోత్సవాలు

రాజోలు, జనవరి 27 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిచెందిన పవిత్ర పురాతన దేవాలయములలో, సాగరసంగమ క్షేత్రములలో అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం ప్రధానమైనదిగా పరిగణింపబడుచున్నది. ఈ క్షేత్రములో శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారు క్షేత్రజ్ఞుడుగా, శ్రీ పరంకంతేశ్వరస్వామి క్షేత్ర పాలకుడుగా శ్రీ ఆంజనేయస్వామి క్షేత్ర పరిపాలకుడుగా ఉన్నందున ఈ క్షేత్రము వైకాదైత విశిష్టాద్వైత త్రిమతముల వారికి పుణ్యక్షేత్రమై అలరారుచున్నది. ఈ అంతర్వేది క్షేత్రము తూర్పుగోదావరి జిల్లాకు చిట్టచివరిగా రాజోలు తాలూకాలో గోదావరినదీపాయపైన పశ్చిమాన సాగరసంగమం దగ్గరలో ఉన్నది. ఇదంతా రాజోలుమండి బస్సులలో నూ, పశ్చిమగోదావరి లాంచీలమీద మన ప్రయాణసౌకర్యములు ఉన్నవి. ఇదంతా ప్రతీసంవత్సరం మాఘ శుద్ధ సప్తమి లగాయితు పౌర్ణమివరకూ తీర్థమహోత్సవములు వైభవంగా జరుగగలవు. లక్షలాది భక్తులు దశమినాటి రాత్రి కళ్యాణ మహోత్సవము, ఏకాదశినాటి ఉదయం సముద్రస్నానము, వైనదర్శనము మొదలగు అంతరాలు ప్రభుత్వ ఇలాఖాలో భద్రపరచబడియున్నవి. ఈ స్వామి కి కుమారుడు 850 యకరాలతూమి ఉన్నా



అంతర్వేది ఆలయ విమాన గోపురం

అతిక్రమణవలన్లో లక్షలదిరూపాయల బకాయిలో ఏర్పాటు శీతలము నిత్య దూపదీపనైవేద్యములకు ఇబ్బంది కలుగుచునేయున్నది

ముఖ్య విశేషములు

తీర్థమునకు విచ్చేయు భక్తులకు అన్నదానములవారికి చేర్పాటు సత్రముల ద్వారా ఏటా సుమారు 2,3 లక్షలమందికి అన్నసత్రములో భోజన సదుపాయము కల్పించుచు ఇరవఐదుగు మ్యూనిసిపలు పాంటూరు రాజులు దశమినాటి రాత్రి లగాయతు పౌర్ణమి వరకూ అలయ శిఖరముపై ప్రత్యేకంగా నిర్మించబడిన వేదికపై మంత్రిగారో కొన్నిరత్నాల ఆభరణాలతో అలంకరించి పూజలు జరుపుట, భక్తులు ఈ దివ్యదర్శనం చేసుకొని కానుకలుగానమర్పించబడినట్లనవేలాది రూపాయలతో దేవస్థానంవారికి లభించుటవోవిశేషం. పాంటూరువారేకాన్ని ఐస్తాం దిన్యుమను అన్నపూగావండించి నైవేద్యంగా అన్నవర్తనం పోని దానిని నైవేద్యముగా చెల్లించి వీరలకు వంచిపెట్టుట మరియొక విశేషము.

భక్తులకు ఆలయం ఎందర్శన, టూరిస్టులకు సముద్రతరంగములు, లైట్ హౌస్, నదీ సాగర సంగమం లోని అన్నచెట్లెరిగట్టు దృశ్యములు ఆహ్లాదము కలిగించగలవు. దేవస్థానంవారిగెస్టుహౌస్, యాత్రికుల కాటేజీ, తిరుపతి దేవస్థానం వారి సత్రం యాత్రికులకు వసతి సౌకర్యము సమకూర్చగలవు.

మూంబిరాట్

హ్నం జరిగే రథోత్సవము (ఈ నెల 28, 29 తేదీలలో) తిలకించెదరు. పౌర్ణమినాటి చంద్రతీర్థమునకు వేలాది మంది భక్తులు విచ్చేయుదురు. పడ్డపాగరాల యాత్రలో అంతర్వేది అవధి.

ఆలయనిర్మాణము ఆధిపత్యము

ఆదిశేషవదాను అనేగొల్ల శ్రీలక్ష్మీ నరసింహస్వామికి కర్రతోగుడికట్టించినట్లు, తదుపరి మొగల్తూరురాజు రంగరాజప్రభువు కట్టించిన ఆలయం శిథిలమైపోగా కొవనాడి కిష్టప్పఅనేఅగ్నికులక్షత్రియుడు ఆలయపునర్నిర్మాణముజరిపినట్లు చరిత్రాధారములు ఉన్నవి. కిష్టప్ప విగ్రహం నేటి ఆలయ గోడలో ప్రతిష్టించబడియున్నది. తదుపరి దేవదాయ ధర్మాదాయ శాఖ తమ ఆధీనము లోనికి తీసుకొని నేటి విస్తీర్ణ దేవాలయ నిర్మాణము జరిపిరి. మొగల్తూరు రాజవంశీయులే తంతపారం పర్యాదర్శకర్తలుగా కొనసాగుచున్నారు. 16 అర్చక కుటుంబాలు అర్చనలు జరుపు చున్నారు.

ఆభరణములు

శ్రీ లక్ష్మీ నృసింహస్వామికి కోట్లు విలువచేసే కిరీటము సువర్ణ ఆభరణములు ఉన్నప్పటికీ అజహ్వేరస్వామి ఆలంకరణకు వినియోగించబడక భాజాలు ప్రభుత్వ ఇలాఖాలో భద్రపరచబడియున్నవి.

ముఖ్య విశేషములు

తీర్థమునకు విచ్చేయు భక్తులకు అన్నదానములవారికి చేర్పాటు సత్రముల ద్వారా ఏటా సుమారు 2,3 లక్షలమందికి అన్నసత్రములో భోజన సదుపాయము కల్పించుచు ఇరవఐదుగు మ్యూనిసిపలు పాంటూరు రాజులు దశమినాటి రాత్రి లగాయతు పౌర్ణమి వరకూ అలయ శిఖరముపై ప్రత్యేకంగా నిర్మించబడిన వేదికపై మంత్రిగారో కొన్నిరత్నాల ఆభరణాలతో అలంకరించి పూజలు జరుపుట, భక్తులు ఈ దివ్యదర్శనం చేసుకొని కానుకలుగానమర్పించబడినట్లనవేలాది రూపాయలతో దేవస్థానంవారికి లభించుటవోవిశేషం. పాంటూరువారేకాన్ని ఐస్తాం దిన్యుమను అన్నపూగావండించి నైవేద్యంగా అన్నవర్తనం పోని దానిని నైవేద్యముగా చెల్లించి వీరలకు వంచిపెట్టుట మరియొక విశేషము.

భక్తులకు ఆలయం ఎందర్శన, టూరిస్టులకు సముద్రతరంగములు, లైట్ హౌస్, నదీ సాగర సంగమం లోని అన్నచెట్లెరిగట్టు దృశ్యములు ఆహ్లాదము కలిగించగలవు. దేవస్థానంవారిగెస్టుహౌస్, యాత్రికుల కాటేజీ, తిరుపతి దేవస్థానం వారి సత్రం యాత్రికులకు వసతి సౌకర్యము సమకూర్చగలవు.

ఉపాధ్యాయుల హెచ్చరిక

అనంతపురం, జనవరి 27

ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయుల సమస్యలను తీర్చమని ఎన్ని విజ్ఞప్తులు చేసినా పరిణం లేకపోవడంతో ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తున్నదని జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ సర్కిల్ మున్సిపల్ కమిషనర్‌ను హెచ్చరించింది ప్రత్యక్ష చర్యలో భాగంగా వచ్చేనెల 6 నుండి ధర్నా, నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది.

హెచ్చరించినా ఆపని మానబోము

టోక్యో, జనవరి 27 :

పొగత్రాగే వారినిఅలవాటు నుండి దూరం చేయడానికి ప్రపంచం నలుమూలలా ప్రయత్నాలు జరుగుతూనే వున్నా పొగత్రాగే వారు ఆపని చేస్తూనే వున్నారు.

అన్ని సిగరెట్ల పెట్టెలపై పొగత్రాగుట ఆరోగ్యానికి హానికరం అంటే ప్రకటనలు కనిపిస్తాయి.

టి.వీలో చూస్తూనే వుంటాడు. మనదేశంలో బస్సులన్నిటిలో కనిపిస్తుంది. అయినా యీ అలవాటును అరికట్టలేక స్తూనున్నాడు. చట్టాలున్నదా చేతాడు దీనిని అదుపులో పెట్టడానికి.

రష్యా ఆస్ట్రేలియా వి మానాల్లో పొగత్రాగటం పూర్తిగా 'నిషిద్ధం' పైపీరియా నుండి మాస్కోదు9గంటల ప్రయాణం. అయినా ఆ విమానంలో పొగా అనుమతించడు. అలానే నిద్ర నుండి పెట్టుకు అడుగంటలప్రయాణం కూడా.

అలానే మాస్కోలోని రెడ్‌స్క్వేర్‌లో కూడా పొగత్రాగడం నిషిద్ధం. న్యూయార్క్ లగో రాంకశాయం అత్యంత భద్రత పాటాడు. ఆయన గౌరవార్థం అక్కడ దీనిని నిషేధించారు.

అమెరికాలో లాస్‌ఏంజలస్ దగ్గ ఉన్న బెవర్లి కొండలపై అన్ని రెస్టరెంట్లలోను పొగత్రాగడం నిషేధించారు. సాన్‌ఫ్రాన్సిస్కోలో కూడా యీ నిషేధం వుంది. న్యూయార్క్‌లో రానున్న ఏప్రిల్ నుండి యీ నిషేధం అమలులోకి వస్తుంది.

అన్ని దేశాల్లోయిలాటట్టాలుచేస్తున్నా, సూచనలు, ప్రకటనలు చేస్తున్నా యీ సంవత్సరం అమెరికా ఎగుమతులు ఎప్పటికంటే పెరిగాయట.

వివాహం

బొంబాయి వాస్తవ్యులు, ఫారెస్ట్ మార్కెట్స్ కమీషనర్ డైరెక్టర్ శ్రీ కె. చి.చలపతిరావు జ్యేష్ఠకుమారుడు చి.కృష్ణరావుకు, విశాఖపట్టణం వాస్తవ్యులు, విశాఖ రిటైర్డ్ హెడ్.సి.ఎల్. మేనేజర్ శ్రీ కె. తిరుమలేశ్వరరావు ద్వితీయ పుత్రికచి.సౌ.నాగలక్ష్మీ దేవికి వాల్తేరులో ఆంధ్రయూనివర్సిటీవారిశ్రీవేంకటేశ్వర ప్రార్థనా హాలులో ఈ నెల 25న తరవుదం 9.49 గంటలకు వివాహం జరగింది. పలువురు బంధుమిత్రులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆయుర్వేద పి. జి. కోర్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 27 : విజయవాడలో ఆయుర్వేదం పి.జి. కోర్సులో త్వరలో ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్య శాఖల మంత్రి డా. దగ్గుబాటి వెంకటేశ్వర రావు వెల్లడించారు.

డి. 26 లక్షల వ్యయంతో నిర్మాణమైన ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల భవనాన్ని మంగళవారం ప్రారంభోత్సవం చేస్తూ, భవనాలు ఎకాలంలో నిర్మూరించిన రోడ్లు, భవనాల శాఖ వారిని ఆయన అభినందించారు.

తరంగల్లు, కడప కళాశాల భవనాలను కూడా మంజూరు చేసాము, దీనితో రాష్ట్రంలోని దేశీయ వైద్యరంగానికి చెందిన ఏడు కళాశాలలకు స్వంత భవనాలు ఏర్పడినట్లయింది అని ఆయన అన్నారు.

గత ఏడాది 202 ఆయుర్వేదం, 180 హోమియో, 69 యునాని డిస్పెన్సరీలు అదనంగా ప్రారంభించామని, దేశీయ వైద్య రంగానికి ఈ ఏడాది దాదాపు రు. 8 కోట్లు కేటాయించగా, వచ్చే ఏడాది ఈ మొత్తాన్ని మరికొంత పెంచుతామని ఆయన అన్నారు.

ఈ రంగంలో పూర్తిస్థాయి చేరేందుకు 34 కాలేజీలు అవసరంకాగా, 13 కాలేజీలు ప్రారంభం అయ్యాయని ఆయన చెప్పారు.

డిస్పెన్సరీల్లో పేనివారిని తొలగించే కార్యం చేస్తామని, పబ్లిక్ సర్వీసు కమిషను ద్వారా డాక్టర్ల నియామకం జరుగుతూంటంతో నేడుగా ఆస్పత్రిలో గత ఏడాది 720 మంది వైద్యులను నియమించామని, అలాగే తక్కిన నియామకాలు కూడా చేస్తామని, ఖాళీలను కూడా భర్తీ చేస్తామని దాశి దగ్గుబాటి చెప్పారు.

ఆస్పత్రి హౌస్ సర్జన్ల స్టయిపండ్ ఆయుర్వేద హౌస్ సర్జన్లకు కూడా వర్తింపచేసే అంశం మంజూరు అయిందని ఆయన ప్రకటించారు.

ఆయుర్వేదంలో నిష్ణాతులైనవారు, తమ విజ్ఞానాన్ని ఇతరులకు అందించేందుకు ముందుకురావాలని ఆయన కోరారు.

బెంగుళూరులో ఇటీవల జరిగినజాతీయ సదస్సు చేసిన విద్యార్థులను వివరిస్తూ, ఆయుర్వేద వైద్య సాహిత్యాన్ని తెలుగులోనికి తెచ్చేందుకు ఆయా రాష్ట్రాలు విరాళాలు అందించడం, నిధుల నిర్ధారణకు కమిటీని నియమించడం, ఆయా రాష్ట్రాల్లో దారికే ఔషధాలకు ఒక బోర్డు కేటాయించి, అన్నిరాష్ట్రాలు ప్రయోజనం పొందేరంగంలో నిర్ణయాలు తీసుకొనడం జరిగిందని ఆయన చెప్పారు.

ప్రాంతీయ ఇన్‌స్టిట్యూట్ పెట్టేందుకు కర్ణాటక ముందుకు వచ్చిందని ఆయన చెప్పారు.

అల్లోపతి, దేశీయ వైద్యాల మధ్య వ్యత్యాసాలు ఉండాల్సినపని లేదని డా. దగ్గుబాటి అన్నారు. అయితే రాష్ట్రం ఒక వాటిగా చేసేంది తక్కువ అని, కేంద్రం, కేంద్ర స్థాయి మండలులో ముందుకు రావాలని మంత్రి పేర్కొన్నారు.

వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి డా. వి. ఎస్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ డా. వి. కృష్ణమూర్తి స్వాగతోపన్యాసంచేస్తూ ఇక్కడ ఇంకా రెండు శాఖలు మంజూరు చేయాలని, అధ్యాపక సిబ్బందిని పెంచాలని, కోస్తా ప్రాంతం అంతటికీ 30 సీట్లు చాలడం లేదని వాటికి పెంచాలని, ప్రాసిన్ బిన్ పుస్తకాలు అచ్చు అయి వాడుకలోనికి వచ్చేట్లు చూడాలని, ఇక్కడ ఉన్న 80 వడకలను కనీసం నిబంధనలు ననుసరించి 90 వడకలకు పెంచాలని ఆస్పత్రికికూడా శాశ్వత భవనాలు మంజూరు చేయాలని, ఆస్పత్రి బోర్డుగా ఆస్పత్రిగా ప్రకటించాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ వద్దేశోభనాద్రీశ్వరరావు ప్రసంగిస్తూ ఆస్పత్రుల్లో ఖాళీలను భర్తీచేయాలని కోరారు.

ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. వి.ఎన్. రావు ప్రసంగిస్తూ, ఆరోగ్య సంరక్షణలో తల్లులదీ ప్రధానస్థానమని వారికి తగిన విద్యా బోధన అందేట్లు చూడాలి అన్నారు.

మేయరు డా. శంకర్ ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణలో మార్పురావాలని కోరారు.

కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్.ఇ. శ్రీ అప్పారావు భవన సాంకేతిక విశేషాలు తెలిపారు.

దేశీయ వైద్యశాఖ డైరెక్టరు శ్రీ ఎన్. వి. హెచ్. శాస్త్రి సాదరంగా అతిథులను ఆహ్వానించారు. డా. నోరి లక్ష్మీకాంతశాస్త్రి వేదికపై ఉన్నారు.

నాలుకు మంగళవారం ప్రారంభోత్సవం చేస్తూ, భవనాలు ఎకాలంలో నిర్మూరించిన రోడ్లు, భవనాల శాఖ వారిని ఆయన అభినందించారు

వల్లకాటిలో వాహనాల దొంగలు

హైదరాబాద్ జనవరి 27 :

దొంగలు ఇళ్ళు, గుళ్ళు దోచుకు పోవడమే కాకుండా హైదరాబాద్ సమీపంలోని శ్మశానవాటికపై కూడా ఎడ్డారపు స్థానికులు తమ భయాందోళనలువ్యక్తం చేశారు గతంలో ఈ శ్మశాన వాటిక వద్దపోయిన సైకిళ్ళు దాయిన వ్యాతో పాయినట్లే అని ఇటీవలే ఒక లూన్ మోపెడ్ వాహనం కూడా దొంగ పిశాచాలు ఎత్తుకుపోయాయని వారు తెలిపారు.

శ్రీ ప్రభాకర్ అనేవ్యక్తి శ్మశాన వాటికవద్ద తన వాహనం దొంగలింపబడిందని హైదరాబాద్ పోలీసుస్టేషన్ కెళ్ళి ఫిర్యాదుచేస్తే పోలీసులు పైకిరాగ్యం, వ్యక్తం చేశారు.

అయితే వాహనంలోని ముఖ్యమైన వస్తువులను కాజేసి హైదరాబాద్‌లోని ఒక పాకశాల హైదరాబాద్‌లో దీనికి పనికిరాని కొన్ని వస్తువులను పడేశారట. శ్మశాన వాటికలో ఏర్పేరాకుండా బయట తమ వాహనం పోయిందంటూ రెండోసారి ఏర్పాల్సిన దురదృష్టకరమైన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు శ్రీ రవికుమార్, శ్రీ ప్రభాకర్, శ్రీ పి ఐ గోపాల్ వాపోయారు. శ్మశాన వాటికలో దొంగల దోపిడీని అరికట్టాలని శ్రీ పేణుగోపాల్ పోలీసులను కోరారు. (కం)

టెలివిజన్ ప్రభావంతోనే పిల్లల్లో అవలక్షణాలు

న్యూఢిల్లీ, జనవరి 27 అమెరికాలో రోజురోజుకూ కొవ్వు ఎక్కువవుతూ బరువు పెరుగుతున్న పిల్లల సంఖ్య ఎక్కువవుతుంది ఈ పరిణామానికి టెలివిజన్ ప్రభావమే కారణాల్లో ప్రధానమైనదని నిపుణులు యునిసెఫ్‌వారి నివేదిక శుక్రవారం పేర్కొన్నారు

నిపుణులు కనుగొన్న వాస్తవాల వివరాలు

గత 20 ఏళ్ళలోను అమెరికాలోని పిల్లలలో ఎరిమితికిమించి బరువు ఎక్కువగా ఉన్నవారు 50 శాతం కంటె అధికంగా ఉన్నారు

2 నేల మంది పిల్లలు స్థితిగతులపై అధ్యయనం చేసిన 5 ఏళ్ళ తరువాత తేలినదాన్ని బట్టి వారంలోపల్లో టెలివిజన్ ఒకగంట అదనంగా చూస్తే 2 శాతం లావు ఎక్కువ వస్తారని తేలింది

గత సంవత్సరం 'ప్రసిడెంట్స్ ఫిట్‌నెస్' పేరుతో నిర్వహించిన, బలం, నాజూకుతనం సామర్థ్యం తెలిసే వ్యాయామ కార్యక్రమాల పోటీకి 180 లక్షలమంది పాల్గొంటే వారిలో కేవలం 2 శాతం పిల్లలుమాత్రమే అందుకొనుటకు అర్హులయారని యునిసెఫ్ పేర్కొంది

అమెరికాలో పిల్లలు ఎక్కువగా డబ్బు సంపాదించాలనే ధ్యేయమే ప్రధానంగా పెట్టుకున్నారని, విద్యా సమాచారాన్ని ధ్యేయ తక్కువని నిపుణులు చెప్పారు

టెలివిజన్ ప్రభావం పిల్లలపై ఎక్కువగా ఎడతంతో మానసికంగాను, శరీరకంగాను వ్యతిరేక కోరణులు ప్రబలుతున్నాయని, ఇటీవలి పరిశోధనలవల్ల తేలిందన్నారు ఈ విషయాన్ని మానసిక శాస్త్రవేత్తలు, సమాచార ప్రముఖులూకూడ నిర్ధారణ చేశారు పిల్లలుఏమీచూస్తున్నారు ఏమి నేర్చుకుంటున్నారు అన్న అంశంపై వర్గాలవారిని తలిదండ్రులను హెచ్చరించారు

పిల్లలు 18 సంవత్సరాలు కన్నేసేటికి 15 నేల గంటలు టెలివిజన్ చూస్తారని, అందులో 3 లక్షం 50 వేల ప్రకటనలు ఉంటాయని నిపుణులు పేర్కొన్నారు

అమెరికాలోని ఎక్కువగృహాలలో అస్పత్రినుంచి బిడ్డవుట్టి ఇంటికివచ్చే క్షణంనుంచీ టెలివిజన్ పెడతారని, 2,12సంవత్సరాలమధ్యవయస్సుగల పిల్లలు, సగటు వారానికి 25 గంటలు టి వి, చూస్తారని, 18 సంవత్సరాలు వచ్చేసరికి వారకాలకంటె ఎక్కువ సమయాన్ని టెలివిజన్ చూడటానికే వినియోగిస్తారని, పిల్లలకు చెందిన అమెరికన్ అకాడమీ అధికారి చెప్పారు.

టెలివిజన్ కార్యక్రమాల్లో ఒకరిపై మరొకరు కోపం పెంచుకునే దృశ్యాలు చూపటం వల్ల పిల్లల్లో దుస్ప్రవర్తన ప్రబలుతున్నదని ఈ అధ్యయనం వల్ల స్పష్టమయింది

దావివల్ల ఏమైనా సమస్యల పరిష్కారానికి, ఇతర మార్గాల ద్వారా వెళ్ళకుండా విధ్వంస మార్గమొక్కటే మార్గమనే రీతిలో పిల్లలు ప్రవర్తిస్తున్నారని యునిసెఫ్ నివేదికలో పేర్కొన్నారు.

వీజేరోనగర్ మహాలక్ష్మి దేవాలయంలో ప్రత్యేకంగా నిర్మించిన అష్టలక్ష్మి మందిరంలో ప్రతిష్ఠించిన విగ్రహాలు శ్రీమతి గీతాపద్మరాజు, శ్రీమతి టి. మణెమ్మ అంజయ్య (ఎం. పి.), దుక్కిటి మోహన్, శ్రీహుతూరు సింకంతరావు, వాస్తుశిల్పి శ్రీ టి.ఎన్. రెడ్డి, శ్రీ టివిని కాండ్యా చిత్రంలో ఉన్నారు.

భారత్-శ్రీలంక చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 27 : భారత్-శ్రీలంక దేశాల మధ్య ప్రతిపాదించబడిన ద్వైపాక్షిక ఒప్పందంపై ఉభయదేశాలమధ్య మంత్రి వర్గస్థాయిలో రెండు దఫాలు చర్చలు మంగళవారం మధ్యాహ్నం ఇక్కడ జరిగాయి.

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ, శ్రీలంక అధ్యక్షుడు జయవర్ధనే నాయకత్వంలో జరిగిన అధికార స్థాయి చర్చలో ఒప్పందం ముసాయిదాను నిన్న భారత్ ప్రతినిధి వర్గానికి అందచేశారు. ఆ ముసాయిదాపై తమతమ మంత్రులు విడివిడిగా చర్చలు జరపాలని శ్రీ రాజీవ్‌గాంధీ,శ్రీజయవర్ధనే నిర్ణయించారు.

ముసాయిదా ప్రతిపాదనపై మంగళవారం క్లుప్తంగా జరిగిన చర్చల్లో భారత్ వైపు విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ కె. నట్వర్‌సింగ్ నాయకత్వం వహించారు. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కె. పి. ఎస్. మీనన్, కొలంబోలో భారత్ రాయబారి శ్రీ కె. ఎన్. దీక్షిత్ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

శ్రీలంక ప్రతినిధివర్గంలో హూ అధ్యక్షుడు శ్రీ లాల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ నేడు దేశంలో యవతను పెడదారి పట్టించడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయి. యువత ప్రతిఘటిస్తే తప్పించుకోవడం కష్టమని రాజకీయపక్షాలు యువతకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని అన్నారు. తె.దే.పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ కాంతి పథకం ద్వారా యువజన సంఘాలు నిర్మించుకోవడానికి మార్గం చూపించిందని అన్నారు. ఈ సందర్భంగా జవహర్ యూత్‌క్లబ్ నూతన పాలక వర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు టి. మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు సాపెల్లి నాగరాజు, కె. శ్రీనివాసమూర్తి, ప్రధాన కార్యదర్శి ఆర్.రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి అమృతరాజ్,క్రీడల కార్యదర్శి ఆర్.నర్సింగరావు సాంస్కృతిక కార్యదర్శి బలవంత్‌రెడ్డి, కోశాధికారిగా సి.జగదీశ్వర్ ముఖ్య సలహాదారులు ఆర్.కృష్ణమూర్తి - న్యాయవాది సి.హనుమంతరావు రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు యు.సుదర్శన్ యాదవ్. (కం)

మరచిపోలేని ఆ క్షణం...

న్యూఢిల్లీ, జనవరి 27 : శ్రీలంకలో ఏరి నిర్వహణ సందర్భంగా అసువులు బాసిన మేజర్ రామస్వామి పరమేశ్వరన్‌కు భారత అత్యున్నత సైనిక గౌరవం "పరమ వీర చక్ర"ను ఆయన పతిమణి శ్రీమతి ఉమా పరమేశ్వరన్ అందుకున్న ఆ సంఘటన మరిచిపోలేనిదిగా మిగిలిపోతుంది.

తెల్లని పాదా చీరలో శ్రీమతి ఉమ రాష్ట్రపతినుంచి అవార్డునందుకోనేందుకు అడుగులో అడుగు వేసుకుంటూ కడుతున్న ఆ క్షణం అందర్నీ కంట తడి పెట్టించే సంఘటన. దీన్నంతటికీ శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే, యితర ఉన్నతాధికారులు తిలకించారు.

శ్రీమతి ఉమాపరమేశ్వరన్‌కు "పరమవీరచక్ర" అవార్డును, ప్రశంసా పత్రాన్ని రాష్ట్రపతి అందిస్తుండగా కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

గత నవంబరు 25 రాత్రి మహార్ రెజిమెంటుకు చెందిన మేజర్ పరమేశ్వరన్ శ్రీవవాడులకోసం గాలింపు కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి వస్తుండగా ఆయన బృందంపై తమిళ శ్రీవవాడులు పొంచివుండి దాడి జరిపారు. ఆదాడిలో పరమేశ్వరన్‌ను శ్రీవవాడులు కాల్పులకు గురి చేయగా అందరూదాదాపు ఆయన తనపై దాడి చేసిన వ్యక్తిముంచి రైఫిల్ లాక్కొని అతన్ని కాల్చివేసారు. అయినప్పటికీ ఆయన అంతిమ శ్వాసవిడిచేవరకు ఉత్తర్వులు జారీచేస్తూ, తన బృందాన్ని ఉత్తేజపరచారు.

హాస్పిటల్‌లో చోరీ

హైదరాబాద్, జనవరి 27 :

నల్లకుంట సమీపంలోని అడిక్‌మెట్ వద్దగల నర్సింగ్‌హోంలో ఆదివారం మధ్యాహ్నం నిద్రిస్తున్న శ్రీమతి అందిక మెడలో నుండి బంగారు నెక్లెస్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాజేసారు.

ఆ సమయంలో గదిలో ఆమె ఒక్కరే ఉండడం, అందున ఆమె నిద్రించడంతో దొంగలకు పని సునాయాసంగా అగిపోయింది. దీనికి ఆస్పత్రి నిర్వాహకులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇక్కడి వారన్నారు. నల్లకుంట పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

హుమాయున్ నగర్‌లో రూ.40వేలచోరీ

హుమాయున్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలోగల శ్రీ సయ్యద్ జాఫర్‌అలీ ఇంట్లో గత రాత్రి రూ॥40 వేల దొంగతనం జరిగిందని పోలీసులు తెలిపారు.

బిలువైన బంగారు ఆభరణాలు, రేడియో, టేప్ రికార్డర్ మున్నగు వస్తువులు పోయినట్లు శ్రీ జాఫర్ అలీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోపేర్కొన్నాడు. హుమాయున్ నగర పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

స్కూటర్‌పై ప్రయాణిస్తున్న శ్రీ మురళిని ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఒక జీపులో వెంటాడి మహంకాళి పోలీస్‌స్టేషన్ సమీపంలో స్కూటర్లిస్తును అటకాయించి అతని వద్ద నున్న బ్రీఫ్‌కేసు తీసికొని పారిపోయారు.

బ్రీఫ్‌కేసులో రూ 15,927 నగదు ఉన్నట్లు మురళి పోలీసులకు చెప్పారు. ఎర్రరంగుగల జీపులోదుండగులు పారిపోయినట్లు ఆయనతెలిపారు.

మహంకాళి పోలీసులుకేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారె. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లకు వివరాలు తెలిపారు. (కం)

ఆర్టీసీ క్రీడా సాంస్కృతిక పోటీలు

త్యాగరాయగానసభలో ఆర్టీసీ నార్త్ జోన్ సాంస్కృతిక ఉత్సవాలకు ఎం.డి. శ్రీ కె.విశ్వనారాయణ ప్రారంభంచేస్తూ యాజమాన్యం నిర్వహిస్తున్న సంక్షేమ చర్యలలో యిది ఒక భాగమని సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. సంస్థ ఏడుమండలాల నుంచి బృందాలు పాల్గొంటున్నాయి. శ్రీ వి.జేర్‌స్వాగతమిచ్చారు. శ్రీ ఆదివిష్ణు వందన సమర్పించారు.

సహకార కార్యదర్శుల ప్రతినిధివర్గం

సహకార సంఘాల కార్యదర్శుల, సిబ్బంది యూనియన్ ప్రతినిధివర్గం శ్రీ గోవిందరెడ్డి, శ్రీ వరహాలరాజు, శ్రీ బాబూజీ నాయకత్వాన సహకార మంత్రిని, రిజిస్ట్రారును కలుసుకుని తమ సమస్యలు వివరించారు. మంత్రి సంతోషమై సమ్మెను విరమించి 10వ తేదీకి వాయిదా వేశారు. ఈనెల 27,28, తేదీలలో ఉప సంఘం, యూనియన్ ప్రతినిధుల సమావేశం జరపాలని మంత్రి నిర్ణయించారు.

పెట్రోల్ ధర తగ్గింపుకు హర్షం

కేంద్ర ప్రభుత్వం పెట్రోలు ధరను పెంచగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఒక రూపాయి తగ్గించడంవల్ల గరూర్‌నగర్ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ జి ఎల్ కృష్ణారెడ్డి లాల్‌బహదూర్‌నగర్ మున్సిపాలిటీ తె. దే. పార్టీ కన్వీనర్ శ్రీ పల్లారావు న్యాయంహ్మారావులు తమ హర్షధ్వనులు తెలిపారు. రూపాయి తగ్గించడంవల్ల మధ్య తరగతి ప్రజల ఆశాజ్యోతి రామారావు అని ఉద్ఘాటించారని దీనిని రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తున్నారని వారు అన్నారు. (కం)

జవహర్ యూత్‌క్లబ్ రజతోత్సవం

ఎరూర్‌నగర్‌లోని జవహర్ యూత్ క్లబ్ ప్రారంభించి 25 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా సిల్వర్‌జూబ్లీఉత్సవం జరుపుకుంటుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా యువజన సంక్షేమ సమాఖ్యఅధ్యక్షులు శ్రీ రాచ కృష్ణమూర్తి మాట్లాడుతూ నేడు దేశంలో యవతను పెడదారి పట్టించడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయి. యువత ప్రతిఘటిస్తే తప్పించుకోవడం కష్టమని రాజకీయపక్షాలు యువతకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని అన్నారు. తె.దే.పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ కాంతి పథకం ద్వారా యువజన సంఘాలు నిర్మించుకోవడానికి మార్గం చూపించిందని అన్నారు. ఈ సందర్భంగా జవహర్ యూత్‌క్లబ్ నూతన పాలక వర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు టి. మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు సాపెల్లి నాగరాజు, కె. శ్రీనివాసమూర్తి, ప్రధాన కార్యదర్శి ఆర్.రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి అమృతరాజ్,క్రీడల కార్యదర్శి ఆర్.నర్సింగరావు సాంస్కృతిక కార్యదర్శి బలవంత్‌రెడ్డి, కోశాధికారిగా సి.జగదీశ్వర్ ముఖ్య సలహాదారులు ఆర్.కృష్ణమూర్తి - న్యాయవాది సి.హనుమంతరావు రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు యు.సుదర్శన్ యాదవ్. (కం)

ఖమ్మం బాలికల హోం సూపరింటెండెంట్ అక్రమాలు

ఖమ్మంలో సాంఘిక సంక్షేమశాఖ బాలికల హోం సూపరింటెండెంటు అవకతవకలు,అక్రమాలు పాల్గొన్నట్లు వార్త అందగా ఎ.సి.డి. అధికారులు అకస్మిక తనిఖీ జరిపారు. కొన్ని లోపాలు. అవకతవకలు కనుగొన్నారు. ప్రభుత్వానికి యీ విషయమై వ్రాశారు.

రంగారెడ్డి జిల్లాలో ఉన్నతాధికారుల పర్యటన

ఐ.ఎ.ఎస్. సీనియర్ అధికారులు 14 మంది రంగారెడ్డి జిల్లాలోని 8 గ్రామాలు సందర్శించారు. గ్రామీణాభివృద్ధి పథకాల అమలు తీరును వారు పరిశీలించారు. కొత్త పొందే వారికి కోట్ డైరెక్టర్ శ్రీ ముత్తయ్య అధ్యక్షత వహించారు వ్యవసాయ, రెవెన్యూ, సహకార శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆదాయపు పన్నుశాఖ దాడులు

నిటలు ఎప్రిల్1 నుంచి డిసెంబరు 31వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అదాయపు పన్నుశాఖ వారు దాడులు జరిపారు. 382సోదాలు జరిగాయి. రొక్కం, నగలు, ఆస్తులు కలిసి రు. 4న్నరకోట్లు విలువగలవి పట్టుబడ్డాయి. 11761ఇండ్లు, కార్యాలయాలు సోదాచేయబడ్డాయి. నగల వర్తకులు పడ్డీవ్యాపారులు, దాల్టర్లు, బ్రోకర్లు. అప్పారి కంట్రాక్టర్లు తదితరులకు సంబంధించి యీ దాడులు జరిగాయి.

హార్టికల్చర్ ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 27 :

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన అధ్యక్షత్వంలో ఫిబ్రవ 4, 5 తేదీల్లో హార్టికల్చర్ ప్రదర్శన జరుగుతుంది. పూంతోపాటు, పండ్లు కూరగాయలు, ఇంట్లో తయారయ్యే వస్తువుల ప్రదర్శనలో ఉంటాయి. 3వ తేదీ ఉదయం 10-30 వరకు ప్రదర్శనలో పెట్టే వస్తువులను స్వీకరిస్తారు. 4, 5 తేదీల్లో ప్రదర్శన. 5 సాయంకాలం బహుమతి ప్రధానం.

సంఘాలు-ఎన్నికలు:

అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, జనవరి 27 :

ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం క్రొత్త కార్యవర్గానికి దిగువవారు ఎన్నికలయినారు.

అధ్యక్షులు : శ్రీ వి. జనార్దనరెడ్డి ఎం.ఎల్.ఎ, ఉపాధ్యక్షులు: శ్రీ వై. మహావీర్, శ్రీ జి. యాదవ్‌రావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎస్.వి. రమణయ్య, వర్కింగ్ ప్రధానకార్యదర్శి: శ్రీ జి. గోపాల కృష్ణ, సంయుక్త కార్యదర్శులు : శ్రీ జి. వెంకటేశ్వరరావు, శ్రీ వి. రామిరెడ్డి, శ్రీ ఎల్.వి.ఆర్ శాస్త్రి, శ్రీ సిహెచ్. వి. దర్మారావు. అర్గనైజింగ్ కార్యదర్శులు : శ్రీయుతులు కిషోర్‌కుమార్, జి. శ్రీనివాసులు, అబ్దుల్ వహీద్, డి. నరసింగరావు, కోశాధికారి: శ్రీ ఎం. రామచంద్రారెడ్డి.

మా పైతప్పుడు కేసులు:ఇంద్రసేన

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 :

చంచల్‌గూడ జైల్‌గార్డెన్‌లో చిన్న పిల్లల జైలు నిర్మాణానికి తాము అడ్డుపడుతున్నామనే కోపంతో హైదరాబాద్ పోలీసులు తమపై తప్పుడు కేసులు నమోదుచేస్తూ, ప్రజల్లో తమ వ్యక్తిత్వానికి భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని బి.జె.పి శాసన సభ్యుడు శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, కార్పొరేటర్ శ్రీ జి. సుభాష్‌చందర్‌జీ ఆరోపించారు.

ఆదివారం నాడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ జైలుగార్డెన్ అవరణలో నూరేళ్ళనాటి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వున్నదని అక్కడి పాడ్కును నిర్మించమని ఆ ప్రాంత ప్రజలు కోరగా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య, హోమ్‌శాఖమంత్రి శ్రీ వసంతనాగేశ్వరరావు ప్రభృతులు హామీ ఇచ్చినప్పటికీ జాప్యంచేయకుండా నిర్మాణం మొదలెట్టారని వారు తెలిపారు.

మున్సిపాలిటీ అనుమతి లేకుండానే కట్టున్నారని తాము, అక్కడి ప్రజలు అడ్డుపడినప్పటికీ జాప్యంచేయలేదని. అసెంబ్లీలో హోంశాఖమంత్రి శ్రీ కోడెల శివప్రసాద్ ఇచ్చిన హామీని కూడ పోలీసులు లెక్కచేయకుండా దేవాలయానికివస్తున్న భక్తులనూ, పూజారులను పోలీసులు బెదిరిస్తూ వేధిస్తున్నారని శ్రీ ఇంద్రసేనారెడ్డి శ్రీ సుభాష్ చందర్‌జీ తెలిపారు.

తాము అడ్డుతగులుతున్నామనే కోపంతో తమపై తప్పుడు కేసులు నమోదుచేస్తూ, తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తున్న ఇన్స్పెక్టర్ శేషగిరిరావుసహా తత్సంబంధిత పోలీసులపై చర్యతీసికోవాలని వారు నగర పోలీసు కమీషనర్‌ను కోరారు.

జనతా చీరల సేకరణ

కడప, జనవరి 27 :

కడప జిల్లాలో డిసెంబరు వరకు 87 వేల నానేరం జనతాచీరలు సేకరించామని, జూన్ వరకు రెండుంన్నర మన్నై అడపేం జనతా చీరలు నిల్వ ఉన్నాయని వాటి సేకరణ గం. జనవరి మాసంలో చేపట్టామని రాష్ట్ర అప్కో చేర్మన్ శ్రీ రూహుల్లా రామచంద్రయ్య తెలిపారు.

జిల్లా ప్రజాపరిషద్ అధిగృహంలో శ్రీ రామచంద్రయ్య విలేకరులతో మాట్లాడుతూ, కడప జిల్లాలో జూన్ మాసం నుండి డిసెంబరు వరకు రు 25.69 లక్షల విలువచేసే వివిధ రకాల వస్త్రాలు మరియు రు 31.90 లక్షల విలువచేసే జనతా చీరలు, దోవనులు విక్రయమైనట్లు తెలిపారు.

కడప జిల్లాలో మాధవరం, పుల్లంపేటలో తయారయ్యే చేనేత బట్టలకు ముఖ్యంగా చీరలకు దేశంలోని వివిధ ప్రాంతాలలో మంచి గిరాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు.

అప్కో వస్త్రాలపై రిబేటు ప్రకటించడం పట్టీర పరిశీలనగా కొనసాగుతున్న చేనేత పరిశ్రమను అభివృద్ధి పరచటం ప్రభుత్వ ఉద్దేశమని, రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత స్థానం చేనేత పరిశ్రమదేనని వారన్నారు. ఈ సబ్సిడీ మొత్తంలో కేంద్రం సగం వాటా రాష్ట్రం సగం వాటా భరిస్తుందని ఆయన తెలిపారు.

చేనేత పరిశ్రమను అభివృద్ధి పరచటంలో ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే గాంధీజీ కన్న కలలు నిజమవుతాయని ఆయన ఉద్ఘాటించారు. జిల్లా తెలుగుదేశం నాయకులు శ్రీ గోవర్ధనరెడ్డి కూడా పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఆటల పోటీలు

కడప, జనవరి 27 :

20వ ప్రపంచ అంగన్వాడీలకు దినం సందర్భంగా జిల్లాలో అంగన్వాడీ శ్రేణులు, ఆటల పోటీలు పెంచాయని ఇవి నేటి నుండి జరుగుతాయని అసిస్టెంట్స్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటరామయ్య చెప్పి తెలియజేశారు.

మొదటి బహుమతి పొందిన వారిని జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతాడు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

కడప, జనవరి 27 :

కడపలో మంజూరయిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను స్థానిక మునిసిపల్ గెస్టుహౌస్ వద్ద కడపజిల్లా కలెక్టరు శ్రీమతి వందనా ఖాన్ ప్రారంభించారు. ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి పొందడానికి ప్రజలు పోలీసులతో సహకరించాలని ఆమె కోరారు. ట్రాఫిక్ సలహా మండలి సమావేశం 3 నెలల కొకసారి సమావేశమై ట్రాఫిక్ సమస్యల పరిష్కార వర్గాలను సూచించాలని కోరారు.

ఈ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు సబ్ ఇన్‌స్పెక్టరుగా శ్రీ పి. సుబ్రమణ్యంను 20 మంది కానిస్టేబుళ్ళను నియమించారు. కడప జిల్లా ఎస్పీ శ్రీ కె. అరవిందరావు తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన తదుపరి జరిగిన ట్రాఫిక్ సలహా మండలి సమావేశంలో గతంలో సూచించిన సలహాల అమలును సమీక్షించారు. సమావేశంలో కడప డి. ఎస్. పి. డా॥ రిజ్వాన్‌సింగ్. ఆర్టీసీ అధికారులు, లోక్లు రవాణా, పంచాయతీరాజ్ శాఖాంకాధులు, ఆర్.డి.వో శ్రీ రాఘవచంద్ర పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రాజీనామాకు శీనయ్య సేన డిమాండ్

వనపర్తి, జనవరి 27 :

రాష్ట్ర హైకోర్టు తీర్పును గౌరవించి వెంటనే ముఖ్యమంత్రి పదవికి శ్రీ ఎన్. టి. రామారావు రాజీనామా చేయాలని మహబూబ్‌నగర్‌జిల్లా శీనయ్య సేన కన్వీనర్లు శ్రీ మదుసూదనరెడ్డి, శ్రీ సాయిరెడ్డి, శ్రీ మల్లారెడ్డి డిమా

టీవీహద్దులో మూగబోయిన సరిహద్దుగాంధీ వేదన

న్యూఢిల్లీ, జనవరి 27:

సరిహద్దు గాంధీ మరణించిన ఆయన జ్ఞాపకాల గురించి స్వేచ్ఛగా ముచ్చటించడానికి అవకాశానికి దూరదర్శన్ హద్దులు విధించినట్లు కనిపిస్తున్నది. శనివారం సాయంత్రం గఫార్‌ఖాన్‌పై ఒక చర్చా కార్యక్రమాన్ని దూరదర్శన్ ప్రసారం చేసింది. అయితే అందులో పాల్గొన్న వక్తలు కొందరు ఈ కార్యక్రమంలో గఫార్‌ఖాన్ మాటలను ప్రస్తావిస్తుండగా దూరదర్శన్ ప్రసారం ఆపటాలు పూర్తికాకుండా మధ్యలోనే ఆపివేసింది. ఇదేదో ఒక సారి జరిగి వుంటే పొరపాటని అనుకోవచ్చు. సుప్రసిద్ధులైన వక్తలు ఉండవచ్చు. ఈ కార్యక్రమంలో రెండు సార్లు వెల్వడాయింది.

గఫార్‌ఖాన్ పై చర్చా కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నమే రికార్డు చేసిన దూరదర్శన్ అధికారులు ఆ రాత్రికే దీన్ని ప్రసారం చేయాలని మొదట అనుకున్నారు. అయితే ప్రసారంలోని కొన్నివ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని దూరదర్శన్ అధికారులు భయపడినట్లు కనిపిస్తోంది. దాంతో ఈ ప్రసారాన్ని శుక్రవారం రాత్రి దాదాపు గంటన్నర ఆలస్యంగా ప్రసారం చేశారు. అయితే ఏమనుకున్నారో ఏమో ప్రసారవమయాన్ని మళ్ళీ శనివారానికి మార్చారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం ఎస్. అగ్వాని, ప్రముఖ విద్యావేత్త గోపీచంద్ నారంగ్, అలిగఢ్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ బషీర్ అయిదీ, ఇంకా డాక్టర్ వేద ప్రతాప్ వైదిక్, దేవన్ బరీందర్‌నాథ్ వంటి అన్నిపక్షాలు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. వీళ్ళందరికీ గురైన వక్తలలో అయిదీ, బరీందర్‌నాథ్ ఉన్నారు. వీరిద్దరి విషయంలోను వీడు గతంలో సరిహద్దు గాంధీతో జరిపిన సంభాషణలను ముచ్చటిస్తుండగా వారి మాటలను వెల్వారీ చేశారు. వీరిలో కూడా బరీందర్ నాథ్ అయితే, 1980లో దూరదర్శన్ ఒకసారి ప్రసారం చేసిన ఇంటర్వ్యూలో గఫార్‌ఖాన్ అన్నమాటలను ప్రస్తావిస్తున్నప్పటికీ, ఆయన మాటలకు మధ్యలో కత్తెర పడింది.

కాబూల్‌లో బాదిషాఖాన్‌తో తన సంభాషణలను జాయిదీ నెమరు వేసుకుంటూండగా ఆయన వాక్యం పూర్తి కాకుండానే వీడియో అయిపోయింది. భారత దేశ ప్రజలు ఎంతగానో ప్రేమిస్తున్న గఫార్‌ఖాన్ సరిహద్దు గాంధీ కోసం ఇండియా రమ్మని తాను ఆహ్వానించగా, "ఏ భారత దేశానికి నన్ను మళ్ళీ రమ్మంటున్నారు? మహాత్ముడే మరచిన ఇండియానా?" అంటూ ఆయన ఏదో అన్నారనికాయిదీ చెబుతుండగా అదేదో ఆయన్ను పూర్తి చెయ్యనీయకుండా కత్తెరపడింది. దీన్ని బట్టి అధికార ప్రచారసాధనమైన టీ.వీ. ప్రసారంలో అభ్యంతరకర మాటలకు స్థానం లేదని దూరదర్శన్ అధికారులు తప్పక భావించి ఉంటారని అంటున్నారు.

ఇక సెన్సారయిన రెండో వాక్యం చూస్తే, గఫార్‌ఖాన్ భావాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంత వరకు సరిపోతాయి అన్న ప్రశ్నకు సమాధానంగా 1980లో ఢిల్లీలో గఫార్‌తో తాను జరిపిన సంభాషణలను బరీందర్‌నాథ్ ప్రస్తావించాడు. భారత ఉపఖండ ప్రాంతమంతా ద్వేషంతో నిండిఉందనీ, ద్వేషం పరస్పర అనుగ్రహాలతో మందుకాదు, అసలు ద్వేషమే ఒక దుర్గుణ అని ప్రజలు గుర్తించడంలేదనీ అప్పట్లో గఫార్ ఆవేదన వెలిబుచ్చిన సందర్భం అది. దాన్ని ఉటంకిస్తూ పరిస్థితి ఇప్పుడూ అందుకు భిన్నంగాలేదనీ, బంగ్లాదేశ్ సమస్యలు దానికున్నాయి. కరాచీ జాతి కలహాలతో పాకిస్తాన్ ఒకవంక, మీరట్ అల్లర్లవంటి వాటితో ఇండియా మరోవంక సతమతమవుతూనే ఉన్నాయన్ చెప్పడం బరీందర్ నాథ్ ఉద్దేశం. అయితే దూరదర్శన్ అధికారులకు ఈ వాక్యాలు కూడా కొరుకుడుపడలేదు.

బి.బి.సి. వార్తలకు భారత్ నిరసన

లండన్, జనవరి 27:

పనదేశం గురించి బి.బి.సి వార్తలను ప్రసారం చేస్తున్న తీరుకు భారత హైకమీషనర్ డా॥ సి. సి. అలెగ్జాండర్ తమ తీవ్ర నిరసన తెలియచేస్తూ ఒక లేఖ వ్రాశారు. దేశంలో జరుగుతున్న హింసను దూరదర్శన్‌లో చూపుతున్నారని, పంజాబ్‌లోని ఉగ్రవాదుల కార్యకలాపాలకు అనవసర ప్రాధాన్యం యిస్తున్నారని ఆయన ఆ లేఖలో విమర్శించారు.

భారతదేశంలో జరుగుతున్న సంఘటనలను ఏకపక్షంగా చూపడానికి బి. బి. సి, అదే పనిగా ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించాడు.

ఇందుకు ఉదాహరణగా గత సోమవారంనాడు బి.బి.సి. ఒకటవ ఛానల్‌పై ప్రసారంచేసిన ఒక కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ శ్రీ అలెగ్జాండర్, యీ కార్యక్రమంలో భారతదేశంలో జరుగుతున్న వైజ్ఞానిక, సాంకేతిక ప్రగతిని తక్కువగా చూపించారని, శ్రీ రాజీవ్ గాంధీని విమర్శించే వారికి ప్రాధాన్యమిచ్చారని, ఆయనను సమర్థించే వారికి మాత్రం తగినంత ప్రాముఖ్యమివ్వలేదని అన్నాడు. అదే కార్యక్రమంలో పంజాబ్ వేర్పాటు వాదులకు పెద్దపీట వేశారని ఆయన అన్నారు.

మూడు సంవత్సరాల వయస్సున్న నిక్కు పిల్లవాడు తుపాకీని గురిపెడుతున్నట్లుగా చూపడాన్ని, 12, 15 సంవత్సరాల మధ్యవున్న నిహంగ్ బాలుడు అయుధాలు ధరించి వున్నట్లు చూపడాన్ని ఆయన బి.బి.సి. డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకువచ్చాడు. ఈమొత్తం కార్యక్రమం ఏకపక్షంగా వుందని, సమతుల్యం లోపించిందని ఆయన ఘాటుగా విమర్శించారు.

గతంలో బి.బి.సి. వే ల్స్ లో ఛానెల్స్‌లో ప్రసారం చేసిన కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ శ్రీఅలెగ్జాండర్, శ్రీమతి ఇందిరాగాంధి హత్యానంతరం, ఇంగ్లండ్‌లో కొంతమంది పంజగ జరుపుకున్నట్లు చూపించారని, అలాగే 84లో 'ఆపరేషన్ బ్లూస్టార్' జరిగిన తరువాత ప్రధాని తలను సమర్పించిన వారికి బహుమతి అని ప్రకటించిన ఒక ప్రకటన వున్న కార్యక్రమాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధిని గాని, వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలోని పురోగతిని గాని యీ కార్యక్రమాలలో చూపటం లేదని, వేర్పాటు వాదుల అభిప్రాయాలకు ప్రాధాన్యం యిస్తున్నారని, యీ కార్యక్రమాలు దేశ అస్థిరత కోసమే చిత్రీకరించాయి కాని, సుస్థిరత కోసంకాదని యీ కార్యక్రమాలు చూసిన ఎవరికైనా తెలుస్తుందని ఆయన అన్నాడు.

టిబెట్ అల్లర్లకు 'వామపక్ష' భావాలే కారణం

బీజింగ్, జనవరి 27:

టిబెట్‌లోని లాసాలో గత సంవత్సరం జరిగిన అల్లర్లకు మతంపట్ల వామపక్ష భావాలకల అధికారులే కారణమని చైనా కమ్యూనిస్టుపార్టీ నిందించింది.

మతరాపట్ల తమ స్వంత విధానాలే అల్లర్లకు కారణమని కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా అంగీకరించటం యిదే ప్రథమం. ఆ అల్లర్లలో 13మంది మరణించారు.

ఈ నెలలో టిబెట్‌లో జరిగిన అత్యంత ప్రధాన సమావేశంలో మత విశ్వాసాలపట్ల బూజుపట్టిన భావాలు కలిగి వున్నందుకు పార్టీ అధికారులను నిందించారని అధికారిక రేడియో నివేదిక తెలిపింది.

"లాసాలో జరిగిన రెండు అల్లర్లు దీర్ఘకాలిక వామపక్షతత్వపలితాలే" అని దానిలో పేర్కొన్నారు. ఈ 'దీర్ఘకాలిక' అనే పదాలను 1966-76 కాలంలో సాంస్కృతిక విప్లవ సమయంలో అనుసరించిన అణచివేత విధానాలనే యిప్పటికీ అవలంబించే మూర్ఖపు ఛాందసవాదుల పట్ల పార్టీ విమర్శిస్తోంది.

వామపక్ష అదర్శవాద ప్రభావంలో పడిన అనేకమంది కాష్రేస్ మత విశ్వాసాలు, మైనారిటీలతో వ్యవహరించే టప్పుడు యింకా అనాటి పాతదృక్పథాన్నే అనుసరిస్తున్నారని ఆ సమావేశంలో విమర్శించారు.

టిబెట్‌లో ప్రతిఒక్కరూ మత విశ్వాసపూరితులేనని, మతస్వేచ్ఛ విషయంలో ప్రస్తుత పార్టీ విధానాలకనుగుణంగా అధికారులువ్యవహరించాలని, అయావర్గాలవారు తమ సాధారణ కార్యకలాపాలను కొనసాగించుకునే అవకాశాలు కల్పించాలని సమావేశం అధికారులను హెచ్చరించింది.

ఇదిలా వుండగా లాసాలో 3వారాల నుండి గృహ నిర్బంధంలో వున్న ఆస్ట్రియా విద్యార్థి ఫెలిక్స్‌సేలర్‌ను శనివారంనాడు టిబెట్ నుండి బహిష్కరించాడు.

అతడినిఒకహోటల్‌లో నిర్బంధంలో వుంచారు. బహిష్కరణకు ముందు అతడు ప్రేమించిన 23ఏళ్ళ టిబెటన్ యువతి కుమారి చుంగ్‌దాతో వివాహాన్ని జరిపించాడు.

మంపుసెట్లకు రీఫైనాన్స్

హైదరాబాద్, జనవరి 27:

బ్యాంకులలోరుణాలుపొంది బి.బి.ఎస్ (పూర్వం ఇ.ఎస్ఐ) సర్టిఫికెట్ ఉన్న వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి జనవరి ఒకటి నుంచి జాతీయ వ్యవసాయ గ్రామీణఅభివృద్ధి బ్యాంక్‌నుంచి రీఫైనాన్స్ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ బ్యాంక్ మంజూరు చేసిన జరిగేషన్ పథకాల కింద వచ్చే జూలై ఒకటవ తేదీనుంచి పంపుసెట్లు పంపిణీ వ్యవస్థలలో కూడిన సమగ్ర పంపిణీ పద్ధతికే బ్యాంకులరుణ సహాయం చేయాలని కూడా నిర్ణయించారు. జాతీయబ్యాంక్‌లో సంప్రదించి కేంద్రం తీసుకున్న నిర్ణయం అమలుకు గత డిసెంబర్ 28వ తేదీన ఉత్తర్వు చేశామని బ్యాంక్ మేనేజర్ శ్రీ సద్గుడు ఒక ప్రకటనలో తెలిపాడు.

గెలుపుమాదే : జయలలిత

మద్రాసు, జనవరి 27:

ప్రధాని శ్రీ రాజీవ్‌ను కలుసుకొని వచ్చిన ఎ. ఐ. ఎ. డి. ఎం.కె పార్టీ ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత మదిగెలుపు తమదేకాగలదని అన్నాడు.

ఢిల్లీ పర్యటనను ముగించుకొని యిక్కడకు రాగానే ఆమె తన మద్దతుదారులతో మాట్లాడుతూ "గెలుపుపూనదే ధైర్యంగా వుండండి. అంతా చక్కబడుతుంది." అని అన్నాడు. ఆమెకు విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. అయితే ఆమె ఢిల్లీలో జరిపిన సంప్రదింపుల గురించి విలేఖరులకు ఏమీ చెప్పలేదు.

గురువారంనాడు అసెంబ్లీలో శ్రీమతి జానకీరామచంద్రన్ ప్రవేశపెట్టనున్న విశ్వాసప్రకటన తీర్మానంపట్ల మీద అనుసరించే వైఖరిఏమిటని ప్రశ్నించగా తాను యిప్పుడే ఏమీ చెప్పేస్థితిలో లేనని ఆమె అన్నాడు.

నేడుకూడా గైర్‌హాజర్

అసెంబ్లీ సమావేశాలలో బుధవారం నాడు రెండవరోజు కూడా జయలలిత వర్గం హాజరు కాలేదు. ఆ వర్గానికి చెందిన ఎం.ఎల్.ఎలు స్వర్గీయ ఎం.జి. ఆర్ సమాధివద్ద సమావేశమై ఆయనకు నివాళులు అర్పించి సంతాపతీర్మానాన్ని ఆమోదించారు. పార్టీలోని యితరులు కూడా యీ సమావేశానికి హాజరు కావాలని జయలలితవర్గం లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీనెడుంజెళియన్ విజ్ఞప్తి చేశాడు.

టి.ఎన్.వి. గెరిల్లాలకు అయిదుగురి బలి

అగర్తల, జనవరి 27:

దక్షిణ త్రిపుర ప్రాంతంలో కెలోనియసబ్ డివిజన్ పరిధిలోని కాలాచెరా గ్రామంపై టి. ఎన్. వి. గెరిల్లాలు దాడిచేసి అయిదుగురిని కాల్చి చంపారు.

ఉగ్రవాదులు గ్రామంలో ప్రవేశించి గిరిజనేతరులపై కాల్పులు జరిపి పారిపోయారని, అయిదుగురు వ్యక్తులు అక్కడికక్కడేమరణించారని పోలీసులు కథనం. ఈసంఘటన గురించి తెలియగానే పోలీసు పుష్కలాధికారులు ఆ ప్రదేశానికి బయలుదేరారు.

ప్రభుత్వ పిటిషన్‌కు సుప్రీంకోర్టు తిరస్కరణ

హైదరాబాద్, జనవరి 27:

అక్షరత గడిగిన 58 సంవత్సరాల వయస్సులోపు మాజీ గ్రామాధికారులు సందర్భాన్ని గ్రామసహాయకులుగా నియమించాలని హైకోర్టు పుల్‌బెంచ్ ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్‌లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వి. నారాయణరావు ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపాడు.

ప్రభుత్వం కోర్టు ధిక్కారానికి పాల్పడకుండా అక్షరతగలిగిన సందర్భాన్ని గ్రామసహాయకులుగా వ్యవస్థలో నియమించగలదని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపాడు.

టికెట్‌లెస్ ప్రయాణానికి మరో నిర్వచనం

హైదరాబాద్, జనవరి 27:

ఆర్.టి.సి ఇచ్చిన కన్సెషన్ బస్ పాస్‌ను వివాహ సంబంధించిన పనులకుగాక ఇతరత్రా ప్రయాణాలకు వినియోగించారు. ఉపయోగిస్తే వారు టికెట్ లేని ప్రయాణీకులుగా పరిగణిస్తారని ఆర్.టి.సి. ఒక ప్రకటనలో హెచ్చరించింది. విద్యార్థులు కళాశాలకు వైద్యులకు వెళ్లడానికి సిటీబస్సు జనరల్‌పాసులను ఆర్.టి.సి ఇస్తుండగా వివాహ సంబంధించిన అవసరాలకు గాక ఇతరప్రయోజనాలకు వినియోగిస్తున్నట్లు దృష్టికి వచ్చిందని ఆర్.టి.సి. రీజనల్ మేనేజర్ తెలిపారు. అందువల్ల విద్యార్థులు ఆర్.టి.సి.లో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



'నారాయణతీర్థయతీంద్రులసంస్మరణ'

–'తన్మయి' అపూర్వ ప్రయత్నం

జంటనగరాలలోని మూడు సాంస్కృతిక సంస్థ 'తన్మయి' తలపెట్టిన వినూత్న కార్యక్రమాలలో 'వాగ్గేయకారుల సంస్మరణ' ప్రశంసనీయమైనది. అన్నమయ్యను గురించి, త్యాగరాజస్వామివారి గురించి అనేకులు మాట్లాడుతూనే వున్నారు. అయితే, ఎక్కువ ప్రజాదరణకు నోచుకోని వాగ్గేయకారుల గురించి మాట్లాడే వ్యక్తులుగాని, సాహిత్యసంస్థలుగాని అరుదు. అటువంటి అసాధారణ కార్యక్రమం చేపట్టినందులకు 'తన్మయి' సంస్థకు అభినందించవలసియున్నది. ఈ కార్యక్రమంలో మరొక విశేషమయిన, విమర్శనాపూర్వక సోదాహరణ ఉపన్యాసాలను శ్రీ బాలంపల్లి రజనీకాంతరావు గారిచే మాటలాడించుట. దానికితోడు సాంప్రదాయ కచేరి కూడా ఒక ప్రత్యేకత. చివరగా తణుకు రమణప్రసాదు నృత్యం ఆనందంగా సాగింది.

శ్రీ నారాయణతీర్థ యతింద్రులవారు వాగ్గేయకారులు అయినప్పటికీ, వారి కృతులు సంగీతపరంగా అంతగా ప్రచారంలోకి రాలేదు. ఆ కారణంగా వారి కృతులు ఎక్కువగా ప్రచారంలోకి రావటానికి, ఇటు నృత్యం చేయటానికి కూడా చక్కగా ఉపయోగపడగలవని అభిప్రాయపడ్డారు. డా. రజనీ.

ఆ తర్వాత శ్రీ వేదాంతం లక్ష్మీపతీశ్వర శర్మగారి నేతృత్వంలో శ్రీ నారాయణతీర్థ యతింద్రులవారు రచించిన 'తరంగం' ప్రదర్శనం జరిగింది. ''సాంఖ్యతత్వకామధి'' ''న్యాయకుసుమాంజలి''' మరియు ప్రసిద్ధిపొందిన ''శ్రీకృష్ణలీలాతరంగిణి'' చెప్పుకోతగ్గవి. వీటిలో 157 తరంగాలతో వ్రాయబడిన శ్రీకృష్ణలీలాతరంగిణి గ్రంథంలో కృష్ణ జననం నుంచి రుక్మిణీకళ్యాణం వరకు గద్య, పద్యరీతులలో వ్రాయబడినది.

శ్రీ రజనీకాంతరావు గారు తమ ప్రసంగంలో నారాయణతీర్థుల వారు జయదేవుని వలె కృష్ణుని మీద వ్రాసిన పద్యాలకిని, పద్దతిలో మద్దు వున్న దక్షిణయు, జయదేవులవారు శృంగారభక్తి నిగురించి పాడగా, తీర్థులవారు భక్తి భావాన్ని గురించి వ్రాసినారని అన్నారు. నారాయణతీర్థులవారి కృతులు అటు పాడుకోవటానికి, ఇటు నృత్యం చేయటానికి కూడా చక్కగా ఉపయోగపడగలవని అభిప్రాయపడ్డారు. డా. రజనీ.

ఆ తర్వాత శ్రీ వేదాంతం లక్ష్మీపతీశ్వర శర్మగారి నేతృత్వంలో ప్రదర్శించారు. మొదట్లో ''ఏహిమువం! దేహి శ్రీ కృష్ణా'' అనే తరంగ విన్యాసంలో కృష్ణుని నిద్రపుచ్చటం చక్కగా ప్రదర్శింపబడినది. రెండవ తరంగం కలమ యరోదె తవదాలం ''అంశంలో వెన్న దొంగిలించే వృత్తాంతం, హాస్యరసానికి అపరా అయినది. చివరగా 'వేదాద్రి శివరే' అనే కాంభోజిరాగ తరంగంలో క్షీరసాగర మథన వృత్తాంతము చక్కగా ప్రదర్శించబడినది. ఈశ్వర ప్రసాదు ఈ నృత్య అంశాలను చక్కని అవగాహనతోను చుడుకు

పూర్వాశ్రమములో తల్లావజ్ఝల గోవింద శాస్త్రిగారనియు, వారు కృష్ణా జిల్లా కాజగ్రామంలో జన్మించినారని తెలిసిన వారు చాలా కొద్ది మందే. మానసిక సన్యాస శ్రమము స్వీకరించిన యోగి పుంగవులవారు శ్రీ రామకృష్ణ పరమహంస కూడ నారాయణ తీర్థుల వారికి పరోక్ష శిష్యులని ప్రతీతి. వీరు వ్రాసిన పుస్తకములలో 'పారిజాతపహరణము' అనే యక్షగానము. ''హరిభక్తి సుధా ''భజనవర్ధతిలో'' తరంగాలు గానం చేశారు. మొదట్లో నాటరాగంలో ''జయ! జయ! స్వామి'' అని ఆలాపించారు. వెనువెంటనే కేదారగౌళ రాగంలో 'కలమకళ్యాణి' గానం చేశారు. ఆ తర్వాత కాంభోజిరాగంలో 'గోవింద', చివరగా ''దేవ! దేవ! ప్రసీదమే'' అనే మోహనరాగ తరంగం సాంప్రదాయ పద్ధతిలో గానం చేశారు. అయితే వ్యాపార దృష్టిలోపాదే ఈనాటి గాయకులతో పోల్చి చూస్తే, వీరి గానం సరళతనముగా తోచవచ్చును. కాని, సాంప్రదాయం కడవు అవుతున్న ఈ రోజుల్లో వీరి ప్రయత్నం ప్రశంసనీయమైనది.

అనాటి కార్యక్రమంలో చివరిగా శ్రీ తళ్వర ప్రసాదు నృత్య దర్శకత్వంలో, అతను వారి శిష్యులు, మూడు నృత్య అంశాలను చుడుకుగా ప్రదర్శించారు. మొదట్లో "ఏహిమువం! దేహి శ్రీ కృష్ణా" అనే తరంగ విన్యాసంలో కృష్ణుని నిద్రపుచ్చటం చక్కగా ప్రదర్శింపబడినది. రెండవ తరంగం కలమ యరోదె తవదాలం "అంశంలో వెన్న దొంగిలించే వృత్తాంతం, హాస్యరసానికి అపరా అయినది. చివరగా 'వేదాద్రి శివరే' అనే కాంభోజిరాగ తరంగంలో క్షీరసాగర మథన వృత్తాంతము చక్కగా ప్రదర్శించబడినది. ఈశ్వర ప్రసాదు ఈ నృత్య అంశాలను చక్కని అవగాహనతో